


పొదిలి సభకు వెల్లువలా తరలి వచ్చిన ప్రజలు (ఇన్‌సెట్‌లో) చంద్రబాబుతో టీడీపీ అభ్యర్థి కందుల

జిల్లాలోని పొదిలి, గిద్దలూరు సభలు జనంతో దద్దరిల్లాయి. అశేషంగా తరలిరావడమే కాకుండా టీడీపీ, జనసేన అధినేతల ప్రసంగాలకు సానుకూలంగా స్పందిస్తూ జేజేలు పలికారు. రెండుచోట్లా జనసందోహాన్ని ఉద్దేశించి మాట్లాడిన చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ప్రత్యర్థులను విమర్శించేందుకు, మేనిఫెస్టో అంశాలను చెప్పుకునేందుకే పరిమితం కాకుండా ఇటు జిల్లా, అటు స్థానిక అభివృద్ధి అంశాలను పదేపదే ప్రస్తావిస్తూ నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఆయా ప్రాంతాల్లో ప్రధానంగా ప్రజా సమస్యలను వేలెత్తిచూపారు. దీంతో ప్రభంజనంలా తరలివచ్చిన కూటమి పార్టీల శ్రేణులు, అభిమానుల్లో కూడా ఉత్సాహం కనిపించింది. అదేసమయంలో జిల్లాలోని కనిగిరిలో వైసీపీ అధినేత, సీఎం జగన్ నిర్వహించిన ప్రచార సభకు జనం ఇలా వచ్చి.. అలా వెళ్లడం కన్పించింది. ఆయన ప్రసంగంలో ఎక్కడా ఇటు జిల్లా, అటు స్థానిక సమస్యలను ప్రస్తావించ లేదు. మరోవైపు జగన్ సభలకు వచ్చే జనం కూడా రోజురోజుకూ తగ్గిపోతున్నారు.



పొదిలి సభలో మాట్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు

అండగా మేముంటాం





గిద్దలూరు సభలో రెపరెపలాడుతున్న కూటమి జెండాలు



గిద్దలూరు సభలో మాట్లాడుతున్న జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్

- జిల్లా ప్రజలకు చంద్రబాబు, పవన్ భరోసా
- పొదిలి, గిద్దలూరుల్లో ప్రభం'జనం'
- జేజేల మధ్య కొనసాగిన ప్రసంగాలు
- అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు పట్టని జగన్
- కనీసం ప్రస్థావన కూడా చేయని వైనం
- కనిగిరిలో ఆయన సభకు జనం ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు..

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాలోని వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ల సభలు శుక్రవారం సాయంత్రం ఒకే సమయంలో జరిగాయి. అదీ పశ్చిమప్రాంతంలో వాటిని నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలిలో చంద్రబాబు సభ, గిద్దలూరులో పవన్ సభ జరిగాయి. అయితే ప్రజల ఆదరణపై ఆయా పార్టీల నాయకుల అంచనాలు తలకిందులయ్యాయి. ఇటు పొదిలి, అటు గిద్దలూరులో శుక్రవారం ఇద్దరు నాయకుల సభలకు ప్రజలు పోటెత్తారు.

జనసంద్రమైన పొదిలి

పక్షం రోజుల క్రితం మార్కాపురం వచ్చిన చంద్రబాబు నాయుడు అదేనియోజకవర్గంలోని పొదిలి వస్తుండటంతో టీడీపీ శ్రేణులు తొలుత ఆందోళన చెందాయి. అందునా శనివారం సమీపంలోని దర్శిలో ఆయన పర్యటన ఉండటంతో ప్రజల హాజరు ఎలా ఉంటుందోనన్న అనుమానం వ్యక్తమైంది. కానీ చంద్రబాబు సభకు అనూహ్య స్పందన లభించింది. సుమారు 20వేల మందికిపైన హాజరయ్యారంటే అతిశయోక్తి కాదు. 10 నుంచి 12 వేల మంది హాజరై ఉండవచ్చని ప్రభుత్వ గూఢచార శాఖ సిబ్బంది అంచనా వేశారు. కానీ హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వద్ద వరకూ, వేదిక చుట్టూ ఉన్న జనాన్ని పరిగణనలోకి తీసుకుంటే 20 వేలు తగ్గదని నిపుణుల అంచనా. ఈ ప్రజల హాజరు టీడీపీ అభ్యర్థులు మాగుంట, కందుల, కూటమి పార్టీల శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. పైగా చంద్రబాబు రెట్టింపు ఉత్సాహంతో మాట్లాడగా ప్రజల నుంచి భారీ స్పందన లభించింది.



గిద్దలూరు సభకు తరలివచ్చిన అశేష జనవాహిని, ఇన్‌సెట్‌లో ఎంపీ అభ్యర్థి మాగుంట, అసెంబ్లీ అభ్యర్థి ముత్తుములతో కలిసి అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

మేమున్నామంటూ హామీ

పొదిలిలో చంద్రబాబునాయుడు, గిద్దలూరులో పవన్‌కల్యాణ్‌లు జిల్లాతోపాటు, ఆయా నియోజకవర్గాల్లో స్థానికంగాఉన్న సమస్యలపై స్పందించారు. ఇద్దరూ పశ్చిమప్రాంతానికి జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు పూర్తిపై నిర్దిష్ట హామీ ఇచ్చారు. పొదిలిలో చంద్రబాబు మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా చేస్తామని పునరుద్ఘాటించారు. 'మీరు అడగక్కరలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేనే మీ ప్రాంతానికి వస్తా. నేను ఇచ్చిన హామీలను గుర్తు చేసి అమలు చేసి వెళ్తా.' అని సూటిగా చెప్పారు. యావత్తు ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధికి టీడీపీ హయాంలో చేసింది చెప్పడమే కాకుండా, భవిష్యత్తులో ఏంచేయాలనుకునేది కూడా స్పష్టం చేశారు. పొదిలి ప్రాంతానికి సంబంధించి బైపాస్‌రోడ్డు నిర్మాణంతోపాటు కీలకమైన మంచినీటి సమస్య పరిష్కారానికి నిర్థిష్ట హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అకృత్యాలు, ఎమ్మెల్యేల దురాగతాలను ఎండగట్టారు. ఆదేసమయంలో గిద్దలూరులో మాట్లాడిన జనసేనాని పవన్‌కల్యాణ్ కూడా కేవలం విమర్శలు, రాష్ట్రస్థాయి అంశాలకే పరిమితం కాకుండా జిల్లాలోని స్థానిక సమస్యలను ప్రస్తావించారు. వెలిగొండ విషయంతోపాటు గిద్దలూరు ప్రాంతానికి చెందిన అనేక సమస్యల పరిష్కారానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఇద్దరు నాయకులు కూడా గిద్దలూరు ఎమ్మెల్యే, ప్రస్తుత మార్కాపురం వైసీపీ అభ్యర్థి రాంబాబు అకృత్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గిద్దలూరులో జనసేన కార్యకర్త ఆత్మహత్యకు కారకుడు రాంబాబే అంటూ అప్పట్లోనే ఆయన్ను ఓడిస్తానని తాను చేసిన శపథాన్ని పవన్‌కల్యాణ్ గుర్తు చేశారు. ఇక మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ అభ్యర్థి నాగార్జునరెడ్డి, ఆయన సోదరుడి అవినీతిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి అశోక్‌రెడ్డికి అండగా తానుంటానని, అవసరమైన మేర కేంద్రం నిధులు తెచ్చి గిద్దలూరు అభివృద్ధికి తోడ్పడతానని ప్రకటించారు. ఇక ఇటు చంద్రబాబు, అటు పవన్‌కల్యాణ్ కూడా ఎంపీ అభ్యర్థి మాగుంట కుటుంబం సుగుణాలను, పరోపకార గుణాలను పొగుడుతూ ఆయన్ను గెలిపించాలని కోరారు.





చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలో కేరింతలు కొడుతున్న మహిళలు, యువత

గిద్దలూరులో పోటెత్తిన ప్రజలు

యువత కేరింతలతో గిద్దలూరు ప్రధాన రహదారులు నిండిపోయాయి. పవన్‌కల్యాణ్ గిద్దలూరు వచ్చిన సందర్భంగా అందరి అంచనాలు తలకిందులు చేస్తూ ప్రజలు పరుగుపరుగున వచ్చి సభలో పాల్గొన్నారు. ముందుగానే పరిస్థితిని పసిగట్టి కాబోలు పోలీసులు వేదికలో మార్పులు చేసి కొంచెం జాగ్రత్తలు తీసుకున్నారు. 20 వేల మందికిపైగా పవన్ కల్యాణ్ సభకు నియోజకవర్గ ప్రజలు హాజరయ్యారు. ప్రత్యేకించి ఆయన హెలికాప్టర్ దిగిన దగ్గర నుంచి తిరిగి వెళ్లే వరకు వేలాది మంది అనుసరించి కేరింతలు కొట్టి, జేజేలు పలికారు. ఆయన ప్రసంగించిన 40 నిమిషాలు ప్రజల హర్షధ్వానాలతో గిద్దలూరు మార్మోగింది. సినీనటుడు అయినందున కేవలం యువతీ యువకులే వస్తారనుకుంటే ఆయన అభిమానులు, జనసైనికులతోపాటు పండు ముసలి వారు కూడా ఎండతీవ్రతను లెక్కచేయకుండా కార్యక్రమానికి హాజరయ్యారు. నియోజకవర్గంలోని కాపు సామాజిక ఓటర్లు, ప్రజలు గణనీయంగా ఉండటమే కాకుండా పవన్‌కల్యాణ్ అభిమానులు పెద్దసంఖ్యలో ఉన్నారు. వారు ఉప్పెనలా కదిలి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు.

జిల్లా సమస్యలు పట్టని జగన్

వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌కు మాత్రం జిల్లా సమస్యలు ఏమాత్రం పట్టలేదు. మొన్న టంగుటూరులో మాదిరిగానే శుక్రవారం కనిగిరిలో జరిగిన మేమంతా సిద్ధం సభలోనూ జగన్ అదే తరహాలో వ్యవహరించారు. మర్యాదకోసమైనా ఆయన జిల్లా అభివృద్ధి అంశాలు, ప్రధాన సమస్యల గురించి ప్రస్తావించలేదు. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలు, ఆతర్వాత వాటిని నెరవేర్చిన తీరుతెన్నులను వివరిస్తారని ప్రజలు భావించారు. అలాగే కనిగిరిలో స్థానిక సమస్యలను కూడా ప్రస్తావిస్తారని అనుకున్నారు. కానీ తన బటన్ నొక్కుడు కార్యక్రమాల గురించి వివరించడం, ప్రతి అంశానికి ముందూ, వెనుక చంద్రబాబును విమర్శించేందుకే ఆయన పరిమితమయ్యారు. ఇది ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. బటన్ నొక్కుడు తప్ప చేసిందేమీ లేదు కాబట్టే జగన్ స్థానిక సమస్యలను ప్రస్తావించకుండా తప్పుకుంటున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

బ్రాహ్మణ సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

- టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల
- ఘనంగా బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం

ఒంగోలు(కల్చరల్), మే 3: బ్రాహ్మణులపై తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఎంతో గౌరవం ఉందని, వారి సంక్షేమం కోసం గతంలో కూడా అనేక కార్యక్రమాలు చేపట్టారని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జిల్లాస్థాయి బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కో కన్వీనర్ టీవీ.శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగింది. ముందుగా గాయత్రి అమ్మవారి పూజను నిర్వహించారు. ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కోసం పలు పథకాలను ప్రకటించిన చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాల అభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరిందన్నారు. అయితే సీఎం జగన్ నిధులు కేటాయించకుండా కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులు, అర్చకులపై దాడులు, దేవాలయాలను ధ్వంసం నిత్యకృత్యంగా మారాయని, అయినప్పటికీ ఏ ఒక్క సంఘటనపై జగన్ స్పందించలేదని మండిపడ్డారు.

అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన దామచర్ల మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బ్రాహ్మణులకు దాదాపు 150 గృహాలను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే ఒంగోలులో బ్రాహ్మణ భవన్ నిర్మాణానికి, ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్లలో పేద బ్రాహ్మణులకు ఒకే చోట ఇళ్ల కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారు. బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోలో 11 అంశాలను వారి కోసం ప్రత్యేకంగా ప్రకటించినట్లు చెప్పారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబానికి బ్రాహ్మణులంటే ఎంతో గౌరవం ఉందన్నారు. వారి సంక్షేమానికి మాగుంట శ్రీనివాసులురెడ్డి కృషిచేస్తారని చెప్పారు. జిల్లాలోని బ్రాహ్మణులు ఆయా నియోజకవర్గాలలోని కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. టీవీశ్రీరామమూర్తి మాట్లాడుతూ కొద్ది జిల్లా నలుమూల నుంచి బ్రాహ్మణులు పెద్దసంఖ్యలో తరలి రావటం ఆనందంగా ఉందని, టీడీపీ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి బ్రాహ్మణ సంక్షేమ రాజ్యాన్ని తీసుకురావాలన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ కో ఆర్డినేటర్ కె.కుసుమకుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి బ్రాహ్మణులంటే ఏ మాత్రం గౌరవం లేదని విమర్శించారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా తనను ఏ విధంగా అవమానించిందీ వివరించారు. అదేవిధంగా బాలినేని ప్రోద్బలంతో నగరంలో బ్రాహ్మణులకు చెందిన అనేక స్థలాలను వైసీపీ నాయకులు కబ్జా చేశారని అటువంటి వ్యక్తిని ఓడించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బ్రాహ్మణులు ఐక్యంగా టీడీపీ కూటమి విజయానికి పాటు పడాలని కోరారు. ముందుగా సందర్భంగా దామచర్ల జనార్దన్‌ను వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి సత్కరించి వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ మేనిఫెస్టోను సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో నాయకులు వ్యామజాల ప్రసన్నకుమార్‌శర్మ, గంజాం శ్రీరంగనాథ్, ముక్తినూతలపాటి వాసు, పొన్నలూరు శ్రీనివాసఫణి, లంకా ప్రసన్నకుమార్, రామరాజు మల్లి ఖార్జునశర్మ, సుజాత, వేద పండితులు నేలబొట్ల సదాశివశాస్త్రి, అధిక సంఖ్యలో బ్రాహ్మణులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్


భారీగా హాజరైన బ్రాహ్మణులు


దామచర్ల సమక్షంలో పార్టీలో చేరిన కార్పొరేటర్లు

ఒంగోలులో వైసీపీకి భారీ షాక్

- ఇరువురు కార్పొరేటర్లు టీడీపీలో చేరిక

ఒంగోలు(కార్పొరేషన్), మే 3: ఒంగోలులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడి ఇరువురు కార్పొరేటర్లు, పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ నేతృత్వంలో 48వ డివిజన్‌కు చెందిన వైసీపీ కార్పొరేటర్ వేమూరి భవానీ, ఆమె భర్త వేమూరి మాల్యాద్రి, వారి అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. 4వ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ షేక్ నూర్‌జాన్ తెలుగుదేశంలో చేరారు. అలాగే నగరానికి చెందిన కాపు నాయకులు, ఇన్‌కంట్యాక్స్ మాజీ అధికారి అళహరి బాలకృష్ణ కూడా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 1వ డివిజన్‌కు చెందిన కోటమినేని వీరభద్రరావు పి.అగ్గిప్పారాజు, చిడిపోతు అనిల్, కుంటు రామారావుతోపాటు 50 కుటుంబాలు దామచర్ల ఆధ్వర్యంలో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. కొత్తపట్నం మండలం పల్లెపాలెంకు చెందిన వల్లభుని పరంధమ్మ, కొక్కిలిగడ్డ స్వాములమ్మ, సంకే కృపా, వల్లభుని సురేష్, రేవు రమణమ్మతోపాటు 30కుటుంబాలు చేరారు. ఈతముక్కల గ్రామానికి చెందిన వాయు, ఏసురత్నం, మేకల విల్సన్‌రాజు, బుచంగారి ఓలయ్యతోపాటు 45 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో పనిచేసేందుకు అన్ని వారు టీడీపీలోకి వస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని దామచర్ల కోరారు. ఈ సందర్భంగా వేమూరి ఆధ్వర్యంలో అనుచరులు ర్యాలీగా టీడీపీ కార్యాలయానికి చేరుకోగా, వైసీపీ వీడి టీడీపీలోకి వచ్చిన శ్రేణులతో జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అంజయ్య రోడ్‌లో జరిగిన రోడ్‌షోకు విశేష స్పందన లభించింది. దామచర్ల కోసం అభిమానం వెల్లువెత్తింది.


దామచర్ల సమక్షంలో టీడీపీలో చేరిన త్రోవగుంటవాసులు

ఘనంగా సత్య ఎలక్ట్రానిక్ షోరూం ప్రారంభం

ఒంగోలు(కలెక్టరేట్), మే 3: ఒంగోలు నగరం గుంటూరురోడ్డులో శుక్రవారం సత్య ఎలక్ట్రానిక్ షోరూమ్ బ్రాంచిని ఘనంగా ప్రారంభించారు. సత్య ఎలక్ట్రానిక్ షోరూమ్ మొదటి కస్టమర్‌గా వచ్చిన లక్కు ఉమామహేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేశారు. దేశ వ్యాప్తంగా 200 షోరూములు ఉన్న సంస్థ సత్య అని నిర్వాహకులు ఎండీ.జాన్సన్, జీఎం సెంథిల్‌కుమార్, డీజీఎం ఆనంద్, ఏజీఎం పి.కిరణ్ తెలిపారు. షోరూములో హోమ్, కిచెన్ అప్లియన్స్, చిమ్నీ మొదలగు అన్ని కంపెనీల టీవీలు, ఏసీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు, ఇన్వర్టర్ బ్యాటరీస్, సౌండ్‌బార్ (డాల్బీ ఆట్మాస్) స్పెషల్ ఆఫర్లతో లభిస్తాయని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా రూ.20వేల కొనుగోలుపై బంగారు నాణెం అందజేస్తామని తెలిపారు. షోరూములో కొనుగోలు చేసే సమయంలో, తరువాత కూడా మంచి సేవలు అందిస్తామని షోరూం మేనేజర్ మధు తెలిపారు.


సత్య ఎలక్ట్రానిక్ షోరూమ్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథి

అంజన్ మృతి తీరనిలోటు

మద్దిపాడు, మే 3: అఖిలభారత కిసాన్ సెల్ జాతీయ ప్రధాన కార్యదర్శి అఖిల్‌కుమార్‌అంజన్ మృతి రైతు సంఘానికి తీరని లోటని సంఘ నాయకుడు తొట్టెంపూడి వెంకటశేషయ్య పేర్కొన్నారు. శుక్రవారం మద్దిపాడులో నివాళులర్పించారు. నాగండ్ల వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వెన్నంటే ఉన్నా..ఓట్లేసి గెలిపించండి..!

తెలుగుదేశం కూటమి ఎస్‌ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్ ● పలు గ్రామాల్లో సుడిగాలి ప్రచారం ● వైసీపీని వీడి పలువురు టీడీపీలో చేరిక


పార్టీలో చేరిన పాటిమీదపాలెంవారితో బీఎన్


విజయ్‌కుమార్‌తో నాగులుప్పలపాడు మండలంవాసులు

చీమకుర్తి, మే3 : "గత ఇరవైఏళ్లుగా గెలిచినా.. ఓడినా మీ వెన్నంటే ఉన్నా. అన్నివర్గాల ప్రజల సమస్యలను పార్టీలకు అతీతంగా పరిష్కరించా. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించండి. అందరికీ అండగా నిలిచి గ్రామాల అభివృద్ధికి సంపూర్ణసహకారం అందజేస్తా.." అని టీడీపీ కూటమి సంతనూతలపాడు అభ్యర్థి బీఎన్.విజయ్ కుమార్ కోరారు. శుక్రవారం చీమకుర్తి మండలంలోని మంచికలపాడు, నేకునంబాదు, పులివారిపాలెం, చంద్రపాడు గ్రామాల్లో సుడిగాలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేకునంబాదులో వైసీపీ నాయకుడు వల్లెపు శ్రీనివాసరావు, బీఎన్ సమక్షంలో టీడీపీలో చేరారు. చంద్రపాడులో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరారు. ఆయా కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, కార్యదర్శి వేల్పుల శ్రీనివాసరావు, నాయకులు దొడ్డా సుబ్బారావు, పొందూరి హరిబాబు, శేషగిరి, సరికొండ చిరంజీవిరాజు, బత్తిన సామ్యేలు, జాన్సన్, ఏసురత్నం, నరసింహారావు, రామకృష్ణ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాటిమీదపాలెంవాసులు చేరిక..

పాటిమీదపాలెం క్రిస్టియన్‌పాలెంలో వైసీపీని వీడిన 20కుటుంబాలు బీఎన్.విజయ్‌కుమార్ టీడీపీలో చేరగా పార్టీ కండువాకప్పి సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూరాకులు కరుణాకరరెడ్డి, ఇన్నర్ల ఏడుకొండలు, యడ్లపల్లి రామబ్రహ్మం, బాలబ్రహ్మారెడ్డి, పాపిరెడ్డి, జోసెఫ్, రత్నాకర్, లింగయ్య, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

చేరికలు జోరు..

నాగులుప్పలపాడు: అధికార వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. రాపర్ల పంచాయతీ పరిధిలోని యానాదిసంఘానికి చెందిన యాకసిరి దుర్గయ్య ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన ఏకసిరి శ్రీను, కొమరగిరి ఏడుకొండలు, ఏకసిరి సుబ్బారావుతో పాటు మరో 10 కుటుంబాలు, రజక సంఘానికి చెందిన భీమవరపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అద్దంకి రత్తయ్య, అద్దంకి అంజయ్యతో పాటు మరో 10 కుటుంబాలు ఒంగోలులోని బీఎన్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పిన విజయ్‌కుమార్ సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్, కోశాధికారి మెట్టు సుబ్బయ్యనాయుడు, గ్రామ అధ్యక్షులు ఉండ్రాళ్ళ వెంకటేశ్వర్లు, నాయకులు గంగి రమణారెడ్డి, కోటు రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ పూల కొండయ్య నాయుడు, మెట్టు శ్రీనివాసరావు, నున్నా ఉమామహేశ్వరరావు, షేక్ పెద నాగూర్, మండే బాబురావు, ఏకాంబరం, సుధీర్ పాల్గొన్నారు.

రాచవారిపాలెం నుంచి..


బీఎన్ సమక్షంలో టీడీపీలో చేరిన నాయకులు

మద్దిపాడు: ఒంగోలులోని బీఎన్ నివాసంలో రాచవారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రంకెల మల్లికార్జున్‌తో పాటు ఐదు కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి విజయ్ కుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, రావి ఉమామహేశ్వరరావు, అడ్డాల ఫణీంద్ర, స్వయంపు శ్రీనివాసరావు, నాగన్నపాలెం సర్పంచ్ కాకర్ల విజయ్‌కుమార్, కాకర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమితోనే అభివృద్ధి సాధ్యం

ఒంగోలు అభ్యర్థి దామచర్ల ● సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపు ● 21వ డివిజన్‌లోని రోడ్‌షోకు భారీ స్పందన


దామచర్ల రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు


గజమాలతో జనార్దన్‌ను సత్కరిస్తున్న యువకులు

ఒంగోలు(కార్పొరేషన్), మే 3: తెలుగుదేశం కూటమితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ కోరారు. శుక్రవారం నగరంలోని 21వ డివిజన్‌లో దామచర్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో పార్టీ శ్రేణుల నుంచి భారీ స్పందన వచ్చింది. అనంతరం దామచర్ల మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నపుడు, తాను ఎమ్మెల్యేగా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవుస్తానని, అవినీతికి ఆస్కారం లేని పాలనతో మరోసారి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ, వృద్ధాప్య పింఛన్ రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పింఛను ఇస్తామని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు చెప్పారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, రూ.3వేల నిరుద్యోగ భృతి, తల్లికి వందనం కింద ఏడాదికి ఒక్కో బిడ్డకు రూ.15వేలు అందిస్తామని, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతోపాటు ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు పెట్టుబడి, వలంటీర్లకు రూ.10 వేల గౌరవ వేతనం, ఉచితంగా ఇసుక, భూ హక్కు చట్టం రద్దు, ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కొళాయి, బీసీ రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకం, చేనేతలకు 200 యూనిట్‌లు, మగ్గాలు ఉంటే 500 యూనిట్‌లు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. కరెంటు చార్జీలు పెంచే ప్రసక్తి లేదన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్, పేదలకు రెండు సెంట్లు ఇళ్ళ స్థలం, పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం, పెళ్ళి కానుక 1లక్ష ఇస్తామని పేర్కొన్నారు. విదేశీ విద్య పథకం, పండుగ కానుకలు అందించి ప్రజలు కోరుకున్న సంక్షేమ పాలన అందిస్తామని దామచర్ల తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీనివాసరావు, యోగయ్యయాదవ్, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్‌తోపాటు, గొల్లపూడి బాబూరావు, నగర కార్యదర్శి పి.మురళీకృష్ణ, చావలి రాజేష్, చావలి సుధీర్ కుమార్, కోటపాటి కాశీరావు, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు దామచర్లకు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో బ్రహ్మరథం పట్టారు.

నేటి నుంచి ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

ఒంగోలు(కలెక్టరేట్), మే 3 : ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి శనివారం నుంచి ఈనెల 8వ తేదీ వరకు నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాలు(పోలింగ్ బూత్) ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరగనుంది. జిల్లావ్యాప్తంగా 24,631 మంది ఉద్యోగులకు పోస్టల్ ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గాల వారీ వివరాలు..

నియోజకవర్గం	ఉద్యోగులు	అత్యవసరసర్వీసు	హోమ్‌ఓటింగ్	మొత్తం
ఒంగోలు	5258	116	510	5884
దర్శి	1798	54	113	1965
మార్కాపురం	2567	263	172	3002
ఎస్ఎన్‌పాడు	1845	64	182	2091
కొండపి	1801	178	207	2186
గిద్దలూరు	3083	394	295	3772
కనిగిరి	2810	100	93	3003
మొత్తం	**21562**	**1355**	**1714**	**24,631**

కాగా ఆయా ఉద్యోగుల కేడర్‌కు అనుగుణంగా తేదీలను కేటాయించారు. శనివారం పీవోలు, ఏపీవోలు, 5,6 తేదీల్లో ఓపీవోలు, 7న పోలీస్ సిబ్బంది, 5నుంచి 7వరకు అత్యవసర విధులు నిర్వహించే సి బ్బందికి, 6నుంచి 8వతేదీ వరకు ఇతర జిల్లాల్లో ఓటుహక్కు కలిగి ఉండి ఈ జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందికి కేటాయించారు.

పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు ఎక్కడంటే..

ఒంగోలు నియోజకవర్గానికి డీఆర్‌ఆర్‌ఎం మునిసిపల్ స్కూలులో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. నోడల్ అధికారిగా కొత్తపట్నం తహసీల్దార్ పి.హేమంత్‌కుమార్‌ను నియమించారు. దర్శి నియోజకవర్గానికి అక్కడి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేయగా కురిచేడు తహసీల్దార్ ఏవీ.సుధాకర్‌ను నోడల్ అధికారిగా నియమించారు. మార్కాపురం నియోజకవర్గానికి అక్కడి జడ్పీబాలుర హైస్కూలు, సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయగా పొదిలి తహసీల్దార్‌ను నోడల్ అధికారిగా, అలాగే సంతనూతలపాడు నియోజకవర్గానికి చీమకుర్తిలోని ప్రభుత్వ హైస్కూలులో కేంద్రం ఏర్పాటు చేయగా సంతనూతలపాడు తహసీల్దార్ మీరావళి నోడల్ అధికారిగా, కొండపి నియోజకర్గానికి అక్కడి జడ్పీ హైస్కూలులో కేంద్రం ఏర్పాటు చేయగా పొన్నలూరు తహసీల్దార్ ఎంవీకే.సుధాకరరావు నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. గిద్దలూరు నియోజకవర్గానికి అక్కడ జడ్పీ బాలికల హైస్కూలులో కేంద్రం ఏర్పాటు చేయగా బేస్తవారపేట తహసీల్దార్ బి.పద్మావతిని నోడల్ అధికారిగా వ్యవహరించనుండగా, కనిగిరి నియోజకవర్గానికి అక్కడి ప్రభుత్వ హైస్కూలులో కేంద్రం ఏర్పాటు చేయగా వెలిగండ్ల తహసీల్దార్ ఎం.దానియేలు నోడల్ అధికారిగా నియమించారు. ఇక వైపాలెం నియోజకవర్గానికి అక్కడ అంబేడ్కర్ ఆడిటోరియంలో కేంద్రం ఏర్పాటు చేయగా దోర్నాల తహసీల్దార్ ఎస్ఎం.అహ్మద్ నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పరిశీలన

చీమకుర్తి, మే3 : ఎన్నికల విధులు పడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియేగానికి చీమకుర్తి పట్టణంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల పరిధిలో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలో ఓటు ఉన్న డ్యూటీ పడిన ఉద్యోగులు నేటి నుంచి 7వ తేదీ వరకూ జరగనున్న పోలింగ్ ప్రక్రియలో తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చు. దీనికోసం 5 గదులను, సిబ్బందిని కేటాయించారు. అయా తేదీల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకూ పోలింగ్‌లో తమకు కేటాయించిన అధికారులు, మాత్రమే తమ ఓటు హక్కు వినియేగించుకోవచ్చు. డ్యూటీ పడిన అంగన్‌వాడీ సిబ్బంది తమ డ్యూటీ ఆర్డర్‌ని చూపించి ఓటుహక్కును వినియోగించుకొనే అవకాశం ఉంది. ఓటుహక్కును వినియోగించుకోవాలనుకొనే ఉద్యోగులు ఎన్నికల కమిషన్ సూచించిన 13గుర్తింపు పత్రాలలో ఒకటి కచ్చితంగా తమ వెంటపెట్టుకోవాల్సి ఉంది. కాగా ఆర్వో గోపాలకృష్ణ పోస్టల్‌బ్యాలెట్ ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి ప లు సూచనలు చేశారు.


కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్వో గోపాలకృష్ణ

అవీ..ఇవీ..

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్

- ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు

ఒంగోలు(కలెక్టరేట్), మే 3: ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నూరుశాతం వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్‌మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఏడు జిల్లాల పరిధిలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలను సమస్యాత్మక నియోజకవర్గాలుగా గుర్తించారు. అందులో ప్రకాశం జిల్లాలో ఒంగోలు నియోజకవర్గం ఉంది. ఈ సమస్యాత్మక నియోజకవర్గాల్లో నూరుశాతం వెబ్‌కాస్టింగ్‌తో పాటు సీఆర్పీఎఫ్ బలగాలను కూడా భారీ సంఖ్యలో కేటాయించనున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు ఇప్పటికే ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 51 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా 14 నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉండటంతో తదనుగుణంగా వెబ్‌కాస్టింగ్‌తో పాటు భారీ పోలీస్ బలగాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో ఎన్నికల అధికారులు తదనుగుణంగా చర్యలు చేపట్టారు.

రేపు విశ్వబ్రాహ్మణ సంఘ ఆత్మీయ సమ్మేళనం

ఒంగోలు(కలెక్టరేట్), మే 3 : ఒంగోలులోని గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు మంచా బాబు, బతకమూరి బాలసుబ్రహ్మణ్యం, పులివర్తి సాయిబాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథులుగా టీడీపీ కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరవుతారన్నారు. ఒంగోలులోని విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పేస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 3: ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్‌కళాశాలలో ద్వితీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ఛైర్మన్ మద్దిశెట్టి వేణుగోపాల్, మరో అతిథి ఆగస్టిన్ అబ్రయ్య ప్రసంగించారు. 2024 ఫైనలియర్ ఉత్తీర్ణులైన 1040 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ఆనాల పద్మనాభం, ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, జీపీ.బాబు, కె.రూప అక్కేష్ తదితరులు పాల్గొన్నారు. 65శాతం మంది విద్యార్థులు 23 ప్రసిద్ధ సంస్థల్లో ఉద్యోగాలు సాధించినట్లు ఛైర్మన్ వేణుగోపాల్ తెలిపారు.

మద్యం దుకాణాలు, బార్లు తనిఖీ

ఒంగోలు(క్రైం), మే 3: జిల్లాలో మద్యం దుకాణాలు, బార్లను ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీఎస్.బాబ్జీరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. జిల్లాలోని సింగరాయకొండ, ఒంగోలులో మద్యం దుకాణాలు, ఒంగోలు వీగ్రాండ్ బార్‌లను, మద్యం దుకాణాలలో నిల్వలను పరిశీలించారు. బార్లలో లూజ్ విక్రయాల నమూనాలు తీశారు. అదేవిధంగా బార్లలో పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. అదేవిధంగా బాపట్ల జిల్లా మేదరమెట్లలో కూడా తనిఖీలు చేశారు. ఆయన వెంట ఎక్సైజ్ విజిలెన్స్ ఏసీ వి.రేణుక, ఒంగోలు ఎస్ఈటీ సుపరింటెండెంట్ టి.శౌరి, సీఐ ఎ.రవి, ఎస్సై పీఆర్‌కే.మూర్తి, సిబ్బంది ఉన్నారు.

జిల్లా జైలులో ములాఖత్ వేళలు మార్పు

ఒంగోలు(క్రైం), మే3: ఒంగోలులోని జిల్లా జైలులో ములాఖత్ వేళలు మార్పు చేసినట్లు జిల్లా కారాగార పర్యవేక్షణాధికారి పి.వరుణారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4నుంచి 5 గంటల వరకు ములాఖత్‌లు నిర్వహిస్తున్నామన్నారు. జూన్ 15 వరకు ఈ మార్పు ఉంటుందన్నారు.

బీఎన్ గెలుపు కోరుతూ ప్రచారం

నాగులుప్పలపాడు, మే 3: టీడీపీ కూటమి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఉప్పుగుండూరులో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. స్థానిక ఉత్తరంబజారు, కొట్ల బజారులో టీడీపీ నాయకుడు కనగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బి.సెల్వం, తెలగతోటి జాన్సన్, జంజనం సుబ్బయ్య, శ్రీకాంత్, రామకృష్ణ, పొట్లూరి నాగమల్లేశ్వరావు, కుంబా పార్వతి, గోగినేని ఆంజనేయులు, మసిముక్కు భాస్కర్, జనసేన నాయకులు పెంట్యాల కోటి, పెంట్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


కరపత్రాలను అందిస్తున్న నాయకులు

వ్యక్తిపై దాడి- కేసు నమోదు

నాగులుప్పలపాడు, మే 3: మద్యం వివాదంలో ఘర్షణ జరిగి ఒకరు గాయపడ్డారు. హెడ్ కానిస్టేబుల్ కిషోర్ తెలిపిన వివరాల మేరకు.. కనపర్తి ఎస్సీ కాలనీకి చెందిన తేళ్ళ రామారావును అదే కాలనీకి చెందిన పైడిపోగు ఏసుపాదం తనకు మద్యం ఇప్పించాలని కోరాడు. దీనికి రామారావుపై అంగీకరించకపోవడంతో ఏసుపాదం రాయితో దాడి చేయడంతో గాయపడ్డాడు. దీంతో చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌లో బాధితుడు చేరగా అక్కడి అవుట్‌పోస్టు పోలీసుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

జనసేనలోకి భారీగా చేరికలు


జనసేనలో చేరిన వారితో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

చీమకుర్తి, మే 3: మంచికలపాడు గ్రామంలో వైసీపీని వీడిన పలుకుటుంబాలు, ప్రజాప్రతినిధులు జనసేనపార్టీలో చేరారు. .వారందరూ టీడీపీ కూటమి అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్‌ని కలిసి మద్దతు పలికారు. కూటమి అభ్యర్థుల గెలుపునకు తమ సంపూర్ణసహకారం అందజేస్తామని తెలిపారు. గ్రామ వైస్‌సర్పంచ్ చలువాది చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చలువాది చంద్రశేఖర్ తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు పల్లపు శివప్రసాద్, దరిమడుగు నాగరాజు, చలువాది శ్రీనివాసరావు, పొన్నపల్లి అప్పారావు, ఖాదర్‌సింగ్‌పండు, రామకృష్ణసింగ్, దిలీప్‌సింగ్, దాసరి లక్ష్మీనారాయణ, గొట్టిపాటి రాఘవరావు, వేల్పుల శ్రీనివాసరావు, కాట్రగడ్డ రమణయ్య పొన్నపల్లి శ్రీనివాసరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, పొన్నపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళల అభ్యున్నతి

సంతనూతలపాడు, మే 3: మహిళల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని మాజీ ప్రభుత్వవిప్ యామినిబాల పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మంగమూరులో నాయకులు అబ్బూరిశ్రీను, నల్లూరి నారాయణరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యామినిబాల మాట్లాడుతూ టీడీపీ కూటమి విజయానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో మద్దినేని హరిబాబు, చౌట శ్రీనివాసులు, అడకాస్వాములు, మాధవి, సుజాత, వెంకటరమణమ్మ, అరుణమ్మ, వి.రవి, బుజ్జిబాబు, పుల్లయ్య, కొండసింగ్‌రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యామినిబాల

ఈవీఎంల కమిషనింగ్ నిర్వహించాలి : కలెక్టర్

ఒంగోలు(కలెక్టరేట్), మే 3 : ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ సూచించారు. స్థానిక రావ్‌అండ్ నాయుడుకాలేజీలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల కమిషనింగ్ నిర్వహిస్తున్న తీరును శుక్రవారం ఆయన పరిశీలించారు.

బ్యాలెట్ యూనిట్ల పరిశీలన : ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల్లో అవసరమైన అదనపు బ్యాలెట్ల యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకింగ్(ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోడౌన్‌లో కలెక్టర్ పరిశీలించారు. బెంగుళూరులోని బెల్ సంస్థ నుంచి 2,408 యూనిట్లు జిల్లాకు రాగా శుక్ర, శని వారాల్లో ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను చేపట్టి ర్యాండమైజేషన్ అనంతరం అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలిస్తారు.

టీడీపీతోనే వడ్డెరుల సంక్షేమం, అభివృద్ధి !

వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేశారు

కూటమి ప్రభుత్వం రాగానే గనులు, క్వారీలలో 15 శాతం రిజర్వేషన్ అమలు

50 ఏళ్లకే రూ. 4 వేల పింఛన్ ఇస్తాం

వడ్డెరుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

అండగా ఉంటాం, ఆదరించాలని సత్య విజ్ఞప్తి

సింగరాయకొండ, మే 3 : వడ్డెరుల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వడ్డెరులకు అన్ని విధాల అణగదొక్కారని విమర్శించారు. స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన టీడీపీ వడ్డెరుల నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వంలో ఇసుక పాలసీని ప్రవేశపెట్టి వైసీపీ నేతలు కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ రంగం పూర్తిగా కుదేలయ్యిందని విమర్శించారు. దీంతో ఆరంగంపై అధిక శాతం ఆధారపడ్డ వడ్డెరుల జీవనోపాధికి గండికొట్టి వారిని రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 50 ఏళ్లకే బీసీలకు రూ. 4వేలు ఫింఛన్ ఇస్తామని చెప్పారు. బీసీలపై దాడులను నియంత్రించటానికి బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. గనులు, క్వారీలలో వడ్డెరులకు 15 శాతం రిజర్వేషన్, రాయల్టీ, సీనరేజీ చార్జీలలో మినహాయింపు ఇస్తామన్నారు. వైసీపీ కొండపి అభ్యర్థిగా పోటీచేస్తున్న మంత్రి సురేష్ తనను చూసి కాకుండా జగన్మోహన్‌రెడ్డిని చూసి ఓటు వేయాలని అంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రజలు మిమ్ములను చూసి కాకుండా జగన్‌రెడ్డికి చెప్పుకోవాలా అని చురకలు వేశారు. ఓట్లేసి గెలిపించిన యర్రగొండపాలెం ప్రజల సమస్యలను తీర్చకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మంత్రి, ఆయన భార్యపై కేసులు ఉన్నాయని, ఏదో రోజు జైలుకి పోక తప్పదని జోస్యం చెప్పారు. శేషాచలం అడవులలో ఎర్రచందనం కొల్లగొట్టి ఇప్పుడు నల్లమల అడువలను, వానపిక్ భూములను, రామాయపట్నం పోర్టుని దోచుకోవటానికి చెవిరెడ్డి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారని దుయ్యబట్టారు. వలసపక్షులైన సురేష్, చెవిరెడ్డిని ఓడించాలని ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీగా మాగుంటను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు.



సభలో మాట్లాడుతున్న స్వామి, పక్కన సత్య ఇతర నాయకులు

టీడీపీ ప్రభుత్వం రాగానే వడ్డెరులకు సముచిత స్థానం

టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో వడ్డెరులకు చంద్రబాబు సముచిత స్థానం కల్పిస్తారని ఆపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. వడ్డెరుల సంక్షేమానికి వడ్డెర సాధికారిత కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. శాసనమండలిలో పాటు పలు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వైసీపీ పాలనలో ఉపాధి ఆవకాశాలు లేకపోవడంతో హైదరాబాద్‌కు వలసలు పెరిగాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే జిల్లాను ఫార్మాహబ్‌గా చేస్తామని, పలు పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను నియంత్రిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధికి, అరాచకానికి మధ్య జరిగే ఎన్నికలలో టీడీపీ కూటమికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. టీడీపీ కొండపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ స్వామి నాలుగోసారి, మాగుంట కుటుంబం ఎంపీ అభ్యర్థిగా 9వ సారి పోటీచేస్తున్నారని తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉండే ఇరువురునీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ ప్రభుత్వంలో వడ్డెరులపై దాడులు, దౌర్జన్యాలు

వైసీపీ ప్రభుత్వంలో వడ్డెరులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, వారి భూములను అక్రమంగా గుంజుకున్నారని రాష్ట్ర వడ్డెర సాధికారిత సమితి అధ్యక్షుడు వడ్డె వెంకట్ విమర్శించారు. భవన నిర్మాణరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో వడ్డెరులు ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ వడ్డెర నేత వల్లెపు రాఘవులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలోనే వడ్డెరులకు న్యాయం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి మేలు కూడా జరగలేదని విమర్శించారు. గులక రాయి డ్రామాలో అభం శుభం తెలియని వడ్డెర యువకులను ఇరికించారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికలలో దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అడకా స్వాములు, టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు, వివేకొరెడ్డి బెల్లం సత్యనారాయణ, కుంచాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం సూపర్ సక్సెస్

టంగుటూరు, మే 3 : టంగుటూరు మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చేపట్టిన తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం విజయవంతమయ్యింది. మూడు రోజులు పాటు జరిగిన ప్రచారం గురువారం రాత్రికి ముగిసింది. మండుటెండల్లో, జోరు గాలిలో నిర్విఘ్నంగా కొనసాగింది. రోజులో 15గంటలు పైగా ప్రచారం కొనసాగింది. జనం గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన ఎమ్మెల్యేకు ప్రచారంలో అడుగడుగునా ఆదరణ లభించింది.

బహిరంగ సభలను తలపించిన ప్రచార సమావేశాలు

ఎన్నికల ప్రచార సమావేశాలు కొన్ని గ్రామాల్లో బహిరంగ సభలను తలపించాయి. ప్రధానంగా కాకుటూరివారిపాలెం, కొణిజేడు, జమ్ములపాలెంలో సమావేశాలు కాస్తా సభల రూపాన్ని సంతరించుకున్నాయి. రాత్రి సమావేశాలు అంటేనే అధికంగా జనం హాజరవుతున్నారు. కాకుటూరివారిపాలెంలో వందలాదిగా జనం వచ్చి కార్యక్రమాన్ని సభను తలపించారు. అలాగే కొణిజేడు, జమ్ములపాలెంలోనూ కొనసాగాయి. ఎమ్మెల్యే ప్రధానంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్, కొత్తగా వచ్చిన వివాదాస్పద భూ చట్టం, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న 2014-19లో సాధించిన ప్రగతి గ్రామాల్లో ప్రజలకు వివరించారు.



కాకుటూరివారిపాలెం సభకు హాజరైన జనం, కొణిజేడులో ప్రచార వాహనంలో మాట్లాడుతున్న స్వామి, కామయ్య, గోపి

టంగుటూరుకు ఎస్సై కావలెను

- నెలరోజులుగా పోస్టు ఖాళీ
- యథేచ్ఛగా ఇసుక, మద్యం అక్రమ రవాణా
- పట్టించుకునే వారు కరువు

టంగుటూరు, మే 3 : మండల కేంద్రం టంగుటూరుకు ఎస్సై లేక నిత్యం జనంతో రద్దీగా ఉండే పోలీస్ స్టేషన్ కాస్తా వెలవెలబోతుంది. ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చిన వారు ఎస్సై లేడని తెలియగానే నెమ్మదిగా వెళ్లిపోతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై నెల రోజుల క్రితం ఏసీబీ వలలో చిక్కి జైలుపాలయ్యారు. ఇక్కడ మరొకరి నియామకం జరగలేదు. ఎస్సై నియామకంపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల సిఫార్సులు ఎన్నికల కమిషన్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. పైగా జాతీయ రహదారి కావడంతో యాక్సిడెంట్‌లు ఎక్కువగా జరుగుతుంటాయి. ప్రస్తుతం జరుగుమల్లి ఎస్సైకి ఇన్చార్జ్ బాధ్యతలు ఇచ్చినా ఎన్నికల సమయం కావడం, అంతా తీరికలేని పనుల్లో బిజీగా ఉండడంతో ఆయన టంగుటూరు స్టేషన్‌కు అప్పుడప్పుడు మినహా రెగ్యులర్‌గా రాలేకపోతున్నారు. రోడ్డు ప్రమాదం జరిగితే విలేకర్లకు సైతం చెప్పే దిక్కులేకుండా పోయింది. అర్ధరాత్రి ఆర్‌టీసీ బస్సు దగ్ధమైతే విలేకర్లకీ తెలియదు. దారిన పోయే వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా స్పందించాల్సిన పరిస్థితి. స్టేషన్‌లో బాధ్యత కలిగిన వారు లేకపోవడంతో అక్కడ ఎవరిష్టం వారిదన్నట్లుగా ఉంది.



అసాంఘిక కార్యకలాపాలకు అడ్డే లేదు

పోలీస్ భయం లేక అసాంఘిక కార్యకలాపాలకు మండలంలో అడ్డే లేకుండా పోయింది. తెల్లవార్లు జరుగుమల్లి నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోంది. మద్యం ఏరులైపారుతోంది. బెల్టు షాపుల పని మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. తూర్పుతీరగ్రామాల్లో మద్యం జోరు ఎక్కువగా కనిపిస్తున్నది. షాపులకు కేటాయించిన మద్యం దారి మళ్లించి మధ్యాహ్నానికే షాపులు మూసి వేస్తున్నారు. ఇక అప్పటి నుంచి బెల్ట్ షాపులు బిజీబిజీగా కొనసాగుతున్నాయి. నిలువరించే వారు లేక అక్రమార్కులు వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. గొడవలు, ఘర్షణలు పడితే అలాంటి వారికి దిక్కేలేదు. టంగుటూరు మండలానికి దిక్కూ మొక్కూ లేకుండా పోయిన్నట్లుగా ఉంది. ఎన్నికలు కూడా దగ్గరపడుతున్నాయి. సమస్యాత్మక గ్రామాలకు ఇక్కడ కొదువ లేదు. పోలీస్ డేగకన్ను పడాల్సిన గ్రామాలు ఉన్నాయి. గతంలో ఎనికల సమయంలో ఘర్షణపడ్డ గ్రామాలు లేకపోలేదు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న చోట ఎస్సై నియామకం వాయిదాలు పడడం పట్ల జనం ఇబ్బందిగా ఉన్నారు. తక్షణమే ఎస్సైని నియమించాలని మండల ప్రజలు ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నారు.



మహిళకు సూపర్‌సిక్స్ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే స్వామి

పింఛన్‌దారులపై పగపట్టిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి ..!

- కక్షపూరితంగానే అవ్వాతాతలకు ఇబ్బందులు
- ఎమ్మెల్యే స్వామి విమర్శ
- బింగినపల్లి, ఊళ్లపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు

సింగరాయకొండ, మే 3 : పండుటాకులైన అవ్వతాతలపై పగపట్టిన దుర్మార్గుడు జగన్‌రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విమర్శించారు. మండలంలోని బింగినపల్లి, ఊళ్లపాలెం గ్రామాలలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భగభగలాడే ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు ఎమ్మెల్యే స్వామికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి ఆప్యాయంగా ఆహ్వానించారు. రాజకీయ లబ్ధికోసం వైసీపీ ఆడుతున్న వికృతక్రీడలో అభాగ్యులైన పెన్షన్‌దారులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలని టీడీపీ తరుపున సీఎస్‌కు పలుమార్లు విజ్ఞప్తులు చేశామని తెలిపారు. జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే కుట్రపూరితంగానే పింఛన్‌దారులను క్షోభకు గురిచేస్తున్నారన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 4 పింఛన్ ఇస్తామని స్వామి తెలిపారు. అనంతరం ఊళ్లపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ ఓటర్లకు సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంటను సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, పులి ప్రసాద్, సన్నెబోయిన మాలకొండయ్య, మాలకొండయ్య, రోశిరెడ్డి, కానాల బాలాజీ, మురళి, చైతన్య, కొక్కిలగడ్డ శ్రీనివాసులు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సత్య సమక్షంలో భారీగా చేరికలు

అగ్రహారం సర్పంచ్ సహా వార్డు సభ్యులు

జరుగుమల్లి, నర్సింగోలు, పొన్నలూరులో వైసీపీని వీడిన వందలాది కుటుంబాలు

పొన్నలూరు, జరుగుమల్లి (కొండపి), మే3: టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లోని పలు గ్రామాల నుంచి భారీగా వైసీపీని వీడి టీడీపీలోకి వందలాది కుటుంబాలు చేరాయి. ఐవోసీ వద్ద గల సత్య కార్యాలయం వద్ద జరుగుమల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వందమందికిపైగా ఎస్సీలు టీడీపీలో సత్య సమక్షంలో చేరారు. అదేవిధంగా నర్సింగోలు గ్రామానికి చెందిన 25 కుటుంబాలు టీడీపీలో సత్య సమక్షంలో చేరారు. సాయంత్రం పొన్నలూరుకు చెందిన పది కుటుంబాలు టీడీపీలో చేరాయి. వెల్లటూరుకు చెందిన రెండు కుటుంబాలు చేరాయి.

అగ్రహారం సర్పంచ్‌తో సహా ..

పొన్నలూరు మండలంలోని కె. అగ్రహారం గ్రామ సర్పంచ్ షేక్ చినమస్తాన్ సహా ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మితోపాటు ఎస్. ప్రకాశం, మల్లికార్జున, షేక్ మస్తాన్ (బుజ్జి), మాలకొండయ్య, పార్టీలో చేరారు. అంతకుముందు గ్రామంలోని ప్రధాన వీధుల వెంట సత్య ప్రచారం నిర్వహించారు.

బూత్ కమిటీ సభ్యులు, నాయకులతో సమావేశం

పొన్నలూరులో బూత్ కమిటీ సభ్యులు నాయకులతో సత్య శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు తమ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలను వివరించాలని సూచించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షులు పోకూరి రవిబాబు, అనుమోలు సాంబశివరావు, జరుగుమల్లి మండల పార్టీ సీనియర్ నాయకుడు పోటు పెదబాబు, జరుగుమల్లి గ్రామ పార్టీ నాయకుడు దగ్గుమాటి సుబ్బారెడ్డి, నర్సింగోలు గ్రామ పార్టీ నాయకుడు పాతూరి కోటేశ్వరరావు, పొన్నలూరు మండల నాయకులు మండవ ప్రసాద్, కర్నాకోటిరెడ్డి, పల్లపోతు ప్రసాద్, పల్లపోతు రమేష్, తానికొండ మహేంద్ర, పిల్లి నారాయణరెడ్డి, గుమ్మళ్ల వెంకటరావు, మండవ మురళి, అనుమోలు సుధాకర్, మన్నెం రమణయ్య కె. అగ్రహారం నాయకులు పసల రమణయ్య, వంగపాటి రామాంజనేయులు, సయ్యద్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.



పొన్నలూరులో పార్టీలోకి చేరిన వారితో సత్య



దామచర్ల సత్యతో టీడీపీలో చేరిన ఆర్యవైశ్యులు

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం..

సింగరాయకొండ : ఆర్యవైశ్యులకు అన్నివిధాల అండగా ఉంటామని, జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశానికి మద్దతుగా నిలవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దామచర్ల సత్య కోరారు. సింగరాయకొండలో శుక్రవారం ఆర్యవైశ్యులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యాపారులు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఏ అవసరం ఉన్నా తన దగ్గరకు, ఎమ్మెల్యే స్వామి వద్దకు నేరుగా రావచ్చునని తెలిపారు. టీడీపీ తరుపున ఎమ్మెల్యే, ఎంపీగా పోటీచేస్తున్న స్వామి, మాగుంటలను గెలిపించాలన్నారు. అనంతరం వైసీపీ 3వ వార్డు సభ్యుడు పాదర్తి కోటేశ్వరరావుకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా సత్య ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రాజకీయం కోసం.. రాజీనామాలు.!

- వైసీపీ నేతల ఒత్తిడికి తలొగ్గి 43 మంది వలంటీర్లు రాజీనామా
- చెవిరెడ్డి, మంత్రి సురేష్ ప్రోద్బలంతోనేనని చర్చ

సింగరాయకొండ, మే 3 : 'మేము మీకు వలంటీర్లుగా ఉద్యోగాలు ఇప్పించాం. మావలన మీరు పలువిధాలుగా లబ్ధిపొందారు. ఎన్నికలకు సమయం పది రోజులు మాత్రమే ఉంది. మీరంతా రాజీనామాలు చేయండి. ఈ ఎన్నికలలో వైసీపీ గెలుపు కోసం ప్రచారం నిర్వహించండి. మీకు అన్ని విధాల అండగా నిలుస్తాం. లేదంటే మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే.. పీకి పారేస్తాం' అంటూ మండలంలోని వైసీపీ నేతలు వలంటీర్లకు హుకుం జారీచేశారు. దీంతో వారి ఒత్తిడిలకు తలొగ్గి మూలగుంటపాడులో 16, సోమురాజుపల్లిలో 17, పాకలలో 7, సింగరాయకొండలో ముగ్గురు మొత్తం 43 మంది వలంటీర్లు శుక్రవారం ఎంపీడీవో టి. నగేష్‌కుమారికి రాజీనామాలు అందజేశారు. ఇప్పటివరకి మండలంలో 60 మంది రాజీనామాలు చేసినట్లు ఆమె తెలిపారు. తమకు ఇష్టంలేకపోయిన వైసీపీ నేతల బెదిరింపుల వలనే రాజీనామాలు సమర్పించాల్సి వస్తుందని పలువురు వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాజీనామా చేసిన ప్రతి వలంటీర్‌కు రూ. 5వేలు నగదు అధికారపార్టీ నేతలు ఇస్తున్నట్లు సమాచారం. ఇదంతా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ ఆదేశాలతో ఆపార్టీ నేతలు అమలు చేస్తున్నారని ప్రచారం నడుస్తోంది.



ఎంపీడీవోకి రాజీనామాలు అందజేస్తున్న వలంటీర్లు



చంద్రబాబు రాకకోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్

చంద్రబాబు బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

దర్శి, మే 3: టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆయన దర్శికి వస్తారు. ఇందుకోసం దర్శి-పొదిలి రోడ్డులో హెలిప్యాడ్ సిద్ధం చేశారు. డాక్టర్ లలిత్ సాగర్, నారపుశెట్టి పాపారావు, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కలవకొలను చంద్రశేఖర్, చిట్టే వెంకటేశ్వర్లు తదితరులు హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. దర్శి-పొదిలి రోడ్డులో డీఎస్పీ కార్యాలయం సమీపంలో వేదిక ఏర్పాటుచేస్తున్నారు. అక్కడ ప్రజల నుద్దేశించి చంద్రబాబు, మాగుంట శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తదితరులు ప్రసంగిస్తారు.

ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు బీసీల మద్దతు

టీడీపీ ప్రభుత్వంలోనే వెనుకబడిన వర్గాల అభ్యున్నతి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు

ఒంగోలు(కలెక్టరేట్), మే 3: రాష్ట్ర భవిష్యత్‌తోపాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్‌డీఏ కూటమికి మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలోని జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒంగోలులోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది టీడీపీ అని పేర్కొన్నారు. టీడీపీతోనే వెనుకబడిన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నామమాత్రపు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని మోసం చేశారని ఆరోపించారు. ఈ ప్రభుత్వ హయాంలో బీసీల హత్యలు, వారిపైన అఘాయిత్యాలకు అంతులేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ తరఫున పోటీచేస్తున్న అభ్యర్థులందరిని గెలిపించాలని శంకరరావు కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సోమరాజు, సీనియర్ నాయకులు కుంచాల వెంకటేశ్వర్లు, యడవల్లి రామయ్య, పోతుగంటి శివనాగరాజు, నాగాంజ నేయులు, శ్రీనివాసాచారి, ఎరవర్తి వీరయ్య, బత్తిపోతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు

రూ.12లక్షల విలువైన మద్యం సీజ్

మేదరమెట్ల, మే 3: ఎన్నికల సందర్భంగా అక్రమంగా నిల్వ చేసి రవాణా చేస్తున్న 1669 లీటర్ల రూ. 12.12 లక్షల విలువైన మద్యాన్ని సీజ్ చేశామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు తెలిపారు. శుక్రవారం మేదరమెట్లలోని ప్రభుత్వ మద్యం దుకాణాలల్లో ఆయన రికార్డులను పరిశీలించి స్టాక్‌ను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు 3 కేసులు పెట్టి నలుగురిని అరెస్టు చేశామన్నారు.

జగన్ సభకు జనం రాక ఆగిన బస్సు



జనం ఎక్కపోవడంతో సాయంత్రం వరకు నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు

పీసీపల్లి, మే 3: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం కనిగిరిలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సభకు జనాలను తరలించేందుకు పీసీ పల్లి మండలానికి వైసీపీ నాయకులు ఆర్టీసీ బస్సులను పంపించారు. మార్కాపురం, గిద్ద లూరు డిపోలకు చెందిన కొన్ని బస్సులు మండలంలోని పలు పంచాయతీలకు వచ్చాయి. లక్ష్మక్కపల్లి పంచాయతీకి కేటాయించిన బస్సులో ఎవరూ ఎక్కకపోవడంతో సాయంత్రం వరకు ఇర్లపాడు సెంటరులోనే నిలిపి ఉంచారు. పార్టీలో కష్ట పడినవారికి గుర్తింపు ఇవ్వకుండా ఒకరిద్దరు నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంతో అధికంగా ఉన్న మరో వర్గం కావాలనే ముఖ్య మంత్రి సభకు వెళ్లేందుకు నిరాకరించి బస్సు ఎక్కలేదని వైసీపీకే చెందిన కొంతమంది కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

ఇలవర సమస్యలను పరిష్కరిస్తాం

- స్వామి, సత్యలకు బ్రహ్మరథం

కొండపి, మే3: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని ఇలవర (నేతివారిపాలెం) గ్రామంలో ఎన్‌డీఏ కూటమి బలపరుస్తున్న టీడీపీ అభ్యర్థి, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యలకు గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి గ్రామంలోకి పూలతో, టపాసులతో, తప్పెట్లతో స్వాగతం పలికారు. ఎస్సీకాలనీలో జరిగిన సమావేశంలో కాలనీ సమస్యలను పరిష్కరిస్తామని వెయ్యి ఓట్లకు తగ్గకుండా మెజార్టీ తీసుకురావాలని దామచర్ల సత్య కోరారు. అనంతరం గ్రామంలో మహిళలు స్వామితో ముఖాముఖి మాట్లాడారు. తమ గ్రామం టీడీపీకి కంచుకోటఅని భారీ మెజార్టీ అందిస్తామని, గ్రామానికి తాగునీరు అందించాలని, చతుకుపాడు వైపు ఉన్న పొలాలకు వెళ్లే రోడ్డును గ్రావెల్ రోడ్డుగా మార్చాలని తుళ్లూరి వెంకయ్య, మహిళలు స్వామిని కోరారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు రెండు సమస్యలను పరిష్కరిస్తామని స్వామి హామీనిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు, నాయకులు గోనుగుంట పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వామి, సత్యలకు సమస్యలు వివరిస్తున్న మహిళలు



నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

పీవోలు, ఏపీవోలు, ఇతర సిబ్బంది వినియోగానికి అవకాశం

ఒంగోలు నియోజకవర్గానికి సంబంధించి

డీఆర్ఆర్ఎం స్కూలులో ఫెసిలిటేషన్ కేంద్రం

జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు

ఒంగోలు(కలెక్టరేట్), మే 3 : ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులకు శనివారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్‌కు వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ కార్యక్రమం జరగనుంది. అలా జిల్లా వ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులు 1774 మంది హోమ్ ఓటింగ్‌కు ఆప్షన్ ఇవ్వగా అందుకోసం ప్రత్యేక టీంలను ఏర్పాటుచేశారు. ఈ టీం బృందాలు వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఓట్లు వేయించుకోనున్నారు. కాగా పీవోలు, ఏపీవోలు, ఓపీవోలతో పాటు ఇతర ఉద్యోగులు సుమారు 20వేల మంది వరకు ఉన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు కూడా వారికి కేటాయించిన తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకొనే విధంగా ఏర్పాట్లు చేశారు. శనివారం పీవోలు/ఏపీవోలకు ఆది, సోమవారం ఓపీవోలకు, 7వ తేదీన పోలీసులకు కేటాయించారు. వారికి కేటాయించిన రోజుల్లో ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. ఒంగోలు నియోజకవర్గానికి సంబంధించి డీఆర్ఆర్ఎం హైస్కూలులో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఇతర జిల్లాల్లో పనిచేస్తూ ఇక్కడకొచ్చిన అధికారులకు ఒంగోలు కలెక్టరేట్‌లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటుహక్కు వారి స్వగ్రామంలో ఉండటంతో ప్రస్తుతం పనిచేస్తున్నది ఒంగోలు కావడంతోవారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇక్కడే వినియోగించుకొని ఆ జిల్లాలకు పంపనున్నారు.

ఇంటింటికీ మాగుంట

ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఆ కుటుంబ సభ్యులు

టీడీపీ కూటమి అభ్యర్థులు శ్రీనివాసులరెడ్డి, జనార్దన్‌లను గెలిపించాలని అభ్యర్థన




ఒంగోలు(కలెక్టరేట్), మే 3 : ఒంగోలు ఎంపీ టీడీపీ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కు మద్దతుగా మాగుంట కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఒంగోలులోని 14వ డివిజన్‌లో మాగుంట చెల్లెలు సుధ, మేనకోడలు ప్రణతిరెడ్డి, అడ్వకేట్ లతలు ఇళ్లిల్లూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 19వ డివిజన్ టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలతతో కలిసి మాగుంట మరదలు శశికల, సురేఖలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టోను ఇంటింటికీ పంపిణీ చేశారు. టీడీపీని గెలిపిస్తేనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి మాగుంట, దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఒంగోలులో ప్రచారం చేస్తున్న మాగుంట మరదలు శశికళ, దామచర్ల నాగసత్యలత



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాగుంట చెల్లెలు సుధ





ప్రచార చిత్రాలు



జిల్లాలోని మార్కాపురం, పొదిలి, గిద్దలూరు ప్రాంతాల్లో శుక్రవారం టీడీపీ అధ్యక్షుడు బాబు, జనసేనాని పవన్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా ఓ అభిమాని ఒంటికి పిన్నీస్‌లు గుచ్చుకుని వాటికి జెండాలు కట్టుకుని బాబుతో పర్యటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది.



జన కేతనం

మార్కాపురాన్ని కాపాడుకుందాం



పొదిలలో సభకు హాజరైన యువత, మహిళలు, టీడీపీ శ్రేణులు

బై.. బై.. రాంబాబు

ఎర్రచందనం స్మగ్లర్ అవసరమా

జగన్ ఒక విధ్వంసకారుడు

వైసీపీకి కాలం చెల్లింది : పొదిలిలో చంద్రబాబు

పొదిలి, మే 3 : మార్కాపురాన్ని పరిరక్షించుకోవాలంటే వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబుకు, ఎర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డికి బైబై చెప్పాలని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. పొదిలి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ తన పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశాడన్నారు. ఎదురు తిరిగిన నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారనిచెప్పారు. వైసీపీ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఎర్రచందనం దొంగలు, ఇసుకాసురులు రాష్ట్రాన్ని దోచుకుతింటారని విమర్శించారు. సొంత నియోజకవర్గంలో గెలవలేని నాయకులకు కుండమార్పిడి విధంగా పక్క నియోజకవర్గాలకు టికెట్ ఇచ్చి బదిలీ చేశారని ఎద్దేవా చేశారు. చెత్త ఎక్కడైనా చెత్తేకదా అని విమర్శించారు. 45 ఏళ్లగా ప్రజా సేవలో తరిస్తున్న మాగుంట కుటుంబాన్ని కాదని, ఎర్రచందనం స్మగర్లర్‌గా పేరొందిన



మాట్లాడుతున్న చంద్రబాబు, పక్కన కందుల, నూకసాని

చెవిరెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చారని చెప్పారు. అలాంటి స్మగ్లర్‌లు మనకవసరమా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 31 వేల మంది ఆడబిడ్డలు కనిపించకుండా పోయారని ఆరోపించారు. సీఎం ఒక విధ్వంసకారుడన్నారు. అతని అహంకారంతో సైకో చేష్టలతో మంచి చేసేవారిని కూడా అడ్డుకుంటున్నాడన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై 1500 కేసులు అక్రమంగా పెట్టించిన వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. విధ్వంసానికి పింఛన్ పంపిణీ కార్యక్రమే ఉదాహరణ అన్నారు. ఇంటింటికి తిరిగి పింఛన్‌లు పంపిణీ చేసేందుకు సచివాలయ ఉద్యోగులు పూర్తిస్థాయిలో ఉన్నా ఏదో, ఒక సాకు చూపి విపక్షాలపై అభాండాలు వేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. జగన్ సైకో చర్యలకు సీఎస్, కార్యదర్శి వంతపాడుతున్నారని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పింఛన్‌దారులకు ఏప్రిల్ నుంచి రూ.4 వేల గడప ముందుకే తెచ్చి ఇస్తామన్నారు. 2003లో పొదిలి ప్రాంతానికి వచ్చినప్పుడు వెలిగొండ ద్వారా తాగు, సాగునీరు అందించాలని కోరారని తెలిపారు. అప్పటి నుంచి వెలిగొండ పనులు వేగవంతం చేసి 2014 తరువాత 80 శాతం పనులను పూర్తి చేసినట్లు గుర్తుచేశారు. 2019లో టీడీపీని ఆదరించి ఉంటే వెలిగొండ జలా లు మీ ముంగిట ఉంచేవాడినని చెప్పారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్‌గా ప్రకటించానని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత దొనకొండ ఊసేలేదన్నారు. సమగ్ర భూహక్కు చట్టం పేరుతో మన ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులను మనమీదనే రుద్దేందుకు కుట్రచేస్తున్నారని చెప్పారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి నిరుద్యోగులను ఆదుకోనున్నట్లు తెలిపారు. చంద్రన్న బీమా, సహజ మరణానికి రూ5లక్షలు, ప్రమాదవశా త్తు మరణిస్తే రూ10 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరోగ్య బీమా, వైద్యానికి రూ20లక్షలు, 50 సంవత్సరాలకే పింఛన్, వడ్డీలేని రుణం, మాదిగలకు వర్గీకరణతో న్యాయం చేయనున్నట్లు చెప్పారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం మార్కాపురాన్ని అధికారంలోకి రాగానే ప్రత్యేక జిల్లా చేస్తామన్నారు.

పొదిలికి చంద్రబాబు వరాలు

చంద్రబాబు పొదిలికి వరాలు ప్రకటించారు. పొదిలి పెద్దచెరువుకు సాగర్ జలాల ద్వారా నీటిని అందించి ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. ముఖ్యంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పొదిలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య జటిలంగా ఉందని అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. 10వ వార్డులో షేక్ కాశీం మూడేళ్ల క్రితం పిడుగుపాటుతో మృతి చెందాడని టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఆదుకుంటామన్నారు.

పోటెత్తిన అభిమానం

చంద్రబాబు సభకు గ్రామాల నుంచి ప్రజలు పోటెత్తారు. కొనకనమిట్ల, మార్కాపురం, పొదిలి, తర్లుపాడు మండలాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పొదిలి ప్టణం పెద్దబస్టాండ్, చినబస్టాండ్ వరకు కార్యకర్తలతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని గుర్తుతెచ్చుకుని కూటమి అభ్యర్థులైన తనను, ఎంపీగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని కోరారు.

జిల్లాకు అదనంగా 2400 బ్యాలెట్ యూనిట్లు

రాజకీయ పార్టీల సమక్షంలో ఫస్ట్ లెవల్ చెకింగ్

ఒంగోలు(కలెక్టరేట్), మే 3 : జిల్లాలో ఈనెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌కు అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు బెంగళూరు నుంచి శుక్రవారం ఒంగోలుకు చేరాయి. స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోడౌన్‌లో ఆ బ్యాలెట్ యూనిట్లను భద్రపర్చారు. ఒంగోలు పార్లమెంట్‌తో పాటు ఒంగోలు అసెంబ్లీ, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాలకు రెండో బ్యాలెట్ యూనిట్ పెట్టాల్సి రావడంతో బెల్ కంపెనీ ద్వారా జిల్లాకు 2400 యూనిట్లు ప్రత్యేక వాహనంలో వచ్చాయి. ఆ యూనిట్లను గోడౌన్‌లో భద్రపర్చిన అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఆర్ శ్రీలత ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల సమక్షంలో ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించారు. ఒక్కొక్క బ్యాలెట్‌ను కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్‌లకు అనుసంధానం చేసి ప్రత్యేక పరికరం ద్వారా బ్యాలెట్ యూనిట్‌లో లోపాలు లేని వాటిని గుర్తించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల చేత ఓట్లు వేయించి ప్రతి బ్యాలెట్ యూనిట్‌కు సంబంధించి నెంబర్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు డీఎస్ క్రాంతికుమార్, రసూల్, బీ రాజశేఖర్, కాలేషా బేగ్, బెల్ కంపెనీ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఈవీఎంలను భద్రపరుస్తున్నఅధికారులు





ఉచిత వైద్య శిబిరంలో కంటిఆపరేషన్లు చేయించిన వారికి కళ్లజోళ్లు అందిస్తున్న డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

నియోజకవర్గంలో 23,273 మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు

అమరావతి ఆసుపత్రి ద్వారా నిరంతర సేవలు

కరోనా సమయంలో బాధితులకు అండ

ఊరూవాడా ఆయనకు ఇదే ప్రత్యేక బలం, బలగం



వైద్య సేవలే డాక్టర్ ఉగ్రకు శ్రీరామరక్ష

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

'అయ్యా.. వచ్చావా! మీ కోసం ఎదురుచూస్తున్నా. నా కంటిచూపు ఇచ్చిన దేవుడివి. ఇంక మాకేం వద్దు. నా ఓటు నీకే.' ఓ పండు ముదుసలి అన్న మాటలివి. 'అన్నా.. గుర్తుందా. కరోనా సమయంలో మా ఊరు నుంచి మీ ఆసుపత్రికి ఒక కరోనా రోగిని పంపిస్తే ముందు బెడ్ ఇచ్చి చికిత్స చేసి ఆపై వారి స్థోమతకు తగ్గట్టు ఇచ్చినంత తీసుకొని కాపాడావు. ఊరుఊరంతా ఇప్పటికీ అదే చెప్పుకుంటున్నారు'. మరో ఊరులో యువకులు అన్నమాటలు ఇవి.

కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి ఇలాంటి అనుభవాలు ఊరూరా ఎదురవుతున్నాయి. తరతమబేదాలకు అతీతంగా ముందుకు వచ్చి అలా ప్రజలు ఆయన్ను విజయోస్తూ అంటూ ఆశీర్వదిస్తున్నారు. అందుకు 15 ఏళ్లుగా డాక్టర్ ఉగ్ర పార్టీలు, పదవులకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న వైద్య సేవలే కారణంగా కనిపిస్తున్నాయి. హనుమంతునిపాడు మండలానికి చెందిన డాక్టర్ ఉగ్ర డాక్టర్ కోర్సు పూర్తి చేసిన అనంతరం మరో వైద్యురాలిని వివాహం చేసుకొని గుంటూరులో అప్పట్లోనే అమరావతి పేరుతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. కనిగిరి నియోజకవర్గంలో ఆయన ప్రత్యక్ష రాజకీయ ఆరంగ్రేటం చేసిన వెంటనే ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఉచిత వైద్య సేవలకు శ్రీకారం పలికారు. 2008లో ఆయన ప్రారంభించిన వైద్యసేవలు ఇప్పటికీ కొనసాగిస్తున్నారు.

విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు

డాక్టర్ ఉగ్ర 2008 నుంచి ఇప్పటి వరకు 61 ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. వీటిలో 48,892 మంది పరీక్షలు చేయించుకున్నారు. అందులో 23,273 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. మరో 19,868 మందికి ఉచితంగా కంటి అద్దాలు కూడా పంపిణీ చేశారు. అందుబాటులో ఉన్న డాక్టర్లను తీసుకొచ్చి పరీక్షలు చేయించడమే కాక కంటి ఆపరేషన్ అవసరమైన వారిని విడతలవారీగా ప్రత్యేక వాహనాల్లో గుంటూరు జిల్లా చిన్నకాకాని వద్ద ఉన్న శంకర కంటి వైద్యశాలకు తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి కనిగిరికి తీసుకొచ్చే వారు. వారికి అవసరమైన రవాణా సౌకర్యాలను ఆయన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. వృద్ధులైన కంటి సమస్యలు ఉన్న వారి పట్ల ఉగ్ర చూపిన నిబద్ధతను గుర్తించిన ప్రజలు తరతమభేదాలకు అతీతంగా ఆయన వైద్య శిబిరాలకు వచ్చి చికిత్సలు చేయించుకోవడం పరిపాటైంది. ఆయన్ను అందరూ కొనియాడుతున్నారు. అలాగే తాను ఎమ్మెల్యేగా ఉండగా మోకాలి చిప్పల మార్పిడికి ప్రభుత్వ నిధులు రాబట్టి కొన్ని వేల మందికి శస్త్ర చికిత్సలు చేయించారు.

కరోనా సమయంలో ఆపద్బాంధవుడిలా..

ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా సమయంలో కనిగిరి ప్రాంత వాసులకు గుంటూరులోని తన సొంత వైద్యశాల అమరావతి ఆసుపత్రి ద్వారా డాక్టర్ ఉగ్ర అందించిన సేవలు వెలకట్టలేనివి. జిల్లాలో ఏదైనా వైద్యశాలలో పడకలు లభించినా ఆక్సిజన్ అందని పరిస్థితి ఆ సమయంలో ఉంది. దీంతోపాటు చికిత్సకు భారీ వ్యయం చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఉగ్ర నేనున్నానంటూ అనేక మందిని ఆదుకున్నారు. అప్పట్లో ఆయన ద్వారా సహకారం పొందిన ప్రజలు ఒక్కొక్కరిగా ముందుకు వచ్చి మద్దతు పలుకుతున్నారు. కనిగిరిలో ఒక చిరుద్యోగి డాక్టర్ ఉగ్రను కలిసి 'క్లిష్ట సమయంలో నా సోదరుడిని వైద్యశాలలో చేర్చుకొని ప్రాణాలు కాపాడారు. మాకు స్థోమత లేదంటే ఫీజులో భారీ రాయితీ ఇచ్చారు. మా కుటుంబానికి ఆపద్బాంధవుడిలా నిలిచిన మీకు ఇప్పుడు మేము అండగా ఉంటాం' అని ఆయనకు మద్దతు తెలపడం కనిపించింది.

ఇతరత్రా రోగులకూ ప్రత్యేక చికిత్సలు

ఇతరత్రా వ్యాధులతో నియోజకవర్గం నుంచి వెళ్లే వారికి అమరావతి ఆసుపత్రిలో ప్రత్యేక చికిత్సలు చేస్తారు. ఎంత రద్దీగా ఉన్నా బెడ్లు కేటాయిస్తారు. ఫీజులో భారీ రాయితీ ఇస్తారు. గత 15 ఏళ్లలో నియోజకవర్గానికి చెందిన అనేకమంది పార్టీ రహితంగా చికిత్స పొందారు. వేరే పార్టీ నాయకులు కూడా ఫోన్ చేసి మావాడికి మంచి చికిత్స చేయించండి అనటమే కాక ఫీజులో రాయితీ ఇవ్వమని కోరడం నిత్యకృత్యం. ప్రస్తుత వైసీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీకి చెందిన కీలకనేత ఇలా తాను పంపిన రోగులకు చేయూత ఇవ్వమని డాక్టర్ ఉగ్రకు వారంలో రెండు, మూడు సార్లు ఫోన్లు చేశారంటే అతిశయోక్తి కాదు.



వైద్య రికార్డులను పరిశీలిస్తున్న ఉగ్ర

నాయీబ్రాహ్మణులు ఓటువేయాలి

ఎర్రగొండపాలెం : రాష్ట్రంలో నాయీబ్రాహ్మణులు టీడీపీకే ఓటు వేయాలని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దర్శిగుంట్ల ఆదినారాయణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నాయీ బ్రాహ్మణులను గుర్తించి అన్నివిధాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. .టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబరు 250 ద్వారా గ్రామ, మండల, జిల్లా పట్టణాలలో నాయిబ్రాహ్మణులకు ప్రత్యేక కాలనీలు ఇచ్చారన్నారు. 90 శాత రాయితీపై మన వృత్తిపరమైన పనిముట్లు మంజూరు చేశారన్నారు. వై.పాలెంలో నాయీ బ్రాహణులు ఎరిక్షన్‌బాబుకు మద్దతుగా నిలవాలన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P (Civil) No : 536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of the Candidate : **NARAYANA REDDY KANDULA**
H No 10-90-A JN Colony, Markkapuram,
Prakasam Dist. Andhra Pradesh

Name of Political Party : **Telugu Desam Party (TDP)**

Name of the Election : **Member Legislative Assembly**

Name of Constituency : **111- Markapur**

I, **Narayana Reddy Kandula,** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases

S.No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 52/2024 Markapur Rural PS	Pending	171 (F) IPC Unlawful Conducting of Meeting and Dinner with Villagers Defying Orders of Election Code on 23.3.2024 at 21:30 hrs at Vemulakota Village of Markapur Mandal.
2	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 109/2022 Markapur Town	Pending	151 Cr.P.C Unlawful assembly by doing cycle rally called by JAC markapur demanding separate district for markapur
3	Judicial First Class Magistrate Court, Podili	FIR No 91/2022 Tadivaripalle PS, Tarlapadu	Pending	341,143 r/w 149 IPC Formed Unlawful group causing public inconvenience on 15.09.2022 at about 12.30 hrs Navodaya School, Buddapalli village, Tarlupadu Mandal
4	Judicial First Class Magistrate Court, Podili	FIR No 59/2022 Konakanmitla PS	Pending	341,143 r/w 149 IPC Formed Unlawful group causing public inconvenience On 28.04.2022 at about 12.30 hrs the incident taken place at K.K. Mitla Bus Stand
5	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 24/2022 Markapur Rural PS	Pending	143,341,188 R/w 149 IPC Unlawful Assembly, Violation of covid rules, Dharna for Velugonda Expatriates at Rayavaram, Markapur Mandal on 9.2.2022 at 11:00hrs.
6	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 20/2022 Markapur Town PS	Pending	151 Cr.P.C- Unlawful assembly to go to Velagapudi and obstruct assembly proceedings on 20-1-2020 at 7:00 hrs at Markapur APSRTC bus stand
7	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 424/2021 Markapur Town PS	Pending	151 Cr.P.C Unlawful assembly, by Conducting state bandh on 20-10-2021 at APSTRC Bus stand Markapur
8	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 361/2021 Markapur Town PS	Pending	151 Cr.P.C Unlawful assembly for not settling pension issues on 28-8-2021 at MPDO office Markapur Town
9	Judicial First Class Magistrate Court, Podili	FIR No 274/2021 Podili PS	Pending	188, 271-IPC, 30-PA-1861 Case of disobedience, Violated quarantine rules on 9-9-2021 at at Ramulavari Temple, salakanuthala Village of Podili Mandal
10	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 38/2020 Markapur Town PS	Pending	151 Cr.P.C Unlawful assembly doing dharna for removal of eligible names from pension list on 12-2-2020 at 11:00 hrs near RDO office
11	IInd Additional Muncif, Magistrate Court, Ongole	FIR No 413/2009 Ongole 1 Town PS.	Pending	Under section 151 Cr.P.C Hunger strike at the statue of NTR at Addanki bus stand in Ongole for Samaikyandhra on 16-12-2009
12	Judicial First Class Magistrate Court, Podili	FIR No 45/2009 Podili PS	Pending	143,188,341,353 R/w 149 IPC Unlawful group, and inaugurated NTR statue without proper permission on 13-3-2009 at Pedda Bus stand center

వెలిగొండ ద్వారా సాగు, తాగు నీరు ఇస్తాం

- యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతాం
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్



మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

గిద్దలూరు, మే 3 : 'వైసీపీ నాయకుల లాగా దోచుకోవడం, దాచుకోవడం లాంటివి ఉండవు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే వెలిగొండను పూర్తి చేసి సాగు, తాగునీటిని అందిస్తాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచుతాం.' అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గిద్దలూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రైల్వేరోడ్డుపై శుక్రవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే జగన్ దాన్ని ప్రారంభించి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెలిగొండకు నీరు తెచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా వారు నష్టపోయారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ నిధులు పక్కదారి పట్టాయని విమర్శించారు. ఇసుక, మద్యం మీద వైసీపీ పెద్దలు కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. నాశిరకం, కల్తీ మద్యాన్ని ప్రభుత్వమే బహిరంగంగా అమ్మడం శోచనీయమన్నారు. ఆ మద్యాన్ని తాగిన వారి జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. మద్యం సేవించిన వారి పేగులు కాలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే కల్తీ మద్యం అమ్మే వారి కాళ్లు విరగ్గొట్టి మోకాళ్లపై నడిపిస్తామని హెచ్చరించారు.

ప్రజల ఆస్తులను కుదువపెట్టేందుకే ల్యాండ్ టైటిల్ యాక్ట్

ప్రజల ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకొని వాటిని కుదువపెట్టుకునేందుకే వైసీపీ ల్యాండ్ టైటిల్ చట్టం అమలులోకి తెచ్చిందని పవన్ విమర్శించారు. మన ఆస్తుల పేపర్లు వారి దగ్గర పెట్టుకుని జిరాక్స్ కాపీలు ఇవ్వడం విడ్డూరంగా ఉన్నదన్నారు. మన ఆస్తిని తాకట్టు పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వానికి ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.1200 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఆరోగ్య బీమాను అమలు చేసి రాష్ట్రంలో, దేశంలో ఎక్కడైనా వైద్యం చేయించుకొనే వెసులుబాటును కల్పిస్తామన్నారు. ఉద్యోగుల పించన్ స్కీమ్‌పై చర్చించి పరిష్కార మార్గం చూపుతామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని పవన్ హామీ ఇచ్చారు.

వైశ్యులకు అండగా ఉంటాం

వైశ్య సామాజికవర్గానికి, చిరు వ్యాపారాలకు వెన్నుదన్నుగా నిలుస్తామని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారి బలిదానమైన రోజును రాష్ట్ర ప్రభుత్వమే అధికారిక కార్యక్రమంలా నిర్వహిస్తుందన్నారు. ఒక్కసారి ఓటు వేసిన నేరానికి వైసీపీ రాష్ట్రాన్ని దోచుకుతింటోందని విమర్శించారు. ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేగా అశోక్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రసంగించారు. మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి, జనసేన పార్టీజిల్లా అధ్యక్షుడు రియాజ్, నియోజకవర్గ ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రంగసాయి పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులు ఎవరైనా ఓడించాలి

గిద్దలూరు టౌన్ : వైసీపీ అభ్యర్థి ఎవరైనా కావచ్చు మన భవిష్యత్తును వారు నాశనం చేస్తారు. కాబట్టి చిత్తుచిత్తుగా వారిని ఓడించాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. బేస్తవారపేట మండలంలో అభివృద్ధిని ప్రశ్నించిన జన సైనికుడు ఆత్మహత్య చేసుకునే విధంగా వ్యవహరించిన వైసీపీ ఎమ్మెల్యేను ఓడిస్తానని ఆనాడే చెప్పానన్నారు. అలాంటి ఎమ్మెల్యేను మీరు గెలిపించాలా..? అని ప్రశ్నించారు. అయితే ఆయన పక్క ప్రాంతానికి పారిపోయాడని, ఏది ఏమైనప్పటికీ వైసీపీ అభ్యర్థి ఎవరైనప్పటికీ చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు.

ఇసుక వేస్తే రాలనంత జనం

గిద్దలూరులో జరిగిన పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు ఇసుక వేస్తే రాలనంత మంది జనం హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ సాయంత్రం 4.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా దిగి 4.45 గంటలకు సభాస్థలికి చేరుకున్నారు. సుమారు గంటపాటు సభాస్థలిలో ఉన్నారు. అయితే శుక్రవారం 44 డిగ్రీల ఎండ కాచినప్పటికీ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు ఎండలో ఎదరు చూశారు. పవన్‌కళ్యాణ్ తన ప్రసంగంలో కూటమి మానిఫెస్టోను అమలు చేస్తామని పరిమితం కాకుండా, గిద్దలూరు అభివృద్ధి బాధ్యత తీసుకోవాలని ప్రత్యేకంగా మాగుంటను కోరడం, తన సహకారం ఉంటుందని అశోక్‌రెడ్డికి చెప్పడంతో స్థానిక ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. కృతజ్ఞత భావంతో ప్రజలు చేతులు పైకి పెట్టి నమస్కారం పెడుతూ కేరింతలు కొట్టారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరికలు



టీడీపీలో చేరిన గొబ్బురుకు చెందిన కార్యకర్తలు

ఎర్రగొండపాలెం, మే 3 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలో 72 కుటుంబాలు వారు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. వీరంతా మార్కాపురంలోని టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు నివాసం వద్ద ఆ పార్టీలో చేరారు. కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీలో చేరే ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామంలో వైసీపీ నుంచి 60 కుటుంబాలు, దోర్నాల మండలం బొమ్మలాపురంలో వైసీపీ నుంచి 12 కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ విధనాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ అన్నివర్గాల పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాస రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, నక్కా శ్రీను, గొబ్బూరు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : మండలంలోని రామసముద్రం గ్రామంలో వైసీపీని వీడి ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు, వార్డు సభ్యుడితో సహా 40 ఎస్సీ కుటుంబాలకు, ఐదు ఇతర కుటుంబాలు ఎరిక్షన్‌బాబు, డాక్టర్ మన్నే రవీంద్రల సమక్షంలో టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం.వలరాజు, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎం.అల్లూరి రెడ్డి, డి.చలమయ్య, వీ.ఆంజనేయులు, ఆళ్ల నాసర రెడ్డి, ఆదినారాయణరెడ్డి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుగా టీడీపీ నాయకులతో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు.



కొమరోలులో ఎన్నికల ప్రచారంలో ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు : ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి అయిన తనకు ఒక్క అవకాశం ఇస్తే ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని టీడీపీ కూటమి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు కోరారు. శుక్రవారం పుల్లలచెరువు మండలం కోమరోలు, రంగనపాలెం, కుందంపల్లి, నరవతాండలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలన్నా.., చంద్రబాబునాయుడు సీఎం కావాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టును వైసీపీ పూర్తి చేయకుండానే ఈ ప్రాంత రైతాంగను మోసం చేసిందని అన్నారు. వెలిగొండ తీగలేరు లపై మంత్రి సురేష్‌కు బూటకపు జీవో ఇచ్చి రూ.83 కోట్లు మంజూరు చేస్తామని మాట తప్పి ఇక్కడ నుంచి పారిపోయాడని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే వెలిగొండను పూర్తి చేసి ప్రతి గ్రామానికి తాగు సాగు నీరు అందిస్తామన్నారు. టీడీపీ సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని టీడీపీ అధికారంలో వున్నప్పుడు వేసిన రోడ్లు మినహా ఎక్కడ రోడ్లు వేయలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు మన్నెరవీంద్ర, టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, టీడీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, శనగా నారాయణరెడ్డి, వేగినాటి శ్రీనువాస్,సర్పంచి కోల్లిపాటి శ్రీనివాస్, భైపునేని చిన్న వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు మెరుగుపరచండి

- మాగుంటకు పవన్‌కల్యాణ్ సూచన

గిద్దలూరు టౌన్, మే 3 : గిద్దలూరుతోపాటు ప్రకాశం జిల్లాలో ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని ఉద్దేశించి జనసేన అధినేత పవన్‌కల్యాన్ కోరారు. శుక్రవారం సాయంత్రం గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ రీత్యా తన తండ్రితోపాటు తాను ఒంగోలు, కనిగిరి, నెల్లూరు, తదితర ప్రాంతాలలో నివసించినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలను తాను స్వయంగా చూశానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు లేకపోవడం వలన యువతకు ఉపాధి కరువైందన్నారు. తాగునీరు లేకపోవడం వలన వ్యవసాయ కూలీలు ఇతర జిల్లాలకు వలసలు వెలుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాను నెల్లూరులో ఉన్నపుడు మాగుంట కుటుంబం ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా వందల మంది ఉపాధి పొందిన విషయాన్ని స్వయంగా చూశానని పేర్కొన్నారు. అలాగే గిద్దలూరులో, ప్రకాశం జిల్లాలోని ఇతర ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపాలని మాగుంటను ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ కోరారు. అవసరమైతే ఇద్దరం కలిసి ప్రధానమంత్రి వద్దకు వెళ్లి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుందామని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీటి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. తద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వలసలు తగ్గుతాయన్నారు. గిద్దలూరు నియోజకవర్గాన్ని టూరిస్టు హబ్‌గా మార్చే విషయంలో చొరవ చూపాలని మాగుంట, అశోక్‌రెడ్డిలను పవన్‌కళ్యాణ్ కోరారు. వందల ఎకరాల్లో ఉన్న కంభం చెరువును పర్యాటక కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిద్దలూరు నియోజకవర్గం చుట్టూ వేల ఎకరాల్లో నల్లమల అటవీ ప్రాంతం ఉన్న దృష్ట్యా అటవీ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చొరవ చూపాలని పేర్కొన్నారు.

దోర్నాలలో ఉచిత వైద్య శిబిరం

పెద్ద దోర్నాల, మే 3: దోర్నాలలోని ఎంఈవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ముతూట్ ఎం జార్జిఫౌండేషన్ స్నేహ సంచారని పథకంలో భాగంగా హ్యాండ్స్ కంపాషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో వైద్యాధికారి కందుల శ్రీనివాసరెడ్డి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా రేణుకాదేవి మాట్లాడుతూ శనివారం మండలంలోని గంటవానిపల్లె గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్లు రేణుకాదేవి, పీ తిరుమలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

గిద్దలూరు టౌన్, మే 3 : మండలంలోని దిగువమెట్ట ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని టీడీపీ, బీజేపీ నాయకులు అటవీ శాఖకు చెందిన ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహరావును కలిసి విజ్ఞప్తి చేశారు. అటవీ ప్రాంతం నుంచి వస్తున్న నీటిని గ్రామస్థులు తాగునీటి కోసం ఎన్నో ఏళ్లుగా వినియోగించుకుంటున్నారన్నారు. అయితే ఇటీవల నీటిని నిలిపివేయడంతో తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. నీటిని వదిలి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తుముల జగన్నాథరెడ్డి, బీజేపీ నాయకులు భవనాశి రామాంజనేయులు, ఉదయ్‌శంకర్, గుమ్మారాముడు, రాచర్ల కాసులు తదితరులు పాల్గొన్నారు.

ఖర్చుల వివరాలు సమర్పించాలి

గిద్దలూరు, మే 3 : గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తమ రోజు వారి ఖర్చుల వివరాలను అందించాలని రిటర్నింగ్ అధికారి టి.నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత ఈ నెల 5న, రెండవ విడత 8న, మూడవ విడత 11న అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి రికార్డులను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఆయా తేదీలలో ఉదయం 10గంటల నుండి తనిఖీ ప్రారంభమవుతుందన్నారు. రోజు వారి ఖర్చుల నమోదు రిజిస్టర్లను, బ్యాంక్ పాస్ పుస్తకాలను, ఓచర్లను తనిఖీ నిమిత్తం సమర్పించాలన్నారు. లేనియెడల చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా ఎన్నికల ప్రచార నిమిత్తం వాహనాలకు జారీ చేసిన అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

B. Details about cases of Conviction for Criminal Offences

	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Additional Judicial First-Class Magistrate Court, Markapur 11.09.2021	Breach of section 144, Protesting re open Anna Canteens and compensate poor families on 15-4-2020 at Jawahar Nagar Colony, Markapur	Convicted fine with Rs.100/- per each accused u/s 252 CrPC by AJFCM Court Markapuram on 11-9-2021
2	Additional Judicial First-Class Magistrate Court, Markapur 23.6.2023	Unlawful Assembly by doing dharna, on 20-11-2021 at 11:30 hrs at Bus stand centerMarkapur	Convicted fine with Rs.500/- per each by AJFCM Court Markapuram on 23-6-2023

Sd/- NARAYANA REDDY KANDULA

111 - MARKAPUR ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH

కనిగిరి సమస్యలంటే జగన్‌కు అంత చులకనా!

» టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, మే 3: కనిగిరి సమస్యలపై జగన్‌కు అంత చులకన పనికిరాదని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ కనిగిరిలోని డయాలసిస్ సెంటర్‌కు అత్యాధునిక వసతులు, వైద్యసిబ్బంది ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ సమస్యలు కన్పించలేదా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీని తన ఐదేళ్ళ పాలనలో ఎందుకు నెరవేర్చలేకపోయారని ఉగ్ర ప్రశ్నించారు. పదేపదే వలంటీర్లు, పింఛన్ గురించి ప్రస్తావనే తప్పా కనిగిరి అభివృద్ధిపై ఏ ఒక్క హామీ ఇవ్వలేదన్నారు. కనీసం కనిగిరి పేరు ఉచ్చరించటానికే జగన్‌కు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. 2014కు ముందు రూ.200 ఉన్న పింఛన్‌ను ఒకేసారి పదింతలు పెంచి రూ2వేలు చేసింది చంద్రబాబేనని అన్నారు. జగన్ ఐదేళ్ళ పాలనలో ఏడాదికి రూ.250 చొప్పున పెంచి ఐదో ఏటా రూ.3 వేలు చేశారన్నారు. ఇదే పింఛన్ గురించి, టీడీపీ మేనిఫెస్టో గురించి మాట్లాడారన్నారు. అలా మాట్లాడిన జగన్‌కు చంద్రబాబు ఇచ్చిన పెన్షన్ హామీ గురించి మాట్లాకపోవటం వృద్ధుల పట్ల జగన్‌కు ఉన్న ప్రేమ ఎలాంటిదో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు.

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏప్రిల్, మే, జూన్ మాసాలకు నెలకు రూ.వెయ్యి చొప్పున పెంచి జూలై నుంచి నెలకు రూ.4 వేలుతో కలసి ఒకేసారి రూ7వేలు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి వృద్ధులకు అండగా ఉండబోతున్నారని ఉగ్ర పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.3 వేలు నుంచి ఒకేసారి రూ.6 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 50ఏళ్లు నిండిన బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ ఇచ్చేందుకు చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. కనిగిరి విద్యాభివృద్ధికి చంద్రబాబు ట్రిపుల్‌ఐటీ తీసుకువస్తే జగన్ గాలికొదిలేశారని మండిపడ్డారు. కనీసం కనిగిరి బహిరంగ సభలో కూడా ట్రిపుల్‌ఐటీ గురించి మాట్లాడకపోవటం చూస్తుంటే కనిగిరి ప్రాంతంపై జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు.

కనిగిరిలో కదిలిరా.. సభలో కనిగిరి ప్రాంతానికి చెందిన 2 లక్షల మంది జనవాహిని మధ్య కనిగిరి అభివృద్ధిపై చంద్రబాబు ఐదు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా కనిగిరి ప్రాంతానికి వచ్చిన యువనేత నారా లోకేష్ అజీస్‌పురం క్రాస్ రోడ్డు వద్ద నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు అవసరమైన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఏర్పాటు చేస్తామని షైలురాయి వేసి మరీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇదీ కనిగిరి ప్రాంత ప్రజలపై చంద్రబాబు, లోకేష్‌కు ఉన్న చిత్తశుద్ధి అని డాక్టర్ ఉగ్ర పేర్కొన్నారు. కనిగిరిలో వలసల నివారణకు తీసుకొచ్చిన నిమ్జ్, రైల్వేలైన్, సమ్మర్ స్టోరేజి గురించి ఒక్క మాట కూడా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడకపోవటం దుర్మార్గమన్నారు. సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, నారపరెడ్డి(యడవల్లి) శ్రీనివాసులురెడ్డి, వీవీఆర్ మనోహరరావు(చిరంజీవి), రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

» వైసీపీని వీడి టీడీపీలో చేరిన 90 కుటుంబాలు


ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన సర్పంచ్ చల్లా రత్తమ్మ, తదితరులు

పామూరు, మే 3: గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మండలంలోని పడమటకట్టకిందపల్లి సర్పంచ్ చల్లా రత్తమ్మతో సహా 62 కుటుంబాలు, బొట్లగూడూరు గ్రామంలో 28 కుటుంబాలు వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో టీడీపీలో చేరారు. గురువారం రాత్రి పడమటకిందపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర పాల్గొని వారిని సాదరంగా ఆహ్వానించారు. కనిగిరిలోని ఉగ్ర క్యాంపు కార్యాలయంలో మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన 28 కుటుంబాలు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జి.దశరథరామయ్య, ఎం.గంగరాజుయాదవ్, బి.జయరామిరెడ్డి, బొల్లా నరసింహారావు, షేక్ ఖాజారహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

పండుటాకులకు ఎంత కష్టం

» పింఛన్ కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు


బ్యాంకు వద్ద షామియానాలో సేద తీరుతున్న పింఛన్‌దారులు

పామూరు, మే 3: పింఛన్ నగదు తీసుకొనేందుకు పండుటాకులు పడరాని పాట్లు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మే నెల పింఛన్‌ను బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. దాంతో ఎర్రని ఎండలో పలుగ్రామాల నుంచి ఆటోల్లో పామూరుకు వస్తున్న వృద్ధుల బాధలు అన్నీఇన్నీకావు. కొందరి పింఛన్‌దారులకు క్రాప్ రుణాలు పెండింగ్‌లో ఉండటంతో బ్యాంకులు నిరాకరిస్తున్నాయి. క్రాప్ రుణాలు చెల్లిస్తేనే పింఛన్ నగదు ఇస్తామని చెప్పడంతో ఎంతో ఆశగా వచ్చిన వృద్ధులు ఉసూరుమంటూ చేసేది లేక వెనుదిరుగుతున్నారు. కొందరి బ్యాంకు అకౌంట్లు రన్నింగ్‌లో లేకపోవడంతో నగదు జమ కాలేదు. మరికొందరి బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింకు కాకపోవడంతో నగదు తీసుకొనే అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

గత నెలలో మాదిరి ఈ నెల కూడా గ్రామ సచివాలయాల ద్వారా పింఛన్లు ఇవ్వకుండా రాజకీయ లబ్ధికోసం జగన్ మాపై ఎందుకు కక్ష కట్టారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక యూనియన్ బ్యాంకు వారు పింఛన్ కోసం వచ్చినవారికి షామియానా అందులో సేద తీరుతున్నారు. ప్రతినెలా సక్రమంగా సాగు తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎన్నికల సమయంలో రాజకీయ లబ్ధికోసం మమ్ములను ఇబ్బందులకు గురిచేయడం జగన్‌కు తగదంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ పాలనలో కుదేలైన వ్యవసాయం

» టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి


మల్లెతోటల రైతులు, కూలీలతో మాట్లాడుతున్న టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మే 3: వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం కుదేలైందని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని చలివేంద్ర, అబ్బాయిపాలెం, నడింపల్లి, మారెడ్డిపల్లి, కొత్తూరు, వెంకటచలంపల్లి, తానంచింతల, పోతవరం, దేవవరం, శేషంవారిపాలెం, తిమ్మాయిపాలెం, కట్టుబడివారిపాలెం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. మార్గమధ్యంలో పూలతోటను గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. సాగునీరు లేక పూలతోటలు ఎండిపోతున్నాయని వెంకటచలంపల్లి, కొత్తూరు రైతులు తెలిపారు. బోర్లు ఉన్నప్పటికీ కరెంట్ సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వర్షాభావంతో బోర్లు కూడా అడుగంటాయని, మల్లెతోటలు వాడుముఖం పట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేస్తుందన్నారు. గిట్టుబాటు ధరలేక పంటలు సక్రమంగా పండక నష్టాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసురెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్య క్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పూసల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

దర్శి, మే 3: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నివర్గాల ప్రజలు విశ్వసిస్తున్నారని కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. స్థానిక పీజీఎస్ కల్యాణ మండపంలో గురువారం మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య ఆధ్వర్యంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పూసల చిన్నయ్య, ఉపసర్పంచ్ గోపిశెట్టి బలరామమ్మ, మాజీ ఎంపీటీసీ గోపిశెట్టి ఏడుకొండలు, పోతవరంకు చెందిన మరో 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే, దర్శి పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు అంగం రవి, సంగు శ్రీనివాస్, సంగు హనుమంతు తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. దర్శి మండలం బసిరెడ్డిపల్లికి చెందిన వైసీపీ కార్యకర్తలు చింతలపూడి నాగిరెడ్డి, ఉడుముల సుబ్బారెడ్డి, రమణారెడ్డి, ఉప్పు అంజయ్య తదితరులు, బండివెలిగండ్ల వైసీపీ నాయకుడు యాదాల వెంకటేశ్వర్లు అనుచరులతో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన పట్ల ప్రజలు విసుగుచెందిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, కర్నా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన 50 కుటుంబాలు


డాక్టర్ లలిత్‌సాగర్, పాపారావు సమక్షంలో టీడీపీలో చేరిన దర్శి, పోతవరానికి చెందిన వైసీపీ నాయకులు

ముండ్లమూరు, మే 3 : మండలంలోని వేంపాడుకు చెందిన వైసీపీ సీనియర్ నేత సోమేపల్లి సుబ్బారావు తన వర్గానికి చెందిన 15 కుటుంబాలతో శుక్రవారం వేంపాడులో కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత సాగర్ సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే, నాయుడుపాలెంలో గూడా అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఐదు కుటుంబాలు, ముండ్లమూరులో బొల్లేపల్లి ఆదినారాయణ, తాతపూడి కోటేశ్వరరావు, మరో మూడు కుటుంబాలు, వేముల గ్రామానికి చెందిన 25 బీసీ కుటుంబాలు లలిత సాగర్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో వేముల సర్పంచ్ సుబ్బారెడ్డి, మేదరమెట్ల వెంకటరావు, బేతపూడి బ్రహ్మేశ్వరరావు, రామారావు, దామా ఏడుకొండలు, సూరపరెడ్డి ఏడుకొండలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూతురు కోసం తల్లి ప్రచారం

ముండ్లమూరు, మే 3: కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని ఆకాంక్షిస్తూ శుక్రవారం సాయంత్రం ముండ్లమూరులో ఆమె తల్లి పద్మావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన బిడ్డను ఆశీర్వదించాలని ప్రతి ఇంటికి వెళ్ళి కోరారు. తన మామ స్వర్గీయ హనుమంతరావు, తన భర్త స్వర్గీయ నరసయ్య, తన మరిది రవికుమార్‌లు ముండ్లమూరు మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. వారిని ఆదరించినట్లుగానే తన బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. ఆమె వెంట టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు మేదరమెట్ల వెంకటరావు, బేతపూడి బ్రహ్మేశ్వరరావు, గుంటుపల్లి రంగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన లక్కవరం గ్రామ వైసీపీ కుటుంబాలు

తాళ్లూరు, మే 3: మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన వైసీపీలో కీలకంగా ఉండే ఐదు కుటుంబాలు శుక్రవారం టీడీపీ తీర్థంపుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన కర్నా వెంకటేశ్వర్లు, కర్నా యోగిమలయ్య, కర్నా బాలకృష్ణ, శేషం శ్రీను, దండే సుబ్బరాయుడుకు చెందిన ఐదు కుటుంబాలు దర్శిలో లలిత్ కుమార్, నారపుశెట్టి పాపారావు సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొద్దు హనుమారెడ్డి, తూము లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

తాళ్లూరు, మే 3: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పేర్కొన్నారు. తాళ్లూరు గ్రామంలో టీడీపీ నాయకుల ఐవీ రమణారెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డిల నేతృత్వంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైసీపీ మాటలు నమ్మి మోసపోవద్దని, నవ్యాంధ్ర సృష్టికర్త చంద్రబాబుకు అండగా నిలిచి టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. కార్యక్రమంలో కోట నాగిరెడ్డి, ఐ.కృష్ణారెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వలసల హోరు

» పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన అశోక్‌రెడ్డి, రాఘువరెడ్డి


టీడీపీలో చేరిన చత్రెడ్డిపల్లె గ్రామస్థులతో ముత్తుముల, మాగుంట

గిద్దలూరు టౌన్, మే 3: ఎన్నికలు సమీపించే కొద్ది రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. రోజురోజుకు వైసీపీని వీడి వందలాది కుటుంబాలు టీడీపీలో చేరుతున్నాయి. వలసల జోరుతో టీడీపీలో జోష్ పెరుగుతోంది. తాజాగా శుక్రవారం నియోజకవర్గం నుంచి 110 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన చత్రెడ్డిపల్లె గ్రామంలోని మాజీ కౌన్సిలర్ ఇప్పాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దండారి నడిపిసోమయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పోలెబోయిన గురువయ్య, కసినేబోయిన వెంకటస్వామి, కాకర్ల కాశయ్య, అల్లం తిరుపతయ్య, ఇప్పాల పోలయ్య ఇప్పాల పెద్దకాశయ్య, దండారి వెంకటసుబ్బయ్య, సయ్యద్ నాయబ్, సయ్యద్ ఖాశీం షరీఫ్, వెంకటరంగం, పోతుగంటి పెద్దనరసింహులు, పెద్దఓబులేసు, పసుపుల పెద్దరమణయ్య, కే.శ్రీరాములు, షేక్ పెద్దఖాశీం, షరీఫ్, డి.పెద్ద గురువయ్య, దద్దనాల ఆంజనేయులు చేరారు. కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కుప్పా రంగనాయకులు, కౌన్సిలర్ గడ్డం భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. జెపిచెరువుకు చెందిన 10 బీసీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. గ్రామానికి చెందిన పామూరి సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, శ్రీనివాసులు, శేషులు, చిన్నపుల్లయ్య, సాదం పెద్దరంగస్వామి, పామూరి వెంకటప్రసాద్, కిరణ్, శ్రీకాంత్, ప్రసాద్ పార్టీలో చేరారు. టీడీపీ మండల అధ్యక్షులు కటికె యోగానంద్, నాయకులు జీవనేశ్వర్‌రెడ్డి ఉన్నారు. కంభం పట్టణానికి చెందిన 50 రజక కుటుంబాలు మాజీ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

హంస వాహనంపై చెన్నకేశవుడు

» ముగిసిన బ్రహ్మోత్సవాలు

మార్కాపురం వన్‌టౌన్, మే 3: మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చెన్నకేశవ పెరుమాళ్ శుక్రవారం రాత్రి హంసవాహనంపై ప్రజాపతి అలంకారంలో నాలుగు మాడవీధులలో విహరించారు. ఉభయ దాతలు పైడా దివాకరరావు, మార్కాపురం పట్టణ ఆర్య వైశ్య సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామికి పాంచరాత్రాగమ సిద్ధాంతనుసారం, ద్వాదశాహ్నికంగా 12 రోజుల పాటు 12 వాహనాలపై నగరోత్సవం నిర్వహించారని ఆలయ అర్చకులు తెలిపారు. పూర్ణాహుతి, ధ్వజారోహణ, గృహప్రవేశం, కంకణోద్వాసన, మూకబలి, మంగళహారతులు నిర్వహించారు. ఇంతటితో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాల అనంతరం స్వామి వారికి శనివారం నుంచి 4 రోజుల పాటు వసంతోత్సవాలు, అనంతరం 8వ తేదీ ఊంజల్ సేవ, 9వ తేదీ 16 రోజుల పండుగ నిర్వహిస్తారని ఈవో గొలమారి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ప్రజాపతి అలంకారంలో చెన్నకేశవుని దర్శించుకొని భక్తులు అడుగడుగునా పూజలు నిర్వహించారు. చెన్నకేశవ స్వామికి శనివారం రాత్రి వసంతోత్సవం నిర్వహిస్తారు.

చంద్రబాబు బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న నూకసాని బాలాజీ తదితరులు

దర్శి, మే 3: టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆయన దర్శికి వస్తారు. ఇందుకోసం దర్శి-పొదిలి రోడ్డులో హెలిప్యాడ్ సిద్ధం చేశారు. డాక్టర్ లలిత్‌సాగర్, నారపుశెట్టి పాపారావు, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కలవకొలను చంద్రశేఖర్, చిట్టే వెంకటేశ్వర్లు తదితరులు హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. దర్శి-పొదిలి రోడ్డులో డీఎస్పీ కార్యాలయం సమీపంలో వేదిక ఏర్పాటుచేస్తున్నారు. అక్కడ ప్రజల నుద్దేశించి చంద్రబాబు, మాగుంట శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తదితరులు ప్రసంగిస్తారు. బహిరంగ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రబాబు సభ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. ఎస్పీ గరుడ్ సుమిత్ ఏర్పాట్లను పరిశీలించారు.

ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన 75 కుటుంబాలు

పామూరు, మే 3: పట్టణంలోని ప్రజావైద్యశాల అధినేత డాక్టర్ కోటపాటి కార్తీక్ ఆధ్వర్యంలో 75 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. బొట్లగూడూరు గ్రామంలోని కోటపాటి ఫాంహౌస్‌లో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారందరి మెడలో ఉగ్ర కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కోటపాటి జనార్దనరావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీను, బొల్లా నరసింహారావు, కోట చినవెంకటేశ్వర్లు, యర్లగొళ్ల బాల, కొండబాబు పాల్గొన్నారు.

కనిగిరి ప్రజలకు తప్పని కరెంటు కష్టాలు

పీసీపల్లి, మే 3: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రాంతానికి వచ్చినా, అక్కడ ఆయన పర్యటన ముగిసేంతవరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన కనిగిరికి వచ్చారు. హెలికాప్టర్‌లో నుంచి దిగగానే సెయింట్ జోసెఫ్ పాఠశాల నుంచి పామూరు బస్టాండ్ పరిసర ప్రాంతాలు మొత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. 45డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుతో అల్లాడిపోతున్న కనిగిరి ప్రజలు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ఉక్కపోతతో అల్లాడిపోయారు.

జగన్ సభకు జనం నో!


జనం ఎక్కకపోవడంతో సాయంత్రం వరకు నిలిచిఉన్న ఆర్టీసీ బస్సు

పీసీపల్లి, మే 3: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం కనిగిరిలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సభకు జనాలను తరలించేందుకు పీసీపల్లి మండలానికి వైసీపీ నాయకులు ఆర్టీసీ బస్సులను పంపించారు. మార్కాపురం, గిద్దలూరు డిపోలకు చెందిన కొన్ని బస్సులు మండలంలోని పలు పంచాయతీలకు వచ్చాయి. లక్ష్మక్కపల్లి పంచాయతీకి కేటాయించిన బస్సులో ఎవరూ ఎక్కకపోవడంతో సా యంత్రం వరకు ఇర్లపాడు సెంటరులోనే నిలిపి ఉంచారు. పార్టీలో కష్ట పడినవారికి గుర్తింపు ఇవ్వకుండా ఒకరిద్దరు నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంతో అధికంగా ఉన్న మరో వర్గం కావాలనే ముఖ్యమంత్రి సభకు వెళ్లేందుకు నిరాకరించి బస్సు ఎక్కలేదని వైసీపీకే చెందిన కొంతమంది కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

పామూరు, మే 3: వైసీపీ పాలనలో అధోగతికి దిగజారిన రాష్ట్ర భవిష్యత్తు తిరిగి గాడిలో పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్‌బాబు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో పేట వీధి, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే, ఎర్రచేలు, సత్యనారాయణపురం, ఎన్జీవో కాలనీ ఏరియాలో జరిగిన ప్రచారంలో తెలుగు మహిళలు బొల్లా మహాలక్ష్మమ్మ, కె. సుభాషిణి, దేవరపు రమణమ్మ, షేక్ మున్నీ, పువ్వాడి నాగమణి, తదిత రులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & 6)rs Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Dr.MUKKU UGRA NARASIMHA REDDY, 9-1-16 Symala nagar Guntur.**

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ASSEMBLY 2024**

Name of Constituency : **113-Kanigiri**

I DR.Mukku Ugra Narasimha Reddy (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases :

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	CC.NO-424/2023 of judicial magistrate of 1 st class – kandukuru	255/2021	Pending	Sec-143,188,290,341 r/w149 IPC
2.	NOT APPICABLE	99/2020	Bind over vide MC NO: 59/2020 is pending	SEC – 107 Cr.P.C.
3.	NOT APPICABLE	21/2020	Closed	SEC- 151 Cr.P.C
4.	NOT APPICABLE	208/2014	Closed	SEC- 151 Cr.P.C

(B) Deta ils about cases of conviction for criminal offences

Sl no.	Name of Court & date(s) oforder(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NIL
2	NIL	NIL	NIL

Sd/- Dr. **MUKKU UGRA NARASIMHA REDDY**
MLA Contesting Candidate, 113-Kanigiri

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శనివారం 4 మే 2024










కొత్తదారుల్లో.. కోట్లు!

- చెక్‌పోస్టులు దాటకుండానే సిద్ధం
- చాలా వరకు ముందే మేల్కొన్న సర్దేశారు
- అధికార పార్టీకి ఇసుక డబ్బు కల్పతరువే
- వైసీపీ అభ్యర్థులకు సూక్ష్మ రుణ సంస్థల సహకారం

ఎన్నికలంటే ప్రచారం.. పోలింగ్‌కే పరిమితం కావడంలేదు. ఓట్ల పండుగ.. రూ.కోట్లు ఖర్చయ్యే కార్యక్రమంగా మారింది. డబ్బు కట్టలు తెగాల్సి వస్తోంది. ఎన్నికల సంఘం డబ్బు తరలింపును కట్టడి చేసేందుకు చేస్తోన్న యత్నాలు రాజకీయ నాయకుల జిమ్మిక్కులతో ఎక్కడికక్కడ విఫలమవుతున్నాయి. ప్రచార ఖర్చులు ఒకెత్తు అయితే పోలింగ్‌కు ముందు ఓటర్లకు డబ్బు పంపిణీ ఓ పెద్ద ప్రహసనం. ఈ క్రమంలో గతానుభవాలను దృష్టిలో ఉంచుకున్న అభ్యర్థులు రూ.కోట్లు తరలించేందుకు, సమీకరించేందుకు కొత్తదారులతో సిద్ధమయ్యారు. అధికార పార్టీ అభ్యర్థులు ఇప్పటికే డబ్బు విషయంలో సిద్ధమ య్యారని సమాచారం. డబ్బుకు లోటులేకుండా సమకూర్చుకుని జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. వైసీపీ అభ్యర్థులకు ఇసుక డబ్బు కల్పతరువుగా మారింది. పైగా ఎక్కడికక్కడ గ్రామాల్లో పాతుకుపోయిన సూక్ష్మ రుణ సంస్థల సహకారం కూడా వారికి ఉంది. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కడా కూడా పెద్ద మొత్తంలో నగదు పట్టుబడలేదంటే అభ్యర్థులు ఏ స్థాయిలో జాగ్రత్తగా ఉన్నారో తెలుస్తోంది.

తెనాలి, మే 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చుకోసం అవసరమైన డబ్బు సమకూర్చుకోవడానికి కొత్తదారులు వెతుకుతున్నారు. అధికార వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యేలే పోటీలో ఉండగా వారు వెతుక్కోవాల్సిన పనిలేకుండా ముందుగానే అంతా సిద్ధం చేసుకున్నారనేది సమాచారం. ఎన్నికలకు అవసరమైన డబ్బు సంపాదించుకునే అవకాశం కల్పిస్తే, ఒక ఎన్నిక కోసం కాకుండా ఏకంగా పది ఎన్నికలకు సరిపడా డబ్బు వెనకేశారనేది పలుమార్లు ప్రతిపక్ష పార్టీలు చేస్తూ వచ్చిన ఆరోపణే. ఈ రోజుల్లో ఎన్నికలంటే డబ్బు, అభ్యర్థుల ప్రచారానికి జన సమీకరణ నుంచి, ఓటు కోసం ఎర వేసేవరకు అంతా డబ్బుతోనే ముడిపడిఉంది. పోలింగ్ నాటికి డబ్బు కట్టలు తెంచుకోవడానికి సిద్ధమవుతోంది. ఒక్కో అసెంబ్లీ అభ్యర్థి రూ.30 కోట్ల నుంచి, రూ.50 కోట్ల వరకు ఖర్చు చెయ్యాలనే లక్ష్యంతో ఉన్నారనేది బహిరంగ రహస్యమే. అటు ఎంపీ అభ్యర్థులూ వారి ఖర్చులు కాక, తన నియోజకవర్గ పరిధిలో ఉన్న అసెంబ్లీ అభ్యర్థులకూ రూ.10 నుంచి రూ.20 కోట్ల వరకు డబ్బు సర్దుబాటు చెయ్యాల్సి రావడంతో ఒక్కో అభ్యర్థికి రూ.50 నుంచి రూ.80 కోట్ల వరకు ఖర్చు తప్పని పరిస్థితి. కొందరికైతే రూ.100 కోట్లు దాటిపోతున్న పరిస్థితుల్లో ఖర్చంటే లెక్కచేయని వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా అధికార పార్టీ అభ్యర్థులు డబ్బు సమకూర్చుకోలేని పరిస్థితుల్లో సూక్ష్మ రుణ సంస్థల నుంచి డబ్బు సమకూర్చుకుంటున్నారని సమాచారం. ప్రతి గ్రామంలోనూ ఈ సంస్థలు వేళ్లానుకుపోయాయి. వారాలు, రోజువారీ వసూళ్ల వంటి సంస్థలు జనానికి సుపరిచితమే. అయితే వీరి దగ్గర భారీ మొత్తంలో ఎప్పుడూ డబ్బు నిల్వ ఉంటుంది కనుక ఈ నెల రోజులు ఎన్నికలకు అడ్డం వేసేందుకు ఇప్పటికే అంగీకరించారని తెలిసింది. ఇక గ్రామాల్లో ఎవరైనా అప్పు కావాలన్నా పెద్ద మొత్తాలు అప్పుగా ఇవ్వకుండా, చాలావరకు లేవని చెప్పేస్తున్నారు. ఎందుకని ఆరాతీస్తే డబ్బు పలానా అభ్యర్థికి సర్దాల్సి వచ్చినందువల్ల ఇవ్వలేకపోతున్నామని బహిరంగంగానే చెబుతున్నారని సమాచారం. ఇవికాక అధికార పార్టీకి చెందిన కొన్ని సంస్థలు, కంపెనీలు, పెద్ద కాంట్రాక్టర్ల నుంచి కూడా డబ్బు అందుతోందని సమాచారం.



ముందుగా మేల్కొన్న అభ్యర్థులు

గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల సందర్భంగా ఏ చెక్‌పోస్టులోనూ ఒక రాజకీయ నాయకుడివనో, పలానా అభ్యర్థికి సంబంధించిన డబ్బని భారీ మొత్తంలో నగదు దొరికిన సందర్భాలు తక్కువే. దీనిని బట్టి చూస్తే ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ముందుగానే మేల్కొన్నారనేది అర్థమవుతోంది. దీనికితోడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరనేది ముందుగానే ఒక నిర్ధారణకు వచ్చారు. అధికార వైసీపీ అయితే ఎన్నికల కోడ్ రాకముందే తమ అభ్యర్థులను నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా నియమిస్తూ, వారు ఎమ్మెల్యేగా గెలిస్తే లభించే అధికార లాంఛనాలన్నిటినీ కల్పించేసింది. ఇటు ప్రతిపక్షంలో ఉన్న కూటమి అభ్యర్థులు ఎవరనేది కూడా ఈసారి ముందుగానే తేలిపోవడంతో ఎవరికివారు డబ్బు సమకూర్చుకునే విషయంలో జాగ్రత్త పడ్డారు. అయితే కొన్ని స్థానాల్లో మాత్రమే చివరి నిమిషంలో మార్పులు జరిగినా, వాటిలోనూ డబ్బు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తపడ్డట్టున్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో పట్టుబడిన నగదు కేవలం రూ.50 వేల నుంచి రూ.లక్ష, రెండు లక్షల వరకు ఉండటం దీనికి నిదర్శనం. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో భారీ మొత్తాలు దొరికింది అంతంతమాత్రమే. గత ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థులకు ఏ ఆటంకం లేకుండా డబ్బు అందుబాటు కావడం, అనేక మార్గాల్లో తేలికగా చేరవేశారనే విమర్శలు వచ్చాయి. ఈసారి అధికార వైసీపీనే కాకుండా, ప్రతిపక్ష కూటమి అభ్యర్థులు కూడా గత అనుభవాలతో ముందుగానే జాగ్రత్తపడ్డట్లున్నారు. పోలింగ్‌కు కేవలం తొమ్మిది రోజులే గడువు ఉంటే, చివరి ఐదు రోజుల్లో ఓటుకు డబ్బు పంపిణీ ఊపందుకునే అవకాశం ఉంది. అయితే ఎవరూ హడావిడి పడటం, తొందరపడి దూర ప్రాంతాల నుంచి డబ్బు తరలిస్తున్న పరిస్థితులు కనిపించడంలేదు.





తెనాలి వద్ద తనిఖీలులో చేస్తున్న పోలీసులు (పాత చిత్రం)

ఇసుక మాటున కట్టలు

గతంలో పార్సిల్ లారీలు, అంబులెన్స్‌లను డబ్బు తరలింపునకు ఉపయోగించారు. ఇప్పుడు అధికార పార్టీ నేతలు ఇసుక లారీలను వాడుకుంటున్నారని తెలిసింది. ఈ లారీలకు బిల్లు ఉన్నా, లేకున్నా ఎక్కడా పోలీసులు ఆపకపోవటం, తనిఖీ కూడా నామమాత్రంగా చేస్తుండటంతో వారికి అడ్డులేకుండా పోతోంది. వీటిలో డబ్బు తరలిపోతున్నా పట్టించుకోవడంలేదని ఇటీవల జనసేన నేతల ఆరోపించారు. అయినా పోలీసులు అంతంతమాత్రంగానే చూసి వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన మొత్తాలను కూడా ఏరోజుకారోజు కొన్నిచోట్ల నేతలు ఆదేశించిన వారికి అందిస్తున్నారని చెబుతున్నారు. ఒక్కో రీచ్‌లో ఒక్క రోజులో జరుగుతున్న వ్యాపారమే అధికారికంగా రూ.20 లక్షలు అనధికారికంగా రూ.కోటిపైనే ఉంటుం డటంతో ఈ డబ్బు అభ్యర్థులకు ఇప్పుడు కల్పతరువుగా ఉపయోగపడుతోంది.

చెక్‌పోస్టు.. లేదు

జిల్లా, నియోజకవర్గ సరిహద్దులో పెద్దఎత్తున చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. నగదు, మద్యం, ఇతర తాయిలాలు తరలిపోకుండా పక్కాగా తనిఖీలు చేస్తున్నాం.. అని అటు ఎన్నికల అధికారులు, ఇటు పోలీసులు రోజూ ప్రకటిస్తున్నారు. సంచార బృందాలను కూడా సిద్ధం చేశామని అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. అయితే చాలా ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేసిన దగ్గర కూడా అంతంతమాత్రంగానే తనిఖీలు చేస్తున్నారని, పెద్దగా డబ్బులు పట్టుపడకపోవడమే ఇందుకు కారణమన్న ఆరోపణలున్నాయి. గతంలో ప్రతి ఎన్నికల సమయంలో తెనాలి-చిలుమూరు రోడ్డులో తెనాలి బయట తప్పనిసరిగా ఒక చెక్‌పోస్ట్ ఉండేది. కానీ ఈ మార్గంలో ఈ సారి ఒక్క చెక్ పోస్టు పెట్టలేదు. పోలీసులకు బుద్ధిపుట్టినప్పుడు సంచార బృందాలతో మాటువేస్తున్నారే కానీ, కచ్చితమైన తనిఖీలు లేవు. అటు కృష్ణా కుడి కరకట్టపైనా, నది దాటే గాలు మార్గాలు, అంతర్గత రోడ్లపై నిఘానే లేదు. పొరపాటున ఎవరైనా పలానా వాహనంలో డబ్బు రవాణా అవుతుందని సమాచారం ఇస్తే తప్ప పోలీసులకు దొరుకుతున్న పరిస్థితిలేదు. దీనిని బట్టి చూస్తే అధికార పార్టీ నేతల హవా నిఘాపైనా ఎంతవరకు పని చేస్తుందనేది అర్థమవుతుంది. వీటన్నిటీ చూస్తుంటే ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉందనే అనుమానాలు కలగక మానవు.

- ఉద్యోగులకు ప్రలోభాలు..
- ఓటుకు రూ.3 వేలు రేటు
- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయులు

ఆ ఓట్లకు.. ఎర

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నికల్లో ఆ ఓటుకు అత్యధిక ప్రాధాన్యం ఉంది. ఉద్యోగ వర్గాల ఓటర్ల తీర్పుపైనే ప్రభుత్వాలు ఏర్పడు తుంటాయి. ముందుగా పోస్టల్ బ్యాలట్‌లనే లెక్కిస్తారు. వీటి ట్రెండ్ ఆధారంగా ఏ ప్రభుత్వం ఏర్పడుతుందో అసలు ఓట్ల లెక్కింపు కంటే ముందుగానే అర్థమవుతుంది. ప్రతి ఎన్నికల్లో ఉద్యోగులు ఇచ్చే తీర్పు ఆధారంగా ప్రభుత్వాలు ఏర్పడటం చూశాం. ఈ సారి కూడా ఉద్యోగ వర్గాల ఓటుకు అత్యధిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఉద్యోగులను ప్రలోభపెట్టేందుకు వైసీపీ అభ్యర్థులు తెరలేపారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు 5, 6, 7 తేదీల్లో ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌లను జారీ చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 17,770 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయనున్నారు. ఇందుకోసం ఎన్నికల యంత్రాగం ఏర్పాట్లు చేసింది. పోస్టల్ బ్యాలెట్ ఓటును కవర్‌లో పెట్టి పోస్టులో గతంలో పంపేవారు. పేరు పోస్టల్ బ్యాలెట్ అయినా ఈ విధానంలో ఎన్నికల కమిషన్ మార్పు తీసుకొచ్చింది. ఉద్యోగుల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసింది. నేరుగా వారి కేటాయించిన తేదీల్లో ఆయా కేంద్రాల్లో ఓట్లు వేయనున్నారు.

కొందరిని ఏజెంట్లుగా..

ఉద్యోగుల ఓట్లకు డబ్బుతో ఎరవేసేందుకు వైసీపీ అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకున్నారు. ఉద్యోగుల్లోనే కొందరిని ఏజెంట్లుగా నియమించుకొని ఓట్ల కొనుగోలును చేపట్టారు. ఈ ప్రక్రియను విస్తృతంగా అమలు చేస్తున్నారు. ఓటుకు రూ.3 వేలు రేటు నిర్ణయించారు. భారీగా ఓట్లు కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ఆర్వో కార్యాలయాల నుంచి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగుల వివరాలను సేకరించారు. వారి చిరునామాల ఆధారంగా వారి ఇళ్లకు వెళ్లి బేరసారాలు చేస్తున్నారు. దీంతో తెలుగుదేశం అభ్యర్థులు కూడా అప్రమత్తమయ్యారు. కొన్నిచోట్ల ఉద్యోగుల ఓట్లు కొనుగోలు చేసేందుకు టీడీపీ కూడా కసరత్తు చేస్తోంది.

ఉపాధ్యాయుల నుంచి తీవ్ర వ్యతిరేకత

ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఇక్కట్లు పడ్డ ఉద్యోగులు వైసీపీ పట్ల కొంత ఆగ్రహంగా ఉన్నారు. ప్రధానంగా ఉపాధ్యాయ వర్గం నుంచి వైసీపీ అభ్యర్థులు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతల ద్వారా ఉపాధ్యాయుల ఓట్లు కొనుగోలు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసి కొడుతున్నట్లు తెలిసింది. తమ ఓటును వైసీపీకి అమ్ముకోబోమని కొందరు ఉపాధ్యాయులు ముఖం మీదనే చెబుతున్నారు. ఉపాధ్యాయ వర్గం నుంచి వ్యతి రేకత వ్యక్తమవుతుండటంతో మిగతా ఉద్యోగుల మద్దతు పొందేందుకు వైసీపీ అభ్యర్థులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో రెండు నుంచి మూడు వేల పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయి. గత ఎన్నికల్లో ఉద్యోగులు వైసీపీ అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేసిన విషయం తెలిసిందే. ఆ పరిస్థితులు తారు మారు అవుతుండటంతో సదరు అభ్యర్థులు నష్టపోనున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఉద్యోగులు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఉపా ధ్యాయ వర్గం నుంచి వస్తున్న వ్యతిరేకతతో వైసీపీ అభ్య ర్థులు కంగుతింటున్నారు. అవసర మైతే ఓటు రేటు పెంచి ఉద్యోగుల పోస్టల్ ఓట్లు పొందేందుకు సదరు అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఉద్యోగులు వేసే ఓటుపై అభ్యర్థుల భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పవచ్చు.

గడప గడపకు.. గొట్టిపాటి కుటుంబం

- భార్యాబిడ్డలు తోడుగా ఇంటింటా ప్రచారం
- మేనిఫెస్టో వివరిస్తూ.. భవిష్యత్‌పై భరోసా ఇస్తూ
- అన్ని వర్గాలతో అద్దంకి అభ్యర్థి రవికుమార్ మమేకం



టీడీపీ మేనిఫెస్టో గురించి వృద్ధుడికి వివరిస్తున్న గొట్టిపాటి సతీమణి ఝాన్సీ



ప్రచారంలో రవికుమార్ కుమారుడు హర్షవర్ధన్

బాపట్ల, మే 3 (ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలుగా విజయం సాధించి ఐదో సారి గొట్టిపాటి రవికుమార్ ఐదో సారి బరిలో నిలిచారు. ఐదో సారి కూడా అసెంబ్లీ గడప తొక్కాలని ప్రచార పర్వంలో మునిగితేలుతున్నారు. టీడీపీ జెండా ఎగురవేసేందుకు ఆయనకు తోడుగా కుటుంబం మొత్తం కదిలింది. గడప గడపను తడుతూ టీడీపీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రవికుమార్ ప్రచారంలో సతీమణి ఝాన్సీతో పాటు కుమారుడు హర్షవర్ధన్, సోదరుడి కుమారుడు బాబి తదితరులు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. నలుగురు నాలుగు వైపులా తిరుగుతూ ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి గడప సందర్శించిన రికార్డు నెలకొల్పారు. ప్రచారంలో భాగంగా అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారు. నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం నమోదు చేసిన రవికుమార్‌ను దాదాపు ప్రతి కుటుంబం తమ సొంతమనిషిగా అక్కున చేర్చుకుంటుంది.

వ్యక్తిగతంగా ప్రతి ఓటరును కలవడమే లక్ష్యం

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇబ్బందులు పడని వర్గమే లేదంటే అతిశయోక్తికాదు. దీంతో వ్యక్తిగతంగా ప్రతి ఓటరును కలిసి వారికి తామున్నామనే ధైర్యం కల్పించాలనే లక్ష్యంతోనే ప్రచారంలో ప్రణాళికలను రవికుమార్ రచించారు. ఈ ప్రచార యజ్ఞంలో రవికుమార్‌కు సతీమణితో పాటు కొడుకు, సోదరుడి కుమారుడు అండగా నిలవడం విశేషం

పార్టీలకతీతంగా పిలిస్తే పలుకుతాడనే పేరు..

నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఏ సమస్య ఉన్నా పిలిస్తే పలుకుతాడనే పేరు అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్‌కు ఉంది. అందుకు తగ్గట్టుగానే పేదల పక్షపాతిగా ఉంటూ రాజకీయ సమరంలో ఓటమెరుగని నేతగా కీర్తి గడించారు. ఆడంబరాలకు పోకుండా సామాన్య ప్రజలతో రవికుమార్ మమేకమయ్యే తీరే ఆయన వరుస విజయాలకు కారణంగా ఉంది. ఆయన వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అన్ని వర్గాల అభిమానాన్ని కుటుంబ సభ్యులు చూరగొంటున్నారు. మరోమారు భారీ మెజార్టీతో విజయం సాధించే దిశగా గొట్టిపాటి అడుగులేస్తున్నారు.



ప్రచారంలో భాగంగా దుకాణంలో టీ తాగుతూ గొట్టిపాటి రవికుమార్



వృద్ధురాలికి పథకాలు వివరిస్తున్న గొట్టిపాటి సోదరుడి కుమారుడు బాబి

సెట్ చేశాం.. ఇబ్బంది లేదు

- ప్లాట్ల కొనుగోలుదారులకు రియల్టర్ల అభయం
- కాల్వ పూడ్చిన ఘటనపై చర్యలకు అధికారుల వెనుకడుగు

చీరాల, మే 3: వెంచర్లలోకి దారి కోసం కొత్తపేట, రామాపురం మధ్య పంట కాల్వను కొందరు రియల్టర్లు పూడ్చేశారు. సాగునీటి పారుదలకు ఆటంకం కలిగించేలా పంటకాల్వను పూడ్చడంపై సంబంధిత అధికారుల మౌనంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆంధ్రజ్యోతిలో 'పంట కాల్వను పూడ్చేశారు' పేరుతో ప్రచురితమైన కథనంపై వెంచర్లలో ప్లాట్లు కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఏం ఇబ్బంది లేదు.. అంతా సెట్ చేసేశాం.. అందర్నీ సంతృప్తి పరుస్తున్నాం.. ఇబ్బంది లేదు. పోటీలో ఉన్న ముఖ్యులకు పార్టీ ఫండ్ ఇస్తున్నాం.. అని రియల్టర్లు అభయం ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాల్వను పూడ్చి తమ వెంచర్లో అంతర్భాగంగా మార్చుకుంటున్నారని, ఇది కొనసాగితే భవిష్యత్‌లో మరమ్మతులకు అవకాశం ఉండదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటకాలువకు సంబంధించి ఐడీసీ (ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అది తమ పరిధిలోనిదో కాదో పరిశీలించి చర్యలు చేపడతామన్న అధికారులు ఆ తర్వాత రైతు కమిటీ బాధ్యులని చెప్తున్నారు. బాధ్యత ఎవరిదైనా పంటకాల్వ పూడ్చటమనేది చట్టవిరుద్ధం. ఈ క్రమంలో అందుకు పాల్పడుతున్నవారిపై ముందస్తుగా ఫిర్యాదు చేసి తదుపరి చర్యలు చేపట్టాలి. ఐడీసీ ఎండీ కేసు పెట్టొద్దని చెప్పారని ఐడీసీలోని ఓ కీలక అధికారి వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.2

పాఠకుని పూర్తి పేరు : ....

దోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

ప్రకాశం ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. ఒంగోలు				
2. కొండపి				
3. కనిగిరి				
4. దర్శి				
5. మార్కాపురం				
6. గిద్దలూరు				
7. ఎర్రగొండపాలెం				
8. సంతనూతలపాడు				
9. అద్దంకి				
10. పర్చూరు				
11. చీరాల				
12. కందుకూరు				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

బ్రాంచి మేనేజర్, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెంబరు 206/2,3
చీరాల రోడ్డు, త్రోవగుంట, ఒంగోలు రూరల్(మండలం), ప్రకాశం జిల్లా -523262.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

- మేనిఫెస్టోతో అన్నివర్గాలకు ఆర్థిక భరోసా
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి
- వలపర్ల, తిమ్మరాజుపాలెంలో భారీగా చేరికలు

పర్చూరు, మే 3: ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీపేపీ ప్రజా కూటమి అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందించిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో తిమ్మరాజుపాలెం నుంచి 20 కుటుంబాలు, వలపర్ల నుంచి పది కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు రూ.1500 చొప్పున అందిస్తామన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తామని తెలిపారు. ప్రతి యువకునికి ఉద్యోగం కల్పించే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. మెగా డీఎస్సీపై తొలిసంతకం చేస్తామని అదే విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించడమే కూటమి లక్ష్యమన్నారు. నిరుద్యోగులకు ప్రతినెలా రూ.3వేల భృతి ఇస్తామన్నారు. తొలుత పేద వృద్ధుల కోసం ఎన్టీఆర్ పెన్షన్ అమలు చేస్తే చంద్రబాబు రూ.2వేలకు పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.4వేల పింఛన్ అందిస్తామన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.10లక్షల బీమా, బీసీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీపై రుణాలు టీడీపీ ఘనత అన్నారు. వేలాది మందికి విదేశీ విద్య అవకాశం కల్పించినది చంద్రబాబు అన్నారు. బీసీ యువతకు ఏపీ స్టడీ సర్కిల్, స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించిన ఘనత టీడీపీదేనన్నారు. జగన్‌రెడ్డి వచ్చాక బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు తగ్గించి, రాజ్యాంగబద్ధ పదవులకు దూరం చేసిందన్నారు.

కూటమి విస్తృత ప్రచారం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యరి ఏలూరి గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం పర్చూరులో ఒకటో వార్డు, రెండోవార్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు, యువకులు తరలి వచ్చి ఏలూరికి మద్దతుగా నిలిచి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజా కూటమి నాయకులు కొల్లా శివరాంప్రసాద్, కఠారి, సురేంద్రబాబు కోటగిరి ప్రసాద్, కొల్లా చౌదరి, కృష్ణంశెట్టి, జగదీష్, కూరపాటి జగన్, ఊటుకూరి నిర్మల, కొల్లా సుబ్బాయమ్మ, శివాలశెట్టి రమ, నార్ని మణి, బేత భూపతి, జనసైనికులు అచ్చికోలు సతీష్, కొసనా యశ్వంత్ పాల్గొన్నారు. అదేవిధంగా రెండో వార్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో కొండ్రగంటి శివనాగేశ్వరరావు, రంగిశెట్టి ఆంజనేయులు, తులసి అప్పారావు, రంగిశెట్టి రవికుమార్, సాంబయ్య, శ్రీరాం వెంకట సుబ్బారావు, రంగిశెట్టి రామాంజనేయులు పాల్గొన్నారు.


పర్చూరులో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి శ్రేణులు


వలపర్లలో వైసీపీని వీడి టీడీపీలోకి చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

టీడీపీలో భారీగా చేరికలు

మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో పార్టీలోకి చేరారు. వారిలో మురికి రాంబాబు, మురికి కిషోర్, బాబు, లాజర్, ఎలీషా, గంటినపల్లి సుబ్బారాయులు, జయరాజు, బురగ అంకమ్మరావు ఉన్నారు. పర్చూరు మండల పరిధిలోని తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన ఇంటూరి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, బాలనేని పోతురాజు, చింతలపాపారావు, మానం ఆంజనేయులు, మానం కృష్ణ, పుల్లూరి రాజేష్ సైకిలెక్కారు.

కలిసికట్టుగా పనిచేయండి

ఇంకొల్లు : ఎన్నికలలో అందరూ కలిసి కట్టుగా పని చేసి టీడీపీ గెలుపునకు కృషి చేయాలని టీడీపీ మూటకి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని గంగవరం వచ్చిన సందర్భంగా గ్రామ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఇటీవల వలేటి ఉపేంద్ర చనిపోగా కుటుంబసభ్యులను ఏలూరి పరామర్శించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, వీరగంధం ఆంజనేయులు, కరి వీరాంజనేయులు, బోడెంపూడి సుబ్బారావు, కెల్లంపల్లి వెంకటేశ్వర్లు, వలేటి బ్రహ్మయ్య, రమేష్, పవన్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కూటమి విస్తృత ప్రచారం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యరి ఏలూరి గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం పర్చూరులో ఒకటోవార్డు, రెండోవార్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు, యువకులు తరలి వచ్చి ఏలూరికి మద్దతుగా నిలిచి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజా కూటమి నాయకులు కొల్లా శివరాంప్రసాద్, కఠారి, సురేంద్రబాబు కోటగిరి ప్రసాద్, కొల్లా చౌదరి, కృష్ణంశెట్టి, జగదీష్, కూరపాటి జగన్, ఊటుకూరి నిర్మల, కొల్లా సుబ్బాయమ్మ, శివాలశెట్టి రమ, నార్ని మణి, బేత భూపతి, జనసైనికులు అచ్చికోలు సతీష్, కొసనా యశ్వంత్ పాల్గొన్నారు. అదేవిధంగా రెండో వార్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో కొండ్రగంటి శివనాగేశ్వరరావు, రంగిశెట్టి ఆంజనేయులు, తులసి అప్పారావు, రంగిశెట్టి రవికుమార్, సాంబయ్య, శ్రీరాం వెంకట సుబ్బారావు, రంగిశెట్టి రామాంజనేయులు పాల్గొన్నారు.

టీడీపీకి పెరుగుతున్న మద్దతు

- పార్టీలో చేరుతున్న అన్నివర్గాల ప్రజలు
- ఆహ్వానం పలుకుతున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

అద్దంకి, మే 3 : అద్దంకి పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ కూటమి కి అన్ని వర్గాల ప్రజల మద్దతు పెరుగుతుంది. ఈ క్రమంలోనే అద్దంకి పట్టణంలో అన్ని సామాజిక వర్గాల్లోని వైసీపీ నేతలతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు గొట్టిపాటి వెంట నడుస్తున్నారు. పలు వార్డులలో వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరించిన నేతలు టీడీపీలో చేరారు. దీంతో అత్యధిక శాతం వార్డుల్లో వైసీపీ నాయకత్వ సమస్య కూడా తలెత్తింది. గతంలో టీడీపీని వీడి వైసీపీలో చేరిన నేతలతో పాటు వైసీపీ వెంటే నడిచిన పలువురు నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వైసీపీ ఎస్సీ సెల్ నేతగా ప్రత్యేక గుర్తింపు ఉన్న పూనూరి నరేంద్ర, కాపు సామాజిక వర్గం నుంచి అద్దంకి మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ యేజెండ్ల నాగరాజు, మాజీ డైరెక్టర్ యేజెండ్ల ఆంజనేయులు, శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ నర్రావుల కొండలు, వైసీపీ బీసీ అధ్యయన కమిటీ మెంబర్ వినుకొండ వెంకటసుబ్బారావు, విశ్వబ్రహ్మణ సంఘం నేతలు అద్దంకి అజయ్‌బాబు లు ఇప్పటికే టీడీపీ కండువా కప్పుకున్నారు. యాదవ సంఘం అధ్యక్షుడు తాటిబోయిన వెంకటేశ్వర్లు టీడీపీలో చేరారు. మున్సిపల్ సమావేశంలో సమస్యలపై గళమెత్తే ఆర్యవైశ్య సామాజికవర్గానికి 13వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి టీడీపీ కండువా కప్పుకున్నారు. వైసీపీ నేతలుగా ఉన్న దామా హనుమంతరావు, ఆ కుల కోటేశ్వరరావు తదితరులు టీడీపీలో చేరారు. పలువురు ముస్లిం యువకులు షేక్ మున్నీ, సైదా, రహమాన్, మదార్ తదితరులు గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి టీడీపీలో చేరారు. టీడీపీకి మంచి పట్టు ఉన్న ఆర్య వైశ్య సామాజిక వర్గం నుంచి టీడీపీకి ఈ ఎన్నికలలో అనూహ్య మద్దతు లభిస్తోంది. నాయి బ్రాహ్మణ అద్దంకి పట్టణ అధ్యక్షుడు అద్దంకి హనుమంతరావ, అద్దంకి కొండలు లు టీడీపీ లో చేరారు. అద్దంకి పట్టణంలో టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు కుమారుడు హర్షవర్ధన్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో అన్ని వర్గాల ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. అద్దంకి పట్టణంలో ఆర్యవైశ్య సామాజిక వర్గంలో టీడీపీకి ఉన్న ఓటింగ్‌కు గొట్టిపాటి రవికుమార్‌తో స్వతహాగా ఉన్న ఓటర్లు తోడవడంతో టీడీపీకి ఎక్కువ ఓటింగ్ వచ్చే అవకాశం ఉందని టీడీపీ వర్గీయులు అంచనా వేస్తున్నారు. ఇలా అన్ని వర్గాల ఓటర్ల నుంచి టీడీపీకి మంచి స్పందన వస్తుండడంతో వచ్చే ఎన్నికలలో గతంలో కంటే భారీ మెజార్టీ వస్తుందని అంచనా వేస్తున్నారు. ఎన్నికల సమయానికి మరికొంత మంది కూడా టీడీపీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

టీడీపీలో చేరిన కొప్పెరపాడు ముస్లింలు


గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన కొప్పెరపాడు ముస్లింలు


12 వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

బల్లికురవ : మండలంలోని కొప్పెరపాడు ముస్లిం కాలనీకి చెందిన 15 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి రవికుమార్ పార్టీ కండువాలను వేసి వారికి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలో సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. పార్టీ అధికారంలోకి రాగానే అందరికీ అభివృద్ధి సంక్షేమ సకాలంలో అందేలా చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్లా, నాగినేని సాంబశివరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, ముసలయ్య, షేక్ మస్తాన్‌వలి, వరదయ్య, బలయ్య నాయక్, బుర్రి ప్రసాన్నాంజనేయులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో అన్నివర్గాలకు లబ్ధి

బల్లికురవ : టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) పేర్కొన్నారు. మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో శుక్రవారం అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొట్టిపాటికి మద్దతుగా కమల్ కిషోర్ ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల లోపు మహిళలందరికీ నెలకు రూ.1500, ఉచిత బస్సు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఏడాదికి రైతుకు రూ.20వేల పెట్టుబడి సాయం, బాలికల చదువుకు రూ.15వేలు అందజేస్తారన్నారు. పింఛన్‌ను రూ.4వేలకు పెంచారన్నారు. ఆనందకరమైన పాలన కోసం టీడీపీ కూటమికి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యేగా గొట్టిపాటికి, ఎంపీగా కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని బాబీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వేల్పుల దానయ్య, నాగయ్య, హరి, అబ్బారెడ్డి బాలకృష్ణ, లేమాటి హనుమంతురావు, సారెడ్డు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం : ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్

పంగులూరు : టీడీపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కూటమి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని ముప్పవరం ఎస్సీ కాలనీలో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి రాగానే వైసీపీ రద్దు చేసిన పథకాలను కొనసాగిస్తామన్నారు. 13వ తేదీన సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గొట్టిపాటిని, ఎంపీగా తనను గెలిపించాలని కృష్ణప్రసాద్ కోరారు. ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు వరపర్ల సుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని స్వామి, జగన్మోహనరావు, తెలగతోటి రాధాకృష్ణ, వెంకయ్యతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.


కారుమంచిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా కారుమంచి

ఉత్తర్వులు జారీ చేసిన అచ్చెన్నాయుడు

పర్చూరు, మే 3 : తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా పర్చూరు నియోజకవర్గానికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావును నియమిస్తూ ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి కారుమంచికి ఉత్తర్వులు అందాయి. టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం విజయవంతం చేయడంతోపాటు, పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ అభ్యున్నతికి కారుమంచి కృషి చేస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సుతో రాష్ట్ర పార్టీలో చోటుదక్కింది. తనకు సముచిత స్థానం కల్పించిన పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నకు, ఎమ్మెల్యే ఏలూరికి కారుమంచి కృతజ్ఞతలు తెలిపారు.

బాబు సీఎం అయితేనే యువతకు భవిత

టీడీపీ కూటమి అభ్యర్థి కొండయ్య

చీరాల, మే 3 : చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే యువతకు భవిష్యత్ అని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. మండల పరిధిలోని గవినివారిపాలెంకు చెందిన పలువురు శుక్రవారం టీడీపీ కార్యాలయంలో కొండయ్యకు కలసి మద్దతు తెలిపారు. కొండయ్య కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు కొండయ్య గెలుపునకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికల వేళ అనుసరించాల్సిన విధివిధానాలను కొండయ్య వారికి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పెర్ల సాంబశివరావు, మల్లవరపు పెద్ద అంకన్న, నక్కల సుబ్రమణ్యం, వాకా కృష్ణ, పాండు, ఇసాకు, శివాజీ, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలో 5,6,11 వార్డులలో జరిగిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలతో కలసి కొండయ్య పాల్గొన్నారు. మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొండయ్య


17వ వార్డులో ప్రచారం చేస్తున్న గౌరీఅమర్‌నాథ్

నాన్నకు ఓటేయండి

ఎన్నికల ప్రచారంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య కుమారుడు గౌరీఅమర్‌నాథ్, కుమార్తె శివనారాయణదేవి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని 17వ వార్డులో గౌరీఅమర్‌నాథ్, 15వ వార్డులో శివనారాయణదేవి సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలంతా ఏకం కావాలి కొండయ్యను గెలిపించాలి

పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఏకమై, కొండయ్యను గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 14వ తేదీ గుంటూరులో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో కూటమికి మద్దతు తెలపాలని సంఘం నిర్ణయించిందన్నారు. అందుకు అనుగుణంగా తాము కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని చెప్పారు. కొండయ్య మాట్లాడుతూ వైసీపీ నేతలు చీరాలకు కల్పించిన ప్రతికూల పరిస్థితులను వివరించారు. తాను అందిరివాడినన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా తన అడుగులు ఉంటాయని నియోజకవర్గ ప్రజలు గుర్తించి స్వాగతిస్తున్నారన్నారు. సమావేశంలో పలువురు బీసీ సంక్షేమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న శివనారాయణదేవి

గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్

మార్టూరు, మే 3 : ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. ద్రోణాదుల, కోలలపూడి, బొల్లాపల్లి గ్రామాలలో పోలీసులు మార్చ్‌ఫాస్ట్, పెట్రోలింగ్ పికెటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రధాన కూడలిలో మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి గ్రామస్థులతో మాట్లాడారు. ఎన్నికలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలన్నారు. గొడవలను ప్రోత్సహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిస్థితులపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. అందరూ సహకరిస్తే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్నారు.

నిరుపేద కుటుంబానికి టీడీపీ సాయం

బల్లికురవ, మే 3 : మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త మురికిపూడి ఆనందరావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే గ్రామ టీడీపీ నాయకులు పరుసు ప్రేమప్రసాద్‌బాబు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి తన వంతుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేద టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఆదుకుంటామని అయన వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

ఐవైఎస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

అద్దంకిటౌన్, మే 3 : వేసవి కాలం ప్రజలకు తమ వంతుగా మజ్జిగను పంపిణీ చేసి సేవ చేస్తోంది ఐవైఎస్ ఫౌండేషన్. అద్దంకిలోని దర్శి రోడ్డులో గత పది రోజులుగా ఫౌండేషన్ సభ్యులు వేసవిలో ప్రజల ఇబ్బంది పడుతున్నారని వారి దాహార్తిని తీర్చడానికి ప్రతి రోజు దాతల సహకారంతో 500 మందికి మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. వాహనదారులు అధికంగా తిరిగే ఈ దారిలో వాహనదారులు వాహనాలు ఆపి మరి వేసవికి మజ్జిగను తాగి వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఐ వైఎస్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ షేక్ ఖాసింవలి మాట్లాడుతూ గత పది రోజులుగా దాతల సహకారంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రోజు 500 మందికి మజ్జిగను పంపిణీ చేస్తున్నామన్నారు. దాతలు ముందుకు వస్తే మరింత మందికి మజ్జిగను పంపిణీ చేసేందుకు మా ఫౌండేషన్ సభ్యులందరం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఘర్షణలకు పాల్పడితే చర్యలు

బల్లికురవ, మే 3 : ఎన్నికలలో ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని సంతమాగులూరు సర్కిల్ సీఐ నరసింహారావు హెచ్చరించారు. మండలంలోని వేమవరం, ఉప్పుమాగులూరు, సోమవరప్పాడు, కొప్పెరపాలెం, కోటవారిపాలెం గ్రామాలలో శుక్రవారం కేంద్ర బలగాలతో ప్రత్యేక పోలీసు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలతో సీఐ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా పోలింగ్ రోజున ప్రశాంతంగా ఓట్లు వేసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనల మేరకు నడుచుకోకుండా అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అలానే ఓటర్లకు నగదు పంపిణీ, మద్యం పంపిణీ చేసినా చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో ప్రజల కదలికలపై నిఘా ఉంచామని ఎన్నికల ముగిసే వరకు ప్రతిరోజూ గ్రామాలలో పోలీసుల పర్యటన ఉంటుందని అయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి

ఇంకొల్లు, మే 3 : ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని సీఐ బత్తుల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంగవరంలో శుక్రవారం రాత్రి కేంద్రబలగాలతో కవాతు నిర్వహించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కవాతులో పోలీసు సిబ్బందితో పాటు కేంద్రబలగాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

పర్చూరు, మే 3: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లగొర్ల శివర శ్రీలక్ష్మీ జ్యోతి పర్చూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీని బలపరచాలంటూ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలసి ఆమె ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పోతిన సంతపత్ కుమార్, రామరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి వైరు చోరీ

మార్టూరు, మే 3 : మండలంలోని రాజుగారిపాలెం పొలాల్లో గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని రాగి వైరును దొంగిలించారు. కళ్లేపల్లి హనుమంతరాజుతో పాటు మరో ఇద్దరు రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి రాగి వైరును దొంగిలించారు. అంతే గాకుండా పగులగొట్టిన ట్రాన్స్‌ఫార్మర్ రేకులను అక్కడే వదిలి వేసి వెళ్లారు. గత నాలుగు రోజుల కిందట కూడా నాగరాజుపల్లిలో గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి వైరును ఎత్తుకు పోయారు. అయితే దొంగిలించిన వైరు కన్నా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేసుకోవడానికి మూడింతలు డబ్బులు ఖర్చు అవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న న్యాయాధికారి

వేసవిలో ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

చీరాలటౌన్, మే 3 : వేసవి ప్రభావం నుంచి ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి సుధ అన్నారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో చీరాల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని న్యాయాధికారి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినాలన్నారు. కక్షిదారులు అసౌకర్యం చెందకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి రెహానా, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి నిషాద్ నాజ్, న్యాయవాదులు రమేష్‌బాబు, ఉదయ్ భాస్కర్, రామ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

ఉత్సాహంగా కూటమి నాయకులు ప్రచారం

చినగంజాం, మే 3 : పలు గ్రామాల్లో టీడీపీ కూటమి నాయకులు ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. చినగంజాం, సోపిరాల, రాజుబంగారుపాలెం, సంతరావూరు తదితర గ్రామాల్లో టీడీపీ కూటమి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు ఏలూరి సాంబశివరావు, కృష్ణప్రసాద్‌లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు శుక్రవారం ప్రచారం చేశారు. నమూనా ఈవీఎం ప్యాడ్స్ ద్వారా ప్రతి ఓటర్‌కు గుర్తు చూపిస్తూ ఓట్లు అభ్యర్థించారు. సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. మహాలక్ష్మి కాలనీకి చెందిన మాజీ వార్డు మెంబరు కాకాని వాసంతి సీనియర్ టీడీపీ నాయకురాలు ఎం.పద్మావతి సమక్షంలో టీడీపీలో చేరారు. వాసంతికి టీడీపీ కండవా కప్పి పద్మావతి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.


సోపిరాల ప్రచారం చేస్తున్న కూటమి నాయకులు

కూటమి రాగానే ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు

ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

పంగులూరు, మే 3 : కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మే 13న జరిగే ఎన్నికలో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గొట్టిపాటి రవికుమార్‌ను, కృష్ణప్రసాద్‌న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని కొండమూరు గ్రామంలో శుక్రవారం రాత్రి సూపర్‌సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అనంతరం స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ఇంటంటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ పేద, సాధారణ, మధ్య తరగతి రైతుల భూములు కబ్జా చేసేందుకే జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తూ సంతకం చేస్తారన్నారు. భూములకు సంబంధించి ఇప్పటి వరకు కోర్టులకు ఉన్న అన్ని అధికారాలను తీసుకెళ్లి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్వో) చేతుల్లో పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు.


ప్రచారం నిర్వహిస్తున్న కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గొట్టిపాటి, కృష్ణప్రసాద్

వృద్ధులు..దివ్యాంగులపై కనికరం లేని జగన్

సచివాయాలు, రెవెన్యూ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛన్ పంపిణీ చేసే అవకాశం ఉన్నా రాజకీయ లబ్ధి కోసం జగన్‌రెడ్డి పన్నిన పన్నాగంలో వృద్ధులు, దివ్యాంగులు విలవిల్లాడుతున్నారని గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల, ఈ నెల వృద్ధులు, దివ్యాంగులపై జగన్‌రెడ్డి కనికరం చూపలేదన్నారు. ఈనెల మొత్తం 55 లక్షల మందికిగాను 48 లక్షల మందికి బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేశారన్నారు. పింఛన్‌లు పంపిణీ చేతగాని జగన్‌రెడ్డి దీనికి కారణం చంద్రబాబంటూ నిందలు వేస్తున్నారన్నారు. ప్రజలు నీ కుటిల బుద్ధిని గమనిస్తున్నారన్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వమని, ఏప్రిల్ నుంచి రూ.4 వేల పింఛన్ అందిస్తామని గొట్టిపాటి తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే దళితుల అభ్యున్నతి

డాక్టర్ చార్వాక

పర్చూరు, మే 3 : దళితుల అభివృద్ధి.. సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని ఎస్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చార్వాక అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో దళితుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా చార్వాక మాట్లాడుతూ గడిచిన వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగాయన్నారు. దళిత ఓట్లుతో అధికారం చేపట్టిన జగన్‌రెడ్డి దళితుల అభివృద్ధిని విస్మరించారని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దళితుల కోసం ఏర్పాటు చేసిన 27 పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దళిత డాక్టర్‌ను త్రీవంగా హింసించి ఆయన మరణానికి కారకులయ్యారన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో అనేక చోటుచేసుకున్నాయన్నారు. పర్చూరు అభివృద్ధి ప్రదాత ఏలూరి సాంబశివరావును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దళిత పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు జోగి ప్రసంగి, నాయకులు నలిగిల కిషోర్ బాబు, ఒడ్డిముక్కల అబ్రహం, ఖమ్మం మార్కు, కోరెశపాటి ఇజ్రాయేలు, ఎలీషాబాబు, కట్ట సుజన్ రావు, రామపూడి అనిల్, నూతలపాటి ఇజ్రాయేల్, జూపూడి మార్కు, బిల్లా ఇసాక్, కట్ట చిన్న వందనం, రేగుల గడ్డ సింప్రియ్య, డేటా జయరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ చార్వాక


ప్రచారం నిర్వహిస్తున్న శీలం

రాక్షస పాలనను అంతమొందించాలి

● ఎంపీ అభ్యర్థి జేడీ శీలం

బల్లికురవ, మే 3 : కేంద్రంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను అన్యాయం చేస్తున్న రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రజలు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని బాపట్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జేడీ శీలం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బల్లికురవ మండలంలోని కొమ్మినేనివారిపాలెం, అంబడిపూడి, బల్లికురవ, కొణిదెన గ్రామాలలో శీలం ప్రచారం నిర్వహించారు. బల్లికురవలో అయన చిరు దుకాణాల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఏపీ విభజన హామీలను బీజేపీ నెరవేర్చలేదన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలు అన్నివిధాలా మోసపోయారన్నారు. దీనికితోడు జగన్‌రెడ్డి మోదీకి తొత్తుగా మారారన్నారు. కేసుల నుంచి తప్పించుకోవడానికి రక్షణ కోసం మోదీ వద్ద మోకరిల్లారన్నారు. ఫలితంగా రాష్ట్రానికి రాజధాని లేకుండా తీరని అన్యాయం చేశారన్నారు. ప్రజలకు సుపరిపాలన అందాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలంతా విజ్ఞతతో అద్దంకి అభ్యర్థి అడుసుమల్లి కిషోర్‌కు, ఎంపీ అభ్యర్థిగా తనకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేంద్ర, సీపీఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మహిళలే మహారాణులు

● పర్చూరులో వారి ఓట్లే అధికం
● అభ్యర్థుల గెలుపోటములకు వారే కీలకం

పర్చూరు, మే 3 : పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభ్యర్థుల గెలుపు ఓటమికి మహిళా ఓటర్లే కీలకం. నియోజకవర్గంతోపాటు, ప్రతి మండలంలో మహిళా ఓటర్లే అధికంగా ఉండడం ఇందుకు నిదర్శనం. దీంతో అభ్యర్థుల భవితవ్యాన్ని వారే నిర్దేశించనున్నారు. మొత్తం 2,29,333 మంది ఓటర్లు కాగా అందులో పురుష ఓటర్లు 1,11,865, మహిళలు 1,17,462 మంది ఓటర్లు ఉన్నారు. వీరితోపాటు థర్డ్ జెండర్ 6 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 5,597 మంది ఎక్కువ. అభ్యర్థి గెలుపు ఓటమికి మహిళల ఓట్లే కీలకంగా మారాయి. మండలాలవారీగా చూస్తే మార్టూరు మండలం మొత్తం ఓటర్లు 58,662, ఇందులో పురుష ఓటర్లు 28,878, మహిళా ఓటర్లు 29,781, ఇతరులు 3, అలాగే యద్దనపూడి మండలం మొత్తం ఓటర్లు 21,525 అందులో పురుష ఓటర్లు 10,173, మహిళా ఓట్లు 11,351, ఇతరులు 1. అదేవిధంగా పర్చూరు మండలంలో మొత్తం 42,684 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 20,692, మహిళలు 21,992, కారంచేడు మండలం మొత్తం ఓటర్లు 32,518 అందులో పురుషులు 15,758, మహిళలు 16,760, ఇంకొల్లు మండలం మొత్తం ఓటర్లు 40,445 అందులో పురుషులు 19,712 కాగా, మహిళా ఓటర్లు 20,732, ఇతరులు ఒకటి, చిన్నగంజాం మండలం మొత్తం ఓటర్లు 33,499 కాగా అందులో పురుషులు 16,652, మహిళలు 16,846 కాగా ఇతరులు ఒక్కరూ మాత్రమే ఉన్నారు. నియోజకవర్గంలో ఉన్న మండలాలవారీగా చూసినా ప్రతి మండలంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. దీంతో అభ్యర్థులు మహిళా మణులను ప్రసన్నం చేసుకోవడానికి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఏదేమైనా ప్రర్చూరు అభ్యర్థి గెలుపులో మహిళలే మమహారాణులు అనడంలో సందేహం లేదు.


మద్యం దుకాణాన్ని పరిశీలిస్తున్న బాబ్జీరావు

మద్యం అక్రమ అమ్మకాలపై కేసులు

● ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు

అద్దంకి, మే 3 : ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని గుంటూరు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు అన్నారు. ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన మద్యం అమ్మకాలలో వివక్ష అనే కథనానికి అధికారులు స్పందించి శుక్రవారం అద్దంకి, మేదరమెట్లలో ప్రభుత్వ మద్యం దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత అక్రమంగా మద్యం అమ్మకాలకు సంబంధించి రూ.12,12,650 విలువైన 1669 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు బాబ్జీరావు తెలిపారు. నిబంధనలు ఉల్లంగించి మద్యం అమ్మకాలు చేయరాదని సిబ్బందికి సూచించారు. ఆయా షాపుల్లో రికార్డులు పరిశీలించారు. అక్రమ మద్యం అమ్మకాల సమాచారం, ఫిర్యాదుల స్వీకరణకు బాపట్లలో జిల్లా ఎక్సైజ్‌ఆఫీసర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదులు 08643 297837 నెంబరుకు చెప్పాలన్నారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణకుమారి, అద్దంకి ఎస్‌ఈబీ ఎస్సై సైమన్ పాల్గొన్నారు.

రూ.12లక్షల విలువైన మద్యం సీజ్

మేదరమెట్ల : ఎన్నికల సందర్భంగా అక్రమంగా నిల్వ చేసి రవాణా చేస్తున్న 1669 లీటర్ల 12.12 లక్షల రూపాయల విలువైన మద్యాన్ని సీజ్ చేశామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు తెలిపారు. శుక్రవారం మేదరమెట్లలోని ప్రభుత్వ మద్యం దుకాణాలల్లో అయన రికార్డులను పరిశీలించి స్టాక్‌ను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు 3 కేసులు పెట్టి నలుగురిని అరెస్టు చేశామన్నారు.

48 మద్యం బాటిళ్ల పట్టివేత

చినగంజాం : మండలంలోని పెదగంజాం గ్రామంలో 48 మద్యం బాటిళ్లను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ స్వాధీనం చేసుకున్నారు. మద్యం తీసుకెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. పెదగంజాం ప్రభుత్వ మద్యం షాపు నుంచి 48 క్వార్టర్ సీసాలను కొనుగోలు చేసి తీసుకెళ్తున్న కోమట్ల హనుమారెడ్డిని జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సీహెచ్ శ్యామ్‌సన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హనుమారెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

చినగంజాం, మే 3 : ఉపాధి హామీ పనికి వెళ్లి గుండెపోటుతో కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని మున్నంవారిపాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.పున్నాగులరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన అట్ల అంకిరెడ్డి(48) శుక్రవారం ఉదయం ఉపాధి హామీ పనులకు గ్రామస్థులతో కలిసి, గ్రామంలో జరుగుతున్న చెరువు పూడిక పనులకు వెళ్లారు. పూడిక పనులు చేస్తూ అంకిరెడ్డి స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే తోటి కూలీలు అతడిని వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి 108లో చీరాల ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. వైద్యుల సలహా మేంకకు ఒంగోలు తరలిస్తుండగా మార్గమధ్యంలో అంకిరెడ్డి మృతి చెందారు. ఏపీవో జి.లక్ష్మీదేవి, సిబ్బంది నివాళులర్పించారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

జిల్లా ప్రజలకు చంద్రబాబు, పవన్ భరోసా
పొదిలి, గిద్దలూరుల్లో ప్రభం'జనం'
జేజేల మధ్య కొనసాగిన ప్రసంగాలు
అభివృద్ధి అంశాలు,
ప్రజా సమస్యలు పట్టని జగన్
కనీసం ప్రస్తావన కూడా చేయని వైనం
కనిగిరిలో ఆయన సభకు
జనం ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు..

అండగా మేముంటాం..

జిల్లాలో పొదిలి, గిద్దలూరు జనంతో దద్దరిల్లాయి. అశేషంగా తరలిరావడమే కాకుండా టీడీపీ, జనసేన అధినేతల ప్రసంగాలకు సానుకూలంగా స్పందిస్తూ జేజేలు పలికారు. రెండుచోట్లా జనసందోహాన్ని ఉద్దేశించి మాట్లాడిన చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ప్రత్యర్థులను తిట్టేందుకు, మేనిఫెస్టో అంశాలను చెప్పుకునేందుకే పరిమితం కాకుండా ఇటు జిల్లా, అటు స్థానిక అభివృద్ధి అంశాలను పదేపదే ప్రస్తావిస్తూ నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఆయా ప్రాంతాల్లో ప్రధానంగా ప్రజా సమస్యలను వేలెత్తిచూపారు. దీంతో ప్రభంజనంలా తరలివచ్చిన కూటమి పార్టీల శ్రేణులు, అభిమానుల్లో కూడా ఉత్సాహం కనిపించింది. అదేసమయంలో జిల్లాలోని కనిగిరిలో వైసీపీ అధినేత, సీఎం జగన్ నిర్వహించిన ప్రచార సభకు జనం ఇలా వచ్చి.. అలా వెళ్లడం కన్పించింది. ఆయన ప్రసంగంలో ఎక్కడా ఇటు జిల్లా, అటు స్థానిక సమస్యలను ప్రస్తావించ లేదు. మరోవైపు జగన్ సభలకు వచ్చే జనం కూడా రోజురోజుకూ తగ్గిపోతున్నారు.


పొదిలి సభకు వెల్లువలా తరలి వచ్చిన ప్రజలు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న చంద్రబాబు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాలోని వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ల సభలు శుక్రవారం సాయంత్రం ఒకే సమయంలో జరిగాయి. అదీ పశ్చిమప్రాంతంలో వాటిని నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలిలో చంద్రబాబు సభ, గిద్దలూరులో పవన్ సభ జరిగాయి. అయితే ప్రజల ఆదరణపై ఆయా పార్టీల నాయకుల అంచనాలు తలకిందులయ్యాయి. ఇటు పొదిలి, అటు గిద్దలూరులో శుక్రవారం ఇద్దరు నాయకుల సభలకు ప్రజలు పోటెత్తారు.

జనసంద్రమైన పొదిలి

పక్షం రోజుల క్రితం మార్కాపురం వచ్చిన చంద్రబాబునాయుడు అదేని యోజకవర్గంలోని పొదిలి రానుండటంతో టీడీపీ శ్రేణులు తొలుత ఆందోళన పడ్డాయి. అందునా శనివారం సమీపంలోని దర్శి రానుండటంతో ప్రజల హాజరు ఎలా ఉంటుందోనన్న అనుమానం వ్యక్తమైంది. కానీ చంద్రబాబు సభకు అనూహ్య స్పందన లభించింది. సుమారు 20వేల మందికిపైన హాజరయ్యారంటే అతిశయోక్తి కాదు. 10 నుంచి 12 వేల మంది హాజరై ఉండవచ్చని ప్రభుత్వ గూఢచార శాఖలు అంచనా వేశాయి. కానీ హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వద్ద వరకూ, అక్కడ చుట్టూ ఉన్న జనాన్ని పరిగణనలోకి తీసుకుంటే 20 వేలు తగ్గదని నిపుణుల అంచనా. ఈ ప్రజల హాజరు టీడీపీ అభ్యర్థులు మాగుంట, నారాయణరెడ్డి, కూటమి పార్టీల శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. పైగా చంద్రబాబు రెట్టింపు ఉత్సాహంతో మాట్లాడగా ప్రజల నుంచి భారీ స్పందన లభించింది.


గిద్దలూరు సభకు తరలివచ్చిన అశేష జనవాహిని, ఇన్‌సెట్‌లో ఎంపీ అభ్యర్థి మాగుంట, అసెంబ్లీ అభ్యర్థి ముత్తుమలతో కలిసి అభివాదంచేస్తున్న పవన్ కల్యాణ్

మేమున్నామంటూ హామీ

పొదిలిలో చంద్రబాబునాయుడు, గిద్దలూరులో పవన్‌కల్యాణ్‌లు జిల్లాతో పాటు, ఆయా నియోజకవర్గాల్లో స్థానికంగా ఉన్న సమస్యలపై స్పందించారు. ఇద్దరూ పశ్చిమప్రాంతానికి జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు పూర్తిపై నిర్దిష్ట హామీ ఇచ్చారు. పొదిలిలో చంద్రబాబు మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా చేస్తామని పునరుద్ఘాటించారు. 'మీరు అడగక్కరలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేనే మీ ప్రాంతానికి వస్తా. నేను ఇచ్చిన హామీలను గుర్తు చేసి అమలు చేసి వెళ్తా.' అని సూటుగా చెప్పారు. యావత్తు ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధికి చేసింది టీడీపీ హయాంలో చెప్పడమే కాకుండా, భవిష్యత్తులో ఏంచేయాలనుకునేది కూడా స్పష్టం చేశారు. పొదిలి ప్రాంతానికి సంబంధించి బైపాస్‌రోడ్డు నిర్మాణంతోపాటు కీలకమైన మంచినీటి సమస్య పరిష్కారానికి నిర్దిష్ట హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అక్కృత్యాలు, ఎమ్మెల్యేల దురాగతాలను ఎండ గట్టారు. అదే సమయంలో గిద్దలూరులో మాట్లాడిన జనసేనాని పవన్‌కల్యాణ్ కూడా కేవలం విమర్శలు, రాష్ట్రస్థాయి అంశాలకే పరిమితం కాకుండా జిల్లాలోని స్థానిక సమస్యలను ప్రస్తావించారు వెలిగొండ విషయంతోపాటు గిద్దలూరు ప్రాంతానికి చెందిన అనేక సమస్యల పరిష్కారానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఇద్దరు నాయకులు కూడా గిద్దలూరు ఎమ్మెల్యే ప్రస్తుత మార్కాపురం వైసీపీ అభ్యర్థి రాంబాబు అకృత్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గిద్దలూరులో జనసేన కార్యకర్త ఆత్మహత్యకు కారకుడు రాంబాబే అంటూ అప్పట్లోనే ఆయన్ను ఓడిస్తానని తాను చేసిన శపథాన్ని పవన్‌కల్యాణ్ గుర్తు చేశారు. గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి అశోక్‌రెడ్డికి అండగా తానుంటానని, అవసరమైన కేంద్రం నిధులు తెచ్చి గిద్దలూరు అభివృద్ధికి తోడ్పడతానని ప్రకటించారు. ఇక ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్ కూడా ఎంపీ అభ్యర్థి మాగుంట కుటుంబం సుగుణాలను, పరోపకార గుణాలను పొగుడుతూ ఆయన్ను గెలిపించాలని కోరారు.

గిద్దలూరులో పోటెత్తిన ప్రజలు

యువత కేరింతలతో గిద్దలూరు ప్రధాన రహదారులు నిండిపోయాయి. పవన్‌కల్యాణ్ గిద్దలూరు వచ్చిన సందర్భంగా అందరి అంచనాలు తలకిందులు చేస్తూ ప్రజలు పరుగుపరుగున వచ్చి సభలో పాల్గొన్నారు. ముందుగానే పరిస్థితిని పసిగట్టి కాబోలు పోలీసులు సభా వేదికలో మార్పులు చేసి కొంచెం జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక్కడ 20 వేల మందికిపైగా పవన్‌కల్యాణ్ సభకు నియోజకవర్గ ప్రజలు హాజరయ్యారు. ప్రత్యేకించి ఆయన హెలికాప్టర్ దిగిన దగ్గర నుంచి తిరిగి వెళ్లే వరకు వేలాది మంది అనుసరించి కేరింతలు కొట్టి, జేజేలు పలికారు. ఆయన ప్రసంగించిన 40 నిమిషాలు ప్రజల కేరింతలతో గిద్దలూరు మార్మోగింది. సినీనటుడు అయినందున కేవలం యువతీ యువకులే వస్తారనుకుంటే ఆయన అభిమానులు, జనసైనికులతోపాటు పండు ముసలి వారు కూడా ఎండతీవ్రతను లెక్కచేయకుండా కార్యక్రమానికి హాజరయ్యారు. నియోజకవర్గంలోని కాపు సామాజిక ఓటర్లు, ప్రజలు గణనీయంగా ఉండటమే కాకుండా కుల రాజకీయంగా పవన్‌కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారు ఉప్పెనలా కదిలి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇవేమీ పట్టని జగన్

వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌కు మాత్రం జిల్లా సమస్యలు ఏమాత్రం పట్టలేదు. మొన్న టంగుటూరులో మాదిరిగానే శుక్రవారం కనిగిరిలో జరిగిన మేమంతా సిద్ధం సభలోనూ జగన్ అదే తరహాలో వ్యవహరించారు. మర్యాదకోసమైనా ఆయన జిల్లా అభివృద్ధి అంశాలు, ప్రధాన సమస్యల గురించి ప్రస్తావించలేదు. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలు, ఆతర్వాత వాటిని నెరవేర్చిన తీరుతెన్నులను వివరిస్తారని ప్రజలు భావించారు. అలాగే కనిగిరిలో స్థానిక సమస్యలను కూడా ప్రస్తావిస్తారని అనుకున్నారు. కానీ తన బటన్ నొక్కుడు కార్యక్రమాల గురించి వివరించడం, ప్రతి అంశానికి ముందూ, వెనుక చంద్రబాబును విమర్శించేందుకే ఆయన పరిమితమయ్యారు. ఇది ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. బటన్ నొక్కుడు తప్ప చేసిందేమీ లేదు కాబట్టే జగన్ స్థానిక సమస్యలను ప్రస్తావించకుండా తప్పుకుంటున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

లోపాలు లేకుండా ఈవీఎంలు నిర్వహించాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మే 3 : ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ సూచించారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల కమిషనింగ్ నిర్వహిస్తున్న స్థానిక రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(రావ్అండ్ నాయుడుకాలేజీ)ను శుక్రవారం సాయంత్రం ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. బ్యాలెట్‌పేపర్ లోడింగ్, అవసరమైన చోట సీల్ వేస్తున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్వో సుబ్బారెడ్డి, నగర కమిషనర్ జస్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్ల పరిశీలన

ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల్లో వినియోగించేందుకు అవసరమైన అదనపు బ్యాలెట్ల యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకింగ్(ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్ పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోడౌన్‌లో రెండో బ్యాలెట్ యూనిట్‌ను సందర్శించారు. బెంగళూరులోని బెల్ సంస్థ నుంచి 2,408 యూనిట్లు జిల్లాకు రాగా శుక్ర, శనివారాల్లో ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను చేపట్టి ర్యాండమైజేషన్ అనంతరం అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలిస్తారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపించే బ్యాలెట్ యూనిట్లను సోమ, మంగళవారాల్లో ఆయా నియోజకవర్గాలలో కమిషనింగ్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో శ్రీలత, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


బ్యాలెట్ యూనిట్లను పరిశీలిస్తున్న దినేష్‌కుమార్

మృత శిశువు కలకలం..!

● రోడ్డుపై పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు
● పూడ్చిపెట్టిన స్థానికులు, విచారించిన పోలీసులు

అద్దంకి, మే 3 : అప్పుడే పుట్టిన శిశువు మృతదేహం అద్దంకి పట్టణంలో కలకలం రేపింది. వివరాలివి.. పట్టణంలోని 19వ వార్డు పరిధిలో పాతదామావారిపాలెంలో గురువారం రాత్రి సమయంలో సైడ్ డ్రైన్ వెంబడి మృతి చెందిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పడవేశారు. అక్కడకు కుక్కలు చేరడంతో స్థానికులు గుర్తించారు. మృత శిశువు పుట్టడంతో పడేసి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. మృత శిశువును గుర్తించిన స్థానికులు గుండ్లకమ్మ నదిలో ఇసుకలో పూడ్చి పెట్టారు. ఈ విషయాన్ని స్థానికులు డయల్ 100 కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న టౌన్ సీఐ కృష్ణయ్య సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. గుండ్లకమ్మ నదిలో శిశువు మృతదేహాన్ని పూడ్చి పెట్టిన ప్రాంతాన్ని పరిశీలించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల గురించి అద్దంకి పట్టణంలోని పలు వైద్యశాలలో సీఐ విచారించారు.

కనిగిరి సమస్యలంటే జగన్‌కు అంత చులకనా!

» టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, మే 3: కనిగిరి సమస్యలపై జగన్‌కు అంత చులకన పనికిరాదని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ కనిగిరిలోని డయాలసిస్ సెంటర్‌కు అత్యాధునిక వసతులు, వైద్యసిబ్బంది ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ సమస్యలు కన్పించ లేదా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీని తన ఐదేళ్ల పాలనలో ఎందుకు నెరవేర్చలేకపోయారని ఉగ్ర ప్రశ్నించారు. పదేపదే వలంటీర్లు, పింఛన్ గురించి ప్రస్తావనే తప్ప కనిగిరి అభివృద్ధిపై ఏ ఒక్క హామీ ఇవ్వలేదన్నారు. కనీసం కనిగిరి పేరు ఉచ్ఛరించటానికే జగన్‌కు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. 2014 కు ముందు రూ.200 ఉన్న పింఛన్‌ను ఒకేసారి పదింతలు పెంచి రూ2వేలు చేసింది చంద్రబాబేనని అన్నారు. జగన్ ఐదేళ్ళ పాలనలో ఏడాదికి రూ.250 చొప్పున పెంచి ఐదో ఏటా రూ.3 వేలు చేశారన్నారు. ఇదే పింఛన్ గురించి, టీడీపీ మేని ఫెస్టో గురించి మాట్లాడారన్నారు. అలా మాట్లాడిన జగన్‌కు చంద్రబాబు ఇచ్చిన పెన్షన్ హామీ గురించి మాట్లాకపోవటం వృద్ధుల పట్ల జగన్‌కు ఉన్న ప్రేమ ఎలాంటిదో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు.

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏప్రిల్, మే, జూన్ మాసాలకు నెలకు రూ.వెయ్యి చొప్పున పెంచి జూలై నుంచి నెలకు రూ.4 వేలుతో కలసి ఒకేసారి రూ7వేలు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి వృద్ధులకు అండగా ఉండబోతున్నారని ఉగ్ర పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.3 వేలు నుంచి ఒకే సారి రూ.6 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 50ఏళ్లు నిండిన బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ ఇచ్చేందుకు చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. కనిగిరి విద్యాభివృద్ధికి చంద్రబాబు ట్రిపుల్‌ఐటీ తీసుకువస్తే జగన్ గాలికొదిలేశారని మండిపడ్డారు. కనీసం కనిగిరి బహిరంగ సభలో కూడా ట్రిపుల్‌ఐటీ గురించి మాట్లాడకపోవటం చూస్తుంటే కనిగిరి ప్రాంతంపై జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు.

కనిగిరిలో కదిలిరా.. సభలో కనిగిరి ప్రాంతానికి చెందిన 2 లక్షల మంది జనవాహిని మధ్య కనిగిరి అభివృద్ధిపై చంద్రబాబు ఐదు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా కనిగిరి ప్రాంతానికి వచ్చిన యువనేత నారా లోకేష్ అజీస్‌పురం క్రాస్ రోడ్డు వద్ద నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు అవసరమైన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఏర్పాటు చేస్తామని మైలురాయి వేసి మరీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇదీ కనిగిరి ప్రాంత ప్రజలపై చంద్రబాబు, లోకేష్‌కు ఉన్న చిత్తశుద్ధి అని డాక్టర్ ఉగ్ర పేర్కొన్నారు. కనిగిరిలో వలసల నివారణకు తీసుకొచ్చిన నిమ్జ్, రైల్వేలైన్, సమ్మర్ స్టోరేజి గురించి ఒక్క మాట కూడా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడకపోవటం దుర్మార్గమన్నారు. సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, నారపరెడ్డి(యడ వల్లి) శ్రీనివాసులురెడ్డి, వీవీఆర్ మనోహరరావు(చిరంజీవి), రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, అహ్మద్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

చీరాల - కారంచేడు రోడ్డులో గుర్తుతెలియని మృతదేహం

చీరాలటౌన్, మే 3 : చీరాల - కారంచేడు రోడ్డులో శుక్రవారం గుర్తుతెలియని సుమారు 50 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం ఉంది. సమాచారం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మూడు రోజుల కిందట మృతి చెంది ఉంటారని అనుమానిస్తున్నారు. ఆఫ్ చేతుల చొక్కా, లుంగీ ధరించి ఉన్నట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

చంద్రబాబుతోనే మహిళాభివృద్ధి

మేదరమెట్ల, మే 3 : మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి ఝాన్సీ అన్నారు. శుక్రవారం మండలంలోని కుర్రవానిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13వ తేదీన సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ కూటమి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్‌ను, ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఝాన్సీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు, మహిళా శక్తి పథకాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో కుర్రవానిపాలెం గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



కుర్రవానిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఝాన్సీ

నేడు జడ్పీ సమావేశం

● వివిధ శాఖల పనితీరుపై చర్చ

నెల్లూరు (జడ్పీ), మే 3: జిల్లా పరిషత్ (జడ్పీ) సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు సీఈవో కన్నమనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్రామీణ నీటిసరఫరా, పారిశుధ్యం, గృహనిర్మాణ శాఖ, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, నీటిపారుదల శాఖలపై సమావేశంలో చర్చిస్తామని, కావున సభ్యులంతా హాజరు కావాలని తెలిపారు.

పౌరుషాల పురిటిగడ్డ.. రాజకీయ చైతన్యం కలిగిన సింహపురిలో తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్‌లకు అపూర్వ స్వాగతం లభించింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నెల్లూరుకు వచ్చిన తమ ప్రియతమ నేతలను చూసేందుకు పెల్లుబుకిన అభిమానం కట్టలు తెంచుకుంది. అడుగడుగునా బ్రహ్మరథం పట్టి.. మేళతాళాలు, కేరింతలతో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు సందడి చేశారు. రోడ్‌షోలో యువత బైక్‌పై చక్కర్లు కొట్టింది.





సింహగర్జన



అనుభవంతో వస్తున్నాం.. ఆదరించండి!

● జనసేనాని పవన్ కల్యాణ్

'కష్టాలు వచ్చినప్పుడు పెన్నా నది పారిపోతుందా!? మరి విధ్వంసకర జగన్‌ను చూసి మనం పారిపోతామా!? పెన్నమ్మ స్ఫూర్తితో మన హక్కులను మనం కాపడుకుందాం. ఎవరి ముందూ తలవంచేది కాదు సింహపురి గడ్డ' అని జనసేన అధినేత కొణిదెల పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. నెల్లూరులోని నర్తకి సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. నెల్లూరులో ఇంత ఘనస్వాగతం కలలో కూడా ఊహించలేదని పవన్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆడబిడ్డలు కూడా రోడ్డు మీదకు వచ్చారంటేనే యువత మార్పు కోరుకుంటున్నట్లు అర్థమవుతోందన్నారు. యువతకు అండగా, ప్రజలకు బంగారు బాట వేయడానికి కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడబోతోందని చెప్పారు. తాను రాజకీయ పార్టీ పెట్టడానికి ప్రధాన కారణం నెల్లూరులో పెరగడమేనని అన్నారు. సెయింట్ జోసెఫ్ స్కూల్, వీఆర్ కాలేజీలో జ్ఞానాన్ని నేర్చుకోవడమే కాక పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తితో పెరిగానని చెప్పారు. నెల్లూరుకు రాగానే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని అన్నారు. మూలాపేట, రంగనాయకుల పేటలో తిరిగానని పవన్ చెప్పారు. తనకు, చంద్రబాబుకు, మోదీకు ఏం తక్కువని, కానీ ప్రజల కోసం మేమంతా కలిసి వస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అనుభవకరమైన పాలన చాలా అవసరమని చెప్పారు. అనుభవం కలిగిన కూటమితో ముందుకొస్తున్నామని ప్రజలంతా ఆదరించాలని కోరారు. నాడు విజన్ 2020 అని చంద్రబాబు అంటే ఎప్పుడు 2020 సంవత్సరం వస్తుందా.. అని చూశామని, ఇప్పుడు హైదరాబాద్ ఎటువంటి ఫలితాలను ఇస్తోందో చూస్తున్నామని చెప్పారు. అయితే జగన్‌కు ఒక విజన్ అంటూ ఏమీ లేదని, కేవలం ఎన్నికల కోసమే ఆలోచిస్తారని అన్నారు. ఇప్పుడు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా విజన్ 2047తో ముందుకొస్తున్నామని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తీసుకునే నిర్ణయం రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని వ్యాఖ్యానించారు. 'మీ ప్రాణాలకు నా ప్రాణాలు అడ్డు వేస్తా.. అవినీతి కోటలు బద్ధలు కొడదాం..' అంటూ పవన్ ప్రజలకు పిలుపు నిచ్చారు. రాజకీయాల్లో సేవ చేయడానికి వచ్చిన మంచి వ్యక్తులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు అని, వారిని గెలిపించాలని కోరారు.



అభిమాన నేతలపై పూలవర్షం కురిపిస్తూ..

ఓ పక్క బాణసంచా పేలుళ్లు.. మరో పక్క అభిమానుల మధ్య నెల్లూరులో ఉత్సాహంగా సాగిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల రోడ్‌షో

● చంద్రబాబుకు ప్రజల జేజేలు ● యువత గుండెల్లో పవనిజం..

● వేలాదిగా తరలివచ్చిన యువత ● రోడ్‌షోలో అభిమానుల కేరింతలు

సాయంత్రం 6 గంటలకు నెల్లూరుకు చేరుకున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు నేతలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి కేవీఆర్ పెట్రోల్ బంక్ కూడలికి 7 గంటలకు చేరుకున్న నేతలకు యువత, మహిళలు, అభిమానులు కేరింతలతో ఘనంగా స్వాగతించారు. రోడ్‌షోలో నేతలను చేసేందుకు, వారికి జేజేలు పలికేందుకు పోటీపడ్డారు. ఒక దశలో తోపులాటలు కూడా జరిగాయి. అయితే పార్టీ నేతలు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడంతో తరలి వచ్చిన యువత, ప్రజలంతా కూడా కేవీఆర్ పెట్రోల్ బంకు నుంచి ఫత్తేఖాన్‌పేట, ఆర్టీసీ బస్టాండ్, మద్రాస్‌బస్టాండ్, వీఆర్‌సీ సెంటర్, గాంధీబొమ్మ, కనకమహల్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిక్కిరిసిపోయారు. ఎక్కడివారు అక్కడ తమకు నచ్చిన ప్రాంతంలోనే పడిగాపులు కాశారు. నగరమంతా ఫ్లెక్సీలు, జెండాలతో నిండిపోయింది.

● అభిమానులకు చేరువయ్యే ప్రయత్నం

రోడ్‌షోలో చంద్రబాబు, పవన్‌లను అభిమానులు ప్రతిచోటా ఉక్కిరిబిక్కిరి చేశారు. చంద్రబాబు జిందాబాద్, పవన్ జిందాబాద్, జై తెలుగుదేశం, జై జనసేన అంటూ నినాదాలు చేస్తూ వారి వాహనం వెంటే తమ బైక్‌లో కేరింతలు కొడుతూ ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. తమకు అడుగడుగునా లభించిన స్పందనతో అధినేతలిద్దరూ ఉబ్బితబ్బిబయ్యారు. అభిమానులు కోసం ఓపెన్ టాప్ వాహనంపై నిలబడి వారిని మరింత ఉత్సాహపరిచారు. రోడ్‌షో విజయవంతం చేయడంలో టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (నెల్లూరు ఎంపీ), పొంగూరు నారాయణ (నెల్లూరు సిటీ), కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్), టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌లు కృషి చేశారు.

- నెల్లూరు (విద్య)



టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి, నారాయణ, కోటంరెడ్డిలతో కలిసి అభివాదం చేస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్

నెల్లూరులో శుక్రవారం రాత్రి జరిగిన సభలో పాల్గొన్న టీడీపీ, జనసేన నాయకులు, అభిమానులు



సింహపురి తిరగబడింది..

వార్ వన్‌సైడ్ అయ్యింది!

● ఎన్నికల ప్రచార సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

'ఇంతటి ఆదరణ, ఆప్యాయత ఎప్పుడూ చూడలేదు. సింహపురి తిరగబడింది. ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయ్యింది. ప్రజల ఉత్సాహం చూస్తుంటే సింహపురిలో ఏం జరుగుతోందని వైసీపీలో వణుకు మొదలైంది. ముస్లిం ఆడబిడ్డలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలపడం మర్చిపోలేనిది. మీ భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయి. మీ బిడ్డల భవిష్యత్‌కు మాదీ గ్యారెంటీ. నెల్లూరుకు పూర్వవైభవం తీసుకొస్తాం. జిల్లాను హార్డ్‌వేర్ హబ్‌గా మారుస్తాం' అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నగరంలోని నర్తకీ సెంటర్లో జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడారు. నెల్లూరు-తిరుపతి-చెన్నైలను ట్రైసిటీగా కనెక్ట్ చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇక్కడ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతులు, దిగుమతులు చేసుకునేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాగానే దగదర్తి ఎయిర్‌పోర్టును నిర్మించి జిల్లావాసుల కల నెరవేరుస్తామని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే నెల్లూరులో తాము కట్టిన ఇళ్లన్నీ పూర్తి చేసి పేదలకు అందించడంతోపాటు నెల్లూరులో పేదలకు స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు. తాము యూజీడీ, డ్రింకింగ్ వాటర్ స్కీమ్, పార్కుల అభివృద్ధి, బారాషాహీద్ దర్గా అభివృద్ధి, నెక్లెస్ రోడ్డు నిర్మాణం, గోషా ఆసుపత్రి, షాదీ మంజిల్ నిర్మాణం, మటన్, చేపల మార్కెట్ల నిర్మాణం, ఏసీ బస్ షెల్టర్ల ఏర్పాటు, బీసీ భవన్, కాపు భవన్, అంబేడ్కర్ వంటి అనేక పనులు చేపట్టామని, కానీ వైసీపీ ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధి అయినా చేశారా అని ప్రశ్నించారు. మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ట్యూషన్‌తో ప్రారంభించిన పొంగూరు నారాయణ జీవితం నేడు ఒక బ్రాండ్‌గా మారిందని కొనియాడారు. వ్యాపారాల్లో విజయవంతమైన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని, పుట్టిన గడ్డకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఆయన రాజకీయాల్లో వచ్చారని చెప్పారు. జగన్ అరాచకాలను చూసి రాష్ట్రం నాశనం అయిపోతోందని తిరగబడిన వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అని ప్రశంసించారు. ఎన్ని కేసులు పెట్టినా వీరెవరూ లెక్క చేయలేదన్నారు. ప్రజల కోసం వీరు నిలబడ్డారని, రానున్న ఎన్నికల్లో వీరు ముగ్గురిని గెలిపించాలని చంద్రబాబు అభ్యర్థించారు.

నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు				
నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
కందుకూరు	113224	115729	26	228979
కావలి	117152	121465	28	238645
ఆత్మకూరు	105873	109579	8	215460
కోవూరు	129004	138374	25	267403
నెల్లూరు సిటి	116764	122713	67	239544
నెల్లూరు రూరల్	136691	144237	20	280948
సర్వేపల్లి	112812	119196	26	232034
ఉదయగిరి	120108	121743	10	241861
మొత్తం	951628	993036	210	1944874

నారీమణులే ఎక్కువ!

● జిల్లాలో ఓటర్లు 19,44,874 మంది

● పురుషులు 9,51,628.. స్త్రీలు 9,93,036

నెల్లూరు (హరనాథపురం), మే 3: జిల్లాలో తుది ఓటర్ల జాబితా వెల్లడైంది. మొత్తం ఓటర్లు 19,44,874 మంది ఉండగా, వీరిలో పురుషులు 9,51,628 మంది, స్త్రీలు 9,93,036 మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళ ఓటర్లే 41,408 మంది అధికంగా ఉన్నారు. ఇక సర్వీసు ఓటర్లు 589 మంది ఉన్నారు. వీరంతా ఈనెల 13న తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కాగా, అభ్యర్థుల గెలుపోటములపై నారీమణుల ఓట్లే కీలకంగా మారనున్నాయి. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మహిళలే ఎక్కువ మంది ఓటరుగా నమోదై ఉన్నారు. దీంతో వారిని ప్రసన్నం చేసుకుంటే గెలుపు సులువు అవుతుందన్న ఉద్దేశంతో అభ్యర్థులు ఉన్నారు.



ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధుడు

హోం ఓటింగ్ ప్రారంభం

నెల్లూరు (హరనాథపురం) : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో శుక్రవారం ప్రారంభమైంది. కావలి, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కందుకూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో హోం ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో అనారోగ్యంతో మంచంపై ఉన్న వృద్ధుడి ఇంటి వద్దకు వెళ్లి ఓటు స్వీకరించారు. డీఆర్వో లవన్న, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఓటు సేకరించారు. కావలి ఆర్డీఓ శీనానాయక్, కందుకూరులో సబ్ కలెక్టర్ విద్యాధరి సమక్షంలో వృద్ధుల నుంచి ఓటు హక్కు సేకరించారు. జిల్లాలో ఇంటి వద్దనే ఓటు వేసేందుకు అంగీకరించిన మొత్తం 1712 మంది దివ్యాంగులు, వయోవృద్ధుల నుంచి 5వ తేదీ వరకు ఓట్లు సేకించనున్నారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.2

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

ప్రకాశం ఉమ్మడి జిల్లాలోని ఒక్కొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. ఒంగోలు				
2. కొండపి				
3. కనిగిరి				
4. దర్శి				
5. మార్కాపురం				
6. గిద్దలూరు				
7. ఎర్రగొండపాలెం				
8. సంతనూతలపాడు				
9. అద్దంకి				
10. పర్చూరు				
11. చీరాల				
12. కందుకూరు				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

బ్రాంచి మేనేజర్, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెంబరు 206/2.3 చీరాల రోడ్డు, త్రోవగుంట, ఒంగోలు రూరల్(మండలం), ప్రకాశం జిల్లా -523262.

కలిగిరిలో 645 పొగాకు బేళ్ల కొనుగోలు

కలిగిరి, మే 3: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం రైతులు 794 పొగాకు బేళ్లు విక్రయానికి తీసుకొచ్చారు. వేలంలో 14 కంపెనీల ప్రతినిధులు పాల్గొని 645 బేళ్లు కొనుగోలు చేశారు. నోసేల్-3, నోబిడ్-122, ఆర్‌ఆర్-3, సీఆర్-10, జంపింగ్‌లాట్స్-11 కారణాలతో 149 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.296, కనిష్ఠ ధర రూ.210, సగటు ధర రూ.260.67 నమోదైనట్లు వేలం నిర్వహణాధికారి మహేష్‌కుమార్ తెలిపారు.

ఆర్యవైశ్యులను గుర్తించింది ఎన్డీఏ కూటమే..

కందుకూరు, మే 3: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోలో ఆర్యవైశ్యులను గుర్తించి గౌరవించిందని నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్యవైశ్యులకు తగిన గౌరవం కల్పించిన కూటమి అభ్యర్థులైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావుల విజయం కోసం ఆర్యవైశ్యులంతా తమవంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులు, పెన్షనర్ల మనోవేదనకు జగనే కారణం

● టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులకు కందుకూరులో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల మద్దతు



కందుకూరు : మాట్లాడుతున్న వేమిరెడ్డి, పక్కన ఇంటూరి

కందుకూరు, మే 3: రాష్ట్రంలో పెన్షనర్లు, ఉద్యోగుల మనోవేదనకు జగనే కారణమని, జగన్ ఓటమే లక్ష్యంగా మేమంతా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నామని పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులైన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులతో శుక్రవారం పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సమావేశాన్ని కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు 8వ లైనులో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తాము టీడీపీకి వ్యతిరేకంగా ఓటువేశామని, అయితే తమకు జగన్ చేసిన అన్యాయంతో తీవ్ర మనోవ్యధకు గురై రానున్న ఎన్నికల్లో ఆయన ఓటమే లక్ష్యంగా తమ శక్తిమేరకు పనిచేయాలని నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబునాయుడు 44 శాతం ఫిట్‌మెంట్ ఇస్తే జగన్ 26శాతం రివర్స్ పీఆర్సీ ఇచ్చారని, ఇప్పటికీ నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, అరియర్స్ కూడా చెల్లించలేదన్నారు. టీడీపీ పాలనలో ఒకటి రెండు తేదీలలో జీతాలు, పెన్షన్లు చేతికందేవని, ఇప్పుడు 15వ తేదీకి కూడా అకౌంట్లలో డబ్బులు పడటంలేదన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపటాన్ని తాను అప్పట్లోనే వ్యతిరేకించానని వివరించారు. అయితే అప్పట్లో జగన్ చుట్టూ ఉండే కోటరీ బలంగా పనిచేసి నెల్లూరు జిల్లాలో కలిపించారని, రాబో యే రోజుల్లో తిరిగి కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపటం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గురుసమానులైన పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, మీకు ఏకష్టం వచ్చినా కలవవచ్చని తెలిపారు. టీడీపీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు నూకసాని బాలాజీ మాట్లాడారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులను పెన్షనర్లు సత్కరించారు. చిమ్మిరి నరసింహం, కేఎస్ వెంకటేశ్వర్లు, మంచిరాజు మురళీమోహన్, ఆర్. వెంకటేశ్వర్లు (ఆర్వీ), మద్దెల వెంకటేశ్వర్లు, నాగరాజారావు, పాల్గొన్నారు.

'బుర్రా'కు వరుస షాక్‌లు

కందుకూరులో వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ కీలకనేత కొల్లూరి కొండయ్య(గ్యాస్) ఆపార్టీని వీడి తెలుగుదేశం గూటికి చేరారు. వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ వైఖరి నచ్చక ఆపార్టీని వీడుతున్నట్లు ప్రకటించి తన అనుచరులతో కలిసి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావుల సమక్షంలో టీడీపీలో చేరారు. కొండయ్యతో పాటు వైసీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు వాకా నాగరాజారెడ్డి, మాజీకౌన్సిలర్ పొడపాటి నాగేశ్వరరావు, వలేటివారిపాలెం మండల మాజీఅధ్యక్షుడు దామా ప్రవీణ్, మహిళా నేత గుండ్లపాలెం సుజాత, కల్లూరి శ్రీ ను, చంద్రమౌళి, పలు కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వారందరికీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పసుపు కండువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

సోమశిల నీరు తీసుకొస్తాం

లింగసముద్రం : కందుకూరు నియోజకవర్గంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, స్థానికంగానే పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటు చేసి, తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే ఉపాధి ఉద్యోగాలు సృష్టించడమే తమ మొదటి లక్ష్యమని ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటించారు. శుక్రవారం లింగసముద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో భారీ రోడ్‌షో జరిగింది. వాకమళ్లవారిపాలెంలో ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, నూకసాని బాలాజీలకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి లింగసముద్రం బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన రోడ్‌షోలో గజమాలలతో ఘనస్వాగతం పలికారు. వేమిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో సముద్రం తీరం, రైల్వే లైను, నేషనల్ హైవే ఉన్నాయని, శాశ్వత నీటి వసతి ఏర్పాటు చేసుకొని, పరిశ్రమలు తెలుసుకోవా లన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో వైజాగ్‌లో భూములను దోచుకున్న విజయసాయిరెడ్డి గ్యాంగ్, ఈ ప్రాంతాన్ని కూడా పిండి చేసేందుకు వచ్చిందన్నారు. సోమశిల నుంచి 1.5 టీఎంసీల నీటిని తీసుకొచ్చి రైతులను ఆదుకొంటామన్నారు. ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం జరిగేలా ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్, మాజీ ఎంపీపీ జీ.కల్పన, టీడీపీ మండల యువత అధ్యక్షుడు ఏ.రంగయ్య, ఆయకులు గాలంకి ప్రసాద్, వంకాయలపాటి మాల్యాద్రి, కండే మాలకొండయ్య, ఎ నర్సయ్య, ఉప్పతి బాబురెడ్డి, మునగల నారపరెడ్డి, జంపాల కృష్ణయ్య పాల్గొన్నారు. కాగా లింగసముద్రంలో జరిగిన టీడీపీ ఉమ్మడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు మండల టీడీపీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, జనసేన మండల అధ్యక్షుడు అంగుళూరి నరసింహారావు, జనసేన జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా లింగసముద్రం రజక కాలనీకి చెందిన మూడు కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కామేపల్లి రమణయ్య, కామేపల్లి కృష్ణ, కామేల్లి వేణులు ఉన్నారు. వారివెంట టీడీపీ నాయకులు గాలంకి ప్రసాద్, ఎస్ నారాయణ, సర్పంచ్ నాగేశ్వరరావు, దేవకి సుబ్రహ్మణ్యం ఉన్నారు. మండలంలోని ఆర్‌ఆర్ పాలెం గ్రామస్తులతో నాగేశ్వరరావు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.



లింగసముద్రం : వేమిరెడ్డి, ఇంటూరిలను గజమాలతో సన్మానం



కందుకూరు : టీడీపీలో చేరిన కొండయ్య, నాగేశ్వరరావు

టీడీపీలోకి భారీగా చేరికలు

వలేటివారిపాలెం : స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరారు. వలేటివారిపాలెం పంచాయతీలో 35 కుటుంబాలు, చిన్నఅమ్మపాలెం, బంగారక్కపాలెం గ్రామాలకు చెందిన 24 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారందరికీ నాగేశ్వరరావు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు కాకుమాను ఆంజనేయులు, వలేటి శ్రీధర్‌నాయుడు, గుత్తా మహేశ్వరావు, వలేటి నరసింహం, పరిటాల భాస్కర్‌రాబు, కాకుమాను హర్ష, కొంకా రమేష్, వలేటి మధుసూదన్‌రావు, గుత్తా కొండయ్య, పాల్గొన్నారు. అంకభూపాలపురంలో పలువురు టీడీపీలో చేరారు. నల్లమోతు వెంకటేశ్వర్లు, ఇరపని లక్ష్మీనారాయణ, బాలశింగయ్య, మాధవ, మాల్యాద్రిలు పార్టీలో చేరారు.

ఎంపీగా కొప్పుల రాజు గెలుపు ప్రజల సామాజిక బాధ్యత

● విశ్రాంత ఐఏఎస్ అధికారులు సుజాతారావు, రమేష్

కావలిటౌన్, మే 3: విశ్రాంత ఐఏఎస్ కొప్పుల రాజు జీవితం ప్రజాసేవకే అంకితమని విశ్రాంత ఐఏఎస్ అధికారులు సుజాతారావు, రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొప్పుల రాజు ఐఏఎస్ అధికారిగా ప్రజాసేవలో తరించడమేకాక విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి బడుగు బలహీ వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేశారన్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఎంపీగా పోటీ చేస్తున్న రాజును గెలిపించుకోవడం ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదలకూరు కల్యాణ్, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్ బాబు, వామపక్ష నేతలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

వలేటివారిపాలెం, మే 3 : తెలంగాణ రాష్ట్రం నల్గొండలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని పోకూరు ఎస్సీ కాలనీకి చెందిన జడ రవీంద్ర, ఎండ్లూరి శామ్యూల్ మృతి చెందారు. వారి మృతదేహాలను శుక్రవారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ వారి నివాసానికి వెళ్లి పూలపార్థివ దేహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దళితుల పథకాలు రద్దు చేసిన వైసీపీ



అంబేడ్కర్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జ్యోతి బాబురావు

కావలిటౌన్, మే 3: వైసీపీ ప్రభుత్వం 27 దళితుల పథకాలు రద్దు చేసిందని, మళ్లీ ఏ మొఖం పెట్టుకుని దళితుల ఓట్లడుగుతారని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ నగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ బ్యాంకులకు వేయడం జగన్ కుట్రే

చిట్రగుంట, మే 3: సామాజిక పింఛన్లు బ్యాంకులకు వేయడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల కుట్రే అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం గిరిజన కాలనీలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు నడవలేని వృద్ధులు, దివ్యాంగులు, చదువులేని గిరిజనులు బ్యాకులకు వెళ్లి పింఛన్ తెచ్చుకోవడం వీలుపడదన్న సంగతి అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. కేవలం వలంటరీలు లేకపోవడం వలన ఇంటింటికి పింఛన్ల పంపిణీ జరగలేదని, అందుకు ప్రతిపక్షాలే కారణమని ప్రజలను జగన్ నమ్మించేందు చేస్తున్న కుట్ర అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజనులు రాపూరు చిన్నోడు, చెంచయ్య, శీనయ్య, మొలకమ్మ, వెం కమ్మ, పోలయ్య, రాములమ్మ తదితరులు ఉన్నారు.

వేమిరెడ్డి, ఇంటూరిలను గెలిపించండి

లింగసముద్రం, మే 3 : రాబోయే ఎన్నికలలో నెల్లూరు కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి ఆనగేశ్వరరావులను భారీ మెజారిటీలతో గెలిపించాలని కందుకూరు పట్టణ టీడీపీ కోశాధికారి కొత్తూరి సుధాకర్ చెప్పారు. కందుకూరు టీడీపీ ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఆయన శుక్రవారం రాత్రి లింగసముద్రంలోని ఆర్యవైశ్య బజారులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సేవాభావం కలిగిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని కూటిమి మేనిఫెస్టోలో చేర్చడం ఆర్యవైశ్యులను గౌరవించడమే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉమామహేశ్వరరావు, కోట కిషోర్, కోటా నరసంసిహం, తాతా లక్ష్మీనానారాయణ తదితరులు పాల్గొన్నారు.

సౌజన్య సమక్షంలో టీడీపీలో చేరిక

కందుకూరు, మే 3: పట్టణంలోని 17వ వార్డు తూర్పు బలిజపాలెంలో తేలప్రోలు రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పలు కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ, జనసేన కూటమిలో చేరారు. టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య సమక్షంలో గోనుగుంట అశోక్‌కుమార్, తిరుమలశెట్టి వెంకటరావు, షేక్ ఫయాజ్, అచ్యుతసాయి, తేజ, గుర్రం రమేష్, గుర్రం రంగారావు, ముక్కాల మయూరి, చంగా కృష్ణ, చంగా సుబ్బారావు, వెంకటేశ్వర్లు, నరసింహ్మం, గజ్జిగుంట శ్రీను తదితర 48 కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపుసంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ్‌కుమార్, జిల్లా జనసేన ఐటీ కోఆర్డినేటర్ యాదాల కోటి, దరిమడుగు నాగరాజు, పిడికిటి వెంకటేశ్వర్లు, దామా మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు వేయండి

ఉలవపాడు : టీడీపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కందుకూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఓటర్లను అభ్యర్థించింది. శుక్రవారం ఉలవపాడులోని ప్రధాన రహదారి వెంబడి, ముస్లిం కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా ఆర్యవైశ్య మహిళల ఆహ్వానం మేరకు వారితో ఆత్మీయ సమావేశం అయ్యారు. టీడీపీకి మద్దతుగా పని చేస్తామని ఆర్యవైశ్య మహిళలు పేర్కొన్నారు.

టీడీపీతోనే రైతు సమస్యల పరిష్కారం : బీద



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులతో బీద, కావ్య



కొత్తపల్లిలో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న క్రిష్ణారెడ్డి

అల్లూరు, మే 3 : రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం టీడీపీ ప్రభుత్వంలోనే సాధ్యమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. అల్లూరు పట్టణ పరిధిలోని పేటసత్రంలో నలభై ఏళ్లుగా కాంగ్రెస్, వైసీపీలో ఉన్న కాసల మధు, కాసల వెంకయ్య, కాసల గోపాలయ్య, కాసల మస్తానయ్య, కాసల శ్రీనివాసులు, కాసల వెంకటేశ్వర్లు, కాసల చిట్టిబాబు, కాసల బాబులు, కాసల మస్తానయ్య, కాసల మధు, కాసల చిన్న వెంకయ్య, కాసల వెంకట సురేష్, గండవరపు వెంకట రమణయ్య, గండవరపు వీరాస్వామి, గండవరపు రామయ్య, శ్రీనివాసులు, గోపాలయ్య, శ్రీనివాసులు అలియాస్ నరసయ్య, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, కుమ్మరగుంట శ్రీనివాసులు, కుమ్మరగుంట వినయ్, ఏలూరు చిన్నయ్య, ఏలూరు లింగరాజు తదితర వైసీపీకి నాయకుల కుటుంబాలు శుక్రవారం బీద రవిచంద్ర, కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడుల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ రైతుల కోసం ఏ అభివృద్ధి కార్యక్రమం చేసింది టీడీపీ హయాంలోనే అన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు పెరుగుతున్నాయని, కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల గెలుపే లక్ష్యంగా అందరం ముందుకు నడిచి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

కావలి అభివృద్ధికి బీద కృషి : కావ్య

కావలి నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఎనలేని కృషి చేశారని, గత నలభై ఏళ్లుగా అల్లూరు, కావలి నియోజకవర్గాల్లో పోటీచేసే టీడీపీ అభ్యర్థి కోసం ఆయన ఎనలేని పోరాటాలు చేశారన్నారు. అదేవిధంగా తమతోపాటు పార్టీని నమ్ముకొని వచ్చేవారికి అదనపు గౌరవం అందేలా చేస్తామన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పదేళ్లుగా ఎన్నో అరాచకాలు, అక్రమాలకు తెరలేపారని, అటువంటి దుర్మార్గుడి కారణంగా కావలి నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందన్నారు. నమ్మి గెలిపించిన ప్రజలకు ఏదో ఒక విధంగా సహాయపడాలే తప్ప స్వార్థ ప్రయోజనాల కోసం ఆయన, ఆయన అనుచరులు దోచుకొని దాచుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా హ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, బుల్లా కృష్ణారెడ్డి, పాపనబోయిన రత్తయ్య, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, యరటపల్లి శేఖర్‌రెడ్డి, రాయి నాయుడు, ఆట తిరుమల, పీజీఎం యూత్, మేడా రామకృష్ణారెడ్డి, గోళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆధ్వర్యంలో బోగోలు మండలం, సిద్ధవరం వెంకటేశుపాలెంకు చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. అల్లూరు పేటలో జరిగిన కార్యక్రమంలో బోగోలు మండలం తెలుగు యువత అధ్యక్షుడు అన్నంగి ఆదిశేషయ్య, ఎస్సీసెల్ నాయకుడు కాకి తిరుపతి, రాములు నాగరాజురెడ్డిల ఆధ్వర్యంలో రామలింగం హరికృష్ణ, గోళ్ల శ్రీహరి, గోళ్ళ రవి, జడ్డా తిరుపతి, కాకి శ్రీను, పొంగులూరు బాబు, ఇష్టాటి నాగరాజులు టీడీపీలో చేరారు.

ఎమ్మెల్యే మాటలు నమ్మితే నట్టేట మునిగిపోతాం

కావలి/కావలిరూరల్ : రాషం సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టీడీపీ, జనసేనజ బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి, రాజువారి చింతలపాలెంలో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అరాచకాలకు, దోపిడీలకు అడ్డులేదని, మళ్లీ ఆయన మాటలు నమ్మితే నట్టేట మునిగిపోతామన్నారు. కొత్తపల్లి చెరువులో మట్టి అమ్ముకుని లక్షలు సంపాదించాడని కాని చెరువుకు సోమశిల నీరు తేలేక పోయారన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటమే ఎన్డీఏ కూటమి మేనిపెస్టో లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే అవినీతికి అంతులేదని చివరకు ఆరోగ్యం బాగాలేని వారికి ఇచ్చే సీఎం రిలీఫ్ ఫండ్‌లో కూడా చిల్లర దండుకుని బాధితులకు చెక్కులు ఇచ్చిన సంఘటన కొత్తపల్లిలోనే వెలుగు చూసిందన్నారు. పత్రికలలో వార్తలు వస్తే అప్పుడు తీసుకున్న సొమ్మును తిరిగి చెల్లించారన్నారు. అక్రమ సంపాదనతో ప్రతాప్‌కుమార్ రెడ్డి కోట్లకు పడగలెత్తారే కాని ప్రజల సమస్యలు, పేదలను పట్టించుకోలేదన్నారు. మరొకసారి ఎమ్మెల్యేకు అవకాశం ఇస్తే మీ ఆస్తులు కూడా ఆయన పేరుమీద రాసేసుకుంటారన్నారు. మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలతో మీముందుకు వచ్చే ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, వైసీపీ నేతలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు ద్వారా వైసీపీకి తగిన బుద్ధి చెప్పి టీడీపీ అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కూటమి మేనిపెస్టో ద్వారా అందించే పథకాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు చేకూరే లబ్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, రూరల్ పరిశీలకులు కండ్లగుంట మధుబాబునాయుడు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, స్థానిక నేతలు పొన్నగంటి రవీంద్ర, పొన్నగంటి మాల్యాద్రి, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, బత్తల శ్రీను, బోయిన చినబాబు, తలపల యువరాజు, జనసేన మండల నాయకుడు తిరుపతి స్వామి, బీజేపీ మండల నాయకుడు మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన 2వ వార్డు వైసీపీ నేత నర్రా భాస్కర్

● టీడీపీలో చేరిక

కావలి నియోజకవర్గంలో రోజురోజుకి టీడీపీలో చేరికలు పెరుగుతున్నాయి. కావలి పట్టణం 2వ వార్డుకు చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు నర్రా భాస్కర్ యాదవ్ శుక్రవారం వైసీపీని వీడి స్థానిక టీడీపీ కార్యాయలంలో పట్టణ అధ్యక్షుడు గుత్తి కొండ క్రిషోర్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. అలాగే 23వ వార్డుకు చెందిన లెక్కల బ్రదర్స్ వైసీపీని వీడి పార్టీ నాయకులు ఆలా శ్రీనివాసులు, ఇస్కా విక్రమ్‌రెడ్డి, డాకా శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. అలాగే చెంచుగానిపాలెం వైసీపీ నేత జూపూడి దిలీప్‌కుమార్ స్థానిక నేత పత్రి రమణయ్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరందరికీ కావలి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అలాగే బోగోలు మండల నాయకులు రమేష్‌రెడ్డి, కండ్లగుంట మధుబాబు నాయుడుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చెన్నారెడ్డి పాలెంకు చెందిన వైసీపీ నాయకుడు షేక్ మస్తాన్, నాగులవరంకు చెందిన పసుపులేటి అనుచరుడు మాలేపాటి శ్రీహరినాయుడులు టీడీపీలో చేరారు. వారికి కూటమి అభ్యర్థి క్రిష్ణారెడ్డి సోదరుడు గోపాల్‌రెడ్డి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు.

హోమ్ ఓటింగ్ ప్రారంభం

కావలి, మే 3: సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పించింది. కావలి నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్‌కు 186 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో శుక్రవారం హోమ్ ఓటింగ్‌ను ప్రారంభించగా కావలి ఆర్వో శీనానాయక్ పరిశీలించారు. తొలిరోజు 63 మంది ఓటింగ్ వేశారు. ఈ హోమ్ ఓటింగ్ 3,4,5 తేదీలలో కొనసాగించి 6వ తేదీ విరా మం ఇచ్చి మళ్లీ 7,8,9 తేదీలలో కొనసాగించనున్నట్లు ఆర్వో తెలిపారు.

రేపటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

ఈనెల 5,6,7 తేదీలలో మూడు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందని ఆర్వో శీనానాయక్ తెలిపారు. కావలి నియోజకవర్గంలో 2,900 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉన్నారని, వారి కోసం కావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 సెంటర్లు పెట్టామన్నారు. బీఎస్ఎన్ఎల్, ఆర్టీసీ ఉద్యోగులు 28 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉండగా వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్వో కార్యాలయంలోనే సెంటర్ ఏర్పాటు చేశామన్నారు.



కందుకూరు : హోమ్ ఓటింగ్‌ను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టరు



కావలి : హోమ్ ఓటింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్వో శీనానాయక్

కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో ప్రతి మండలానికి ఒక టీంను ఏర్పాటు చేసి ముందుగా గుర్తించిన వికలాంగులు, వృద్ధుల ఇళ్లవద్దకే పోలింగ్ అధికారులు వెళ్లి ఈవీఎంలలో వారి ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ ప్రక్రియను సబ్ కలెక్టరు జి. విద్యాధరి పర్యవేక్షించి రహస్య ఓటింగ్‌కు ఎలాంటి విఘాతం కలుగకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని పోలింగ్ అధికారులకు సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఉలవపాడు, మే 3 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. గురువారం అర్ధరాత్రి కొల్లూరుపాడు జాతీయ రహదారిపై తనిఖీలు చేయగా సుమారు 2000 కేజీల అనుమతులు లేని రేషన్ బియ్యంను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించనట్లు తెలిపారు. కాగా ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించేందుకు కేటాయించిన తమిళనాడు పోలీసులతో కలిసి స్థానిక ఎస్సై ఆత్మకూరు, మన్నేటికోట, ఉలవపాడు గ్రామాలలో కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

పాతూరులో టీడీపీ ప్రచారం

కావలి, మే 3: కావలి పట్టణం పాతూరులో శుక్రవారం సాయంత్రం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కలిసి కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా టీడీపీని గెలిపించుకుని చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు జీ.భరత్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు కే.బ్రహ్మానందం, జిల్లా ఉపాధ్యక్షురాలు పూనూరు మాధవి, పాతూరు 5వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి చిలకపాటి శ్రీనివాసులు, వాకా శ్రీనివాసులు రెడ్డి, రామిరెడ్డి క్రిష్ణారెడ్డి, అగులూరి రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో ముమ్మరంగా టీడీపీ...

అల్లూరు, మే 3 : అల్లూరు పట్టణ పరిధిలోని అల్లూరు పేట ప్రాంతంలో టీడీపీ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అల్లుడు వాకాటి బినీత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మేనల్లుడు చందన్‌రెడ్డిలు శుక్రవారం ఇంటింటా తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేడా కృష్ణారెడ్డి, మేడా రామకృష్ణారెడ్డి, యరటపల్లి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రద్దగుంటలో టీడీపీ స్థానిక టీడీపీ నాయకుడు తోట శ్రీహరి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్, అదేవిధంగా మేనిఫెస్టోలోని పథకాల వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో చెముకుల చెంగయ్య, ఇజ్రాయేల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోలో మహిళలకే పెద్దపీట

కలిగిరి, మే 3: రానున్న ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వస్తే మహిళా సంక్షేమ పథకాలకే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేసినట్లు ఆపార్టీ మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలిగిరిలోని 247వ బూతులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌లకు సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కాకు మహేష్, ఊసా మాల్యాద్రి, కొప్పోలు కొండలరావు, కొండపల్లి వెంకటరావు, నందనవనం ప్రభాకరరావు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలి : జనసేన



సమావేశమైన జనసేన నేతలు

కావలి, మే 3: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ఓటు వేయాలని జనసేన నేతలు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జనసేన నేతలు సిద్దూ, సమ్మిన వెంకటసుబ్బయ్య, తిరుపతి స్వామిలు మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్‌కు గాజుగ్లాసు గుర్తు కేటాయించినంతమాత్రాన ఆయనకు జనసేనతో సంబంధంలేదన్నారు. ఆయన గాజుగ్లాస్ గుర్తు రావటంతో జనసేన మద్దతున్నట్లుగా చేస్తున్న ప్రచారం తగదన్నారు. ఈ సమావేశంలో కాపు నేతలు తోట వెంకటశేషయ్య, పాలడుగు వెంకటేశ్వర్లు, సురేంద్రనాయుడు, రామకృష్ణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆవేదనను గుర్తించింది చంద్రబాబే...

చిట్రగుంట, మే 3: ఆంధ్రరాష్ట్రంలో దివ్యాంగుల సమస్యలు, ఆవేదనను గుర్తించిన నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే ఒక్క చంద్రబాబునాయు డు మాత్రమేనని విభిన్న ప్రతిభా వంతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు అన్నారు. బోగోలు మండలంలోని తాళ్లూరు, బోగోలు, కప్పరాళ్లతిప్ప, తూర్పు తీరప్రాంతాల్లో ఆయన టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫోస్టోను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఉమ్మడి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దగుమాటి క్రిష్ణారెడ్డిలను గెలిపించాలని కోరారు. ఆయన వెంట యు.రవి, కోడూరు సోమయ్య, కంజెతి మీరయ్య, అమిరిశెట్టి వెంకటేశ్వర్లు, సీహెచ్ ప్రసాద్, ప్రళయకావేరి మస్తానమ్మ ఉన్నారు.

వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరిక

దగదర్తి(చిట్రగుంట), మే 3: దగదర్తి మండలంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు, ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత ఊరు వైసీపీకి చెందిన మన్నూరు ప్రసాద్, ఉప్పల కృష్ణ అనుచరులతో టీడీపీలో చేరారు. బోగోలు మండలం నాగులవరం పంచాయతీలో టీడీపీ నాయకుడు కాంద్ర యువసేన్తం వ్యవస్థాపకుడు సతీష్‌నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎన్.భాస్కర్, ఎం.మురళీ, ప్రేమ్‌కుమార్, నాగరాజులను టీడీపీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట సీనియర్ నేత కాంద్ర రఘురామ్ నాయుడు, మల్లికార్జున తదితరులు ఉన్నారు.



టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మాలేపాటి సోదరులు




అమ్మయ్యా.. నీడ దొరికింది !

మాడు పగిలే ఎండతో ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు అల్లాడిపోతున్నారు. మూడు నాలుగు రోజుల నుంచి జిల్లాలో సరాసరిన 45డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈ క్రమంలో కలువాయి మండలం కుల్లూరులో వెంకటగిరి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఉదయం 11గంటలకు ఎస్సీ కాలనీలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఎండ తీవ్రంగా ఉండటంతో పాల్గొన్న జనం కూడా ఉండలేక పరిగెత్తారు. అయితే అక్కడ పెద్ద చెట్లు కనిపించడంతో అమ్మయ్యా.. నీడ దొరికిందని సేదతీరారు.

- కలువాయి





కుడిచేత్తో చేసిన దానం.. ఎడమ చేతికి కూడా తెలియకూడదంటారు పెద్దలు... కానీ జగన్ ప్రభుత్వం కుడిచేత్తో సాయం చేసి, ఎడమ చేత్తో అంతకురెట్టింపు మొత్తాన్ని లాగేసుకుంటోంది. ఇందుకు ఆటో డ్రైవర్లే ప్రత్యక్ష నిదర్శనం. వాహనమిత్ర పేరిట వారికి ఏటా రూ. 10 వేల చొప్పున ఐదేళ్లలో రూ.50 వేలు ఇచ్చామని గొప్పలు చెబుతున్న జగన్ ప్రభుత్వం తెరవెనుక నుంచి ఎంత దోచుకుందో తెలిస్తే నోరెళ్ల బెట్టాల్సిందే...!

వాహనమిత్ర పేరుతో ఇచ్చేది నామమాత్రమే

పథకంలో పలు కొర్రీలు

రూ.10 వేలిచ్చి..

పదింతల దోపిడీ

- ఐదేళ్లుగా జరిమానా చెల్లించలేకున్న ఆటోడ్రైవర్లు
- ఓ చేత్తో సాయం.. మరో చేత్తో బాదుడు
- ఇదేనా జగనన్న రాజ్యం ?

సంగం, మే 3 : జిల్లాలో ఎంతోమంది నిరుద్యోగులు ఆటోడ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు. కొందరికి సొంత ఆటోలు ఉండగా, మరి కొంతమంది అద్దెకు తీసుకుని నడుపుతున్నారు. జిల్లాలో వేల సంఖ్యలో ఆటోలు ఉన్నాయి. ఒక్కో ఆటోవాలాకు ప్రభుత్వం ఏడాదికి రూ. 10 వేల చొప్పున వాహనమిత్ర కింద ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. అయితే పథకం అమలులో అనేక కొర్రీలు పెట్టి ఎంతోమందికి అందకుండా చేసింది. వాస్తవానికి ఈ ఐదేళ్లల్లో ఆటోవాలాలపై వివిధ జరిమానా, లైసెన్సులు, డీజిల్‌పై బాదుడుతో ప్రభుత్వం ఏటా రూ. వేలల్లో వారి వద్ద నుంచి లాక్కుంది.

● జరిమానాల దోపిడీ ఇలా..

టీడీపీ హయాంలో జరిమానాలు చాలా తక్కువగా ఉండేవి. వైసీపీ వచ్చాక అవి భారీగా పెరిగాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 130 జరిమానా విధించేవారు. వైసీపీ వచ్చాక జరిమానా కనిష్ఠ ధర రూ. 1030 అయింది. ఏకంగా పదిరెట్లు పెరిగిందన్న మాట. నెలకు ఐదారు జరిమానాలు, ఒక్కోసారి పది వరకూ జరిమానాలు వేస్తున్నారు. దీంతో ఒక్క నెలలోనే ఒక్కో ఆటోవాలా నుంచి ప్రభుత్వం జరిమానాల రూపంలో సుమారు రూ. 10వేల వరకూ లాగేస్తుంది. ఒకవేళ నెలకు ఒక్క జరిమానా అనుకున్నా.. ఏడాదికి రూ. 10 వేలు ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తోంది. పైగా గతంలో మాదిరిగా ట్రాఫిక్ డ్రైవ్స్ లేవు. ఫొటోలు తీసి అప్‌లోడ్ చేసి చలానాలు ఆన్‌లైన్‌లో పంపుతున్నారు. తప్పు చేయకపోయినా ఫొటో చూపి, ఉల్లంఘనలకు పాల్పడినట్టుగా పేర్కొంటున్నారు. ఇలాంటి చలానాలు నాలుగైదు నెలలకు ఒకసారి వస్తాయి. ఈ భారమంతా ఆటోవాలాలపై ఒకేసారి పడుతోంది.

● కొందరికే అర్హత

పథకం అమలులో లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం అనేక కొర్రీలు పెట్టింది. లబ్ధిదారుల సంఖ్యను బాగా తగ్గించింది. రేషన్ కార్డు ఉంటేనే పథకానికి అర్హుడు. మూడు ఎకరాల పొలం ఉంటే లేదు. ఆటోకు అన్ని లైసెన్సుతోపాటు, డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి. పల్లెల్లో చాలామంది ఒకటి, రెండు తరగతులు చదువుకున్నవారు ఆటోలపై జీవనం సాగిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్సు రావాలంటే ఎనిమిదో తరగతి చదివి ఉండాలి. ఈ కారణం చేత చాలామందికి డ్రైవింగ్ లైసెన్సు లేదు. దీంతో పథకానికి అనర్హుడవుతున్నారు. అలాగే అద్దె ఆటోలు నడిపేవారు ఉన్నారు. ఆటో ఇతడి పేరుపై లేకపోవడంతో వాహనమిత్ర అనర్హుడవుతున్నాడు.

● పన్నులు, పర్మిట్లతో పేరుతో గుంజుడు

ఆటోవాలాలపై రాష్ట్ర ప్రభుత్వం పన్నుల పెంపు, పర్మిట్ల భారాన్ని మోపింది. ఇన్సూరెన్స్ ఫీజులను తగ్గించమని ఆటోవాలాలు మొత్తుకుంటున్నా వినలేదు. హరిత పన్నును అమాంతం నాలుగైదు రెట్లు పెంచేసింది. పదిహేనేళ్ల కాలపరిమితి దాటిన వాహనాలకు విధించే పన్ను భారాన్ని తగ్గించాలని ఆటోవాలాలు కోరినా పట్టించుకోలేదు. ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆటోవాలాల నెత్తిన గుదిబండను మోపింది. ఇలా.. సగటున ఒక్కో ఆటోవాలాకు ఏడాదికి రూ. 10వేలకు పైగానే అదనపు భారం పడుతుంది.



● సీఎన్‌జీ బాదుడు మరోలా...

టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎన్‌జీ ధర రూ. 55గా ఉంది. ప్రస్తుతం రూ. 85కు చేరింది. ఏటా రూ. 5, రూ. 10, రూ.15 మేర పెరుగుతూ వస్తుంది. డీజిల్ ధరలకు అత్యంత దగ్గరగా సీఎన్‌జీ ధర చేరింది. పెట్రోలు, డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా సీఎన్‌జీని ఉపయోగించి నాలుగు డబ్బులు వెనకేసుకుందామనుకునే ఆటోవాలాలకు అది పెద్ద భారంగానే మారింది. రోజూ ఓ ఆటోవాలా సగటున 200 -250 కిలోమీటర్ల మేర ఆటో నడుపుతారు. ఇందుకు 6 కేజీల సీఎన్‌జీ అవసరం. పెరిగిన సీఎన్‌జీ భారం రూ. 30తో రోజుకు రూ. 180 చొప్పున నెలకు రూ. 5,400 అదనపు భారం పడుతుంది. ఏడాదికి వచ్చేసరికి రూ. 64,800 భారం అవుతుంది. కాగా సీఎన్‌జీపై రాష్ట్ర ప్రభుత్వం కిలోమీటరుకు రూపాయి చొప్పున రోడ్డు సెస్సు వసూలు చేస్తుంది. ఈ సేకరణ ఒక్కో ఆటోవాలా నుంచి ఏడాదికి రూ. 2,160 అదనంగా తీసుకుంటుంది.

నెలకు పది కేసులు రాస్తున్నారు...



ఆటోడ్రైవర్లకు ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. వాహనమిత్ర కింద ఏడాదికి రూ. 10 వేలు ఇస్తున్న మాట వాస్తవమే. ఆ 10 వేలను తిరిగి వివిధ రూపం లో లాక్కుంది. నెలకు సగటున రూ. 10 వేల జరిమానా కేసులు నమోదవుతున్నాయి. గతంలో ఉన్న జరిమానా ఫీజులను పెంచి రూ. వెయ్యి చేశారు. ఇక్కడే రూ.10 వేలు ప్రభుత్వానికి వసూలవుతున్నాయి.

- నరసింహులు, డ్రైవర్


సీఎన్‌జీ ధరను పెంచారు..



గతంలో పెట్రోల్ ఆటోను తోలే వాడిని ఆ తర్వాత డీజిల్ వైపు వెళ్లా. ఆ తర్వాత కాలంలో సీఎన్‌జీ ఆటోలు వచ్చాయి. సీఎన్‌జీ కేజీ రూ. 35 ఉన్నప్పుడు ఆటోలను ఎక్కువ మంది కొన్నారు. ఇప్పుడు రూ. 80 కు చేరింది. ఇది డీజిల్ ధరతో పోటీ పడుతుంది. ఈ పరిస్థితుల్లో ఆటో డ్రైవర్లు సంక్షోభంలోకి వెళ్లారు.

- మల్లి, డ్రైవర్

మా రోజుల్లో



అబ్బో.. చాలా తేడా!

మా చిన్నప్పటి రాజకీయాలకు, ఇప్పటి రాజకీయాలకు చాలా తేడా ఉంది. అప్పట్లో ప్రజాసేవ కోసం మాత్రమే రాజకీయాలు చేసేవారు. అప్పటి నాయకులకు ఎలాంటి నేరచరిత్ర ఉండేది కాదు. కానీ నేడు అందుకు పూర్తి భిన్నం. నేతలు వారి ఆస్తులను కాపాడుకునేందుకు, పెంచుకునేందుకే రాజకీయాల్లోకి వస్తున్నారు. ఫలితంగా రాజకీయరంగం వ్యాపారరంగంగా మారిపోయింది. ఓటర్లకు ఓటే ఆయుధం. ఆ హక్కు ద్వారా నిజాయితీపరులను ఎన్నుకుందాం. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకుందాం...

- బాణా నాగిరెడ్డి, ఏఎన్ కండ్రిక, సంగం మండలం

సాయిపేట నుంచి ప్రచారం శుభప్రదం !



సెంటిమెంట్

భౌగోళికంగా ఉదయగిరి నియోజకవర్గ విస్తీర్ణం చాలాపెద్దది. ఇక్కడ నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేసిన వ్యక్తులకు సెంటిమెంట్ ఎక్కువ. వాస్తుపరంగా చూస్తే నియోజకవర్గానికి కొండాపురం మండలంలోని సాయిపేట పంచాయతీ ఈశాన్య దిక్కువు తుంది. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీచేసిన బొల్లినేని వెంకట రామారావు తన ప్రచారాన్ని సాయిపేట పంచాయతీ ఇస్కపాలెం నుంచి ప్రారంభించారు. అప్పట్లో ఆయన ఘన విజయం సాధించారు. తాజా ఎన్నికలలో టీడీపీ నుంచి పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ కూడా సాయిపేట నుంచే ప్రచారం ప్రారంభించారు. ఈశాన్యం సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందో.. లేదో మరి..!?

- కొండాపురం

నిస్వార్థ నేత పాలడుగు రంగారావు

- నేడు క్రియాశీలక రాజకీయాలకు దూరం
- 28 ఏళ్లు టీడీపీ మండల నేతగా..
- కడవరకు ఆ పార్టీతోనే అనుబంధం



టీడీపీ కావలి మండలాధ్యక్షుడిగా 28 ఏళ్లపాటు పనిచేసిన పాలడుగు రంగారావు నేడు క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. నిస్వార్థనేతగా ఉన్న ఆయన.. ఉన్నత స్థానంలో ఉన్న బీద మస్తాన్‌రావు (రాజ్యసభ సభ్యులు) లాంటి ఎంతోమంది నేతలతో రంగన్నా... అని ఆప్యాయంగా పిలిపించుకున్న 75 ఏళ్ల రాజకీయ కురువృద్ధుడు రంగారావు. వేమిరెడ్డి అయ్యపరెడ్డి తరుపున 1970లో సర్పంచిగా పోటీచేసిన రంగారావు, 1983లో టీడీపీ ఆవిర్భావంతో క్రియాశీల సభ్యుడిగా, తుమ్మలపెంట గ్రామ కమిటీ అధ్యక్షుడిగానూ పనిచేశారు. 1987లో కావలి సింగిల్‌విండో ప్రెసిడెంట్‌గా, సెంట్రల్ బ్యాంక్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. 1987 నుంచి 28 ఏళ్ల కావలి మండల పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. టీడీపీ సీనియర్ నాయకుడిగా 2010, 2017 మహానాడుల్లో నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2017లో నుడా డైరెక్టరుగా పనిచేసిన రంగారావు 2019 ఎన్నికల్లో ఓటు వేసి వచ్చినప్పటి నుంచి కొత్తవారికి అవకాశాలు కల్పించాలని భావించి, క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. కడ వరకు టీడీపీతోనే పయనమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

- కావలి రూరల్



స్వార్థమెరుగని ప్రజాసేవకుడు
పాటూరి రామయ్య

జలదంకి, మే 3 : 'ఒక్కసారైనా, ఒక్కరోజైనా.. కమ్యూనిస్టుగా బతుకు నేస్తమా... ఆ గొప్ప నీకు తెలుస్తుంది.. మిత్రమా... వర్గరహిత స్వర్గమది నేస్తమా..! అచట మానవతే విలసిల్లను మిత్రమా'.. అంటూ చదువుకునే రోజుల్లోనే ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం తీసుకుని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకుడిగా ఎదిగాయన. అంతేకాక విజయవాడ కేంద్రంగా వెలువడుతున్న కమ్యూనిస్టు పత్రికలు జనశక్తి, ప్రజాశక్తి దినపత్రికల్లో 13ఏళ్ల పాటు సబ్‌ఎడిటర్‌గా పనిచేశారు. భూసంస్కరణల ఉద్యమంలో ప్రముఖపాత్ర పోషించారు. వేలాది ఎకరాల మిగులు భూములను పేదలకు పంపిణీ జరిగేలా చేసిన ఉద్యమవీరుడు. ఆయనే పాటూరి రామయ్య.

● దళిత కుటుంబంలో జన్మించి..

జలదంకి మండలం జమ్మలపాలెంలో 1941 అక్టోబరు 9న నిరుపేద దళితకుటుంబంలో రామయ్య జన్మించారు. కావలిలో విద్యాభ్యాసం పూర్తిచేశారు. చదువుకునే రోజుల్లోనే ఎస్ఎఫ్ఐ చేరి ప్రభుత్వ హాస్టళ్లలో వసతులు సరిగా లేవని పోరాటం చేశారు. ఈ క్రమంలో హాస్టల్ నుంచి గెంటేయబడ్డారు. అప్పటి నుంచి పేదల కోసం పలు పోరాటాలు చేస్తూ కమ్యూనిస్టు నేతలను ఆకర్షించారు. అనంతరం ఆ పార్టీ సభ్యత్వం తీసుకుని జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారు. జిల్లాకు చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకున్న రామయ్య.. తనకు సంతానం కలిగితే స్వార్థం పెరుగుతుందని భార్య మహాలక్ష్మమ్మను ఒప్పించి పిల్లలు లేకుండా శస్త్రచికిత్స చేయించుకున్నారు. సుందరయ్య సూచనతో కృష్ణాజిల్లా నిడుమోలు ఎస్సీ రిజర్వు నియోజకవర్గం నుంచి సీపీఎం అభ్యర్థిగా 1984లో పోటీ చేసి ఘనవిజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఆ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు చేసి, ఎన్టీఆర్‌కి బాగా దగ్గరయ్యారు. సొంత పార్టీ పెద్దలతో కూడా శెభాష్ అని అనిపించుకున్నారు. ఆ తర్వాత 1989, 2004, 2009 ఎన్నికల్లో కూడా వరుసగా నిడుమోలు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఎన్టీఆర్, వైఎస్ఆర్, చంద్రబాబుల వద్ద నియోజకవర్గ సమస్యలు వివరించి, వాటిని పరిష్కరించారు.

● నేటికీ సాధారణ జీవితం

నేటికీ పాటూరి రామయ్య సాధారణ శేషజీవితాన్ని గడుపుతున్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే బెంజి కార్లలో తిరిగే నేటి రాజకీయ నాయకులతో పోల్చితే రామయ్య ఎందరికో ఆదర్శంగా చెప్పుకో వచ్చు. పార్టీ నిబంధనలను అనుసరించి ఎమ్మెల్యేలకు హైదరాబాద్‌లో ఇచ్చే ఇళ్లస్థలం కూడా తీసుకోకుండా వెనక్కి ఇచ్చేశారు. మాజీ ఎమ్మెల్యేగా ఆయనకు వచ్చే పింఛన్‌లో కొంతభాగాన్ని పార్టీకి ఇచ్చి, మిగిలిన దాంతో జీవనం గడుతున్నారు. తనకంటూ గజం స్థలం కూడా లేకుండా కొంతకాలం ఆయన వృద్ధాశ్రమంలో గడిపారు. ప్రస్తుతం పెంపుడు కూతురు వద్ద శేషజీవితం గడుపుతున్నారు.

- నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన జమ్మలపాలెం వాసి
- కృష్ణాజిల్లా నిడుమోలు నుంచి ప్రాతినిధ్యం
- పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో నడిచిన ఆదర్శప్రాయుడు

పాదముద్రలు

● మా ఊరివాడు రామయ్య

జన్మనిచ్చిన గ్రామానికేకాక ప్రజాప్రతినిధిని చేసిన నియోజకవర్గానికి కూడా గర్వంగా నిలిచారు పాటూరి రామయ్య. రామయ్య మా ఊరి వాడు... అని గర్వంగా జమ్మలపాలెం వాసులు చెప్పుకుంటుండగా, కాదు.. కాదు.. రామయ్య... మావాడు.. మా ఊరివాడు... మాకు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు చేశాడు.. అని నిడుమోలు వాసులు కూడా గొప్పగా చెప్పుకుంటారు. అదే ఆయన సంపాదించుకున్న నిజమైన ఆస్తి.

అభ్యర్థుల తటపటాయింపు

- పోలింగ్ ఏజెంట్ల పేర్లు ముందే ఇవ్వాలంటున్న అధికారులు
- అలా ఇస్తే (అ)రాజకీయం చేస్తారేమో...?



కావలి, మే 3 : సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకునే వారి పేర్లను ముందుగా తమకు ఇవ్వాలని ఎన్నికల అధికారులు కావలి నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నారు. అలా ముందుగా పేర్లు ఇస్తే వారేమి (అ)రాజకీయాలు చేస్తారోనని అభ్యర్థులు తటపటాయిస్తున్నారు. ఎన్నికల్లో ఎత్తులకు పైఎత్తులలో భాగంగా ఏజెంట్ల పేర్లు ముందుగా ఇస్తే వారికి అధికారపార్టీ నుంచి ఎలాంటి ఒత్తిడిలు వస్తాయో.. లేక కేసుల పేరుతో పోలీసుల నుంచి బెదిరింపులు వస్తాయోననే భయంతో ముందుగా ఏజెంట్ల పేర్లు ఇచ్చేందుకు అభ్యర్థులు భయపడుతున్నారు. కాగా పెద్ద నేతల నుంచి చోటా నేతల వరకు కొంతమంది ప్యాకేజీలతో... మరికొంతమంది వ్యక్తిగత కారణాలతో నిత్యం పార్టీలు మారుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏజెంట్ల పేర్లు ముందుగా ఎన్నికల అధికారులకు ఇస్తే ఆ వివరాలు పార్టీల నేతల తెలిసిపోయి ఆ ఏజెంట్లను పోలింగ్‌కు ఒక రోజు ముందు ప్రత్యర్థి పార్టీల వారు కొనుగోలు చేస్తారేమోనన్న ఆందోళన లో అభ్యర్థులు ఉన్నారు. ఒకవేళ ముందుగా పేర్లు ఇస్తే వారికి బెదిరింపులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు ఆవేదన చెందుతున్నారు. నకిలీ ఓటరు ఐడీ కార్డులు సృష్టించి తిరుపతి ఉప ఎన్నికలలో భారీగా దొంగ ఓట్లు వేసుకున్నారు అధికారపార్టీ నేతలు. ఈ ఎన్నికలలో ఏజెంట్లను లేకుండా చేసి దొంగ ఓట్లు వేయించుకోవటంలో భాగంగా అధికారులను అడ్డం పెట్టుకుని ఈ ఎత్తుగడకు దిగారా ? అనే అనుమానాలు కూడా లేకపోలేదు. ఈ క్రమంలో పోలింగ్ ఏజెంట్లుగా సమర్థులైనవారు ఎవరు? అని అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు. ప్యాకేజీలకు ఆశపడకుండా, కేసులు, ఇతర బెదిరింపులకు భయపడకుండా ఉండే వారి కోసం నేతలు గాలిస్తున్నారు.




నువ్వటు.. నేనిటు !

- వేర్వేరు పార్టీల్లో తండ్రీకొడుకులు, అన్నదమ్ములు
- అంతర్గతంగా ఫోన్ సంభాషణలు

ఎన్నికలవేళ పలువురు తండ్రీ కొడుకులు, అన్నదమ్ముళ్లు, బావ,బావమరుదులు వ్యూహాత్మకంగా వేర్వేరు పార్టీల్లో ఉంటూ పబ్బం గడుపుకుంటున్నారు. వారు ముమ్మరంగా ప్రచారాల్లోనూ పాల్గొంటున్నారు. ఇలాంటి వారు ఉదయం, సాయంత్రం ఎప్పుడు వీలైతే అప్పుడు ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తాము చేసే అక్రమాలకు, అవినీతికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు ఆయా వ్యక్తులు తమ సన్నిహితులు వద్ద చెబుతుండడం గమనార్హం. ఈ తతంగాన్ని గమనిస్తున్న కొందరు ఇలాంటివారు డబుల్ గేమ్ ఆడుతున్నారని అనుకుంటున్నారు. అంతేకాక వారు ఆయా అభ్యర్థులతో సన్నిహితంగా మెలుగుతూ తమ ప్రాధాన్యతను పెంచుకుంటున్నారు. వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల తరుపున అభ్యర్థుల వద్ద అన్నదమ్ములు, వారి బంధుగణం వ్యవహరించే తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

- ఉదయగిరి

నిత్యం ప్రజల్లోనే ఉంటేనే నాయకుడు !



వెంకయ్య : అరే కొండయ్యా.. చంద్రబాబు వయసు ఎంతుంటుందిరా?

కొండయ్య : ఓ 74 ఏళ్లు ఉంటాయి..

వెంకయ్య: ఆ వయసులో ఆయన రోజుకు ఎన్ని గంటలు ప్రచారం చేస్తున్నాడురా..?

కొండయ్య: ఉదయం నుంచి రాత్రి వరకు మండు టెండను లెక్కచేయకుండా రోజుకు సుమారుగా 15 గంటలు ప్రచారం చేస్తున్నారు..

వెంకయ్య: పార్టీ గెలుపు, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన ఎంత కష్టపడుతున్నాడో గదా!

కొండయ్య: అదే మన ఊరూరి నాయకుడు వయసు ఎంతుంటుందిరా?

వెంకయ్య: చంద్రబాబు వయసులో సగం ఉంటుందేమో!

కొండయ్య: ఆయనగారు పార్టీ అభివృద్ధికి ఏమాత్రం కృషిచేస్తున్నాడో కాస్తచెప్పరా?

వెంకయ్య: నన్నెందుకు అడుగుతావు నువ్వు చూస్తున్నావుగా?

కొండయ్య: చూస్తున్నానులే..ఆ నాయకుడు చేసే పనులన్నీ నాతోపాటు గ్రామ ప్రజలంతా చూస్తున్నారులే.

వెంకయ్య: అదేదో చెప్పు మరీ!

కొండయ్య: చెప్తాను...ఆ నాయకుడు ఎన్నికలప్పుడు మాత్రమే ఉదయం నుంచి నలుగురిని వెంటబెట్టుకొని కార్లలో తిరుగుతూ కాలక్షేపం చేస్తుంటాడే తప్ప మిగిలిన రోజుల్లో అసలు కనిపించడు. స్వలాభం చూసుకుంటాడే తప్ప పజల గురించి అసలు పట్టించుకోడు.



వెంకయ్య: నాయకుడనేవాడు ప్రతిరోజు ప్రజలను కలిస్తేనే కదా..? వారి కష్టాలు తెలిసేది. ఎలక్షన్లప్పుడే కనిపిస్తే ఓట్లేస్తారా మరి.

కొండయ్య: అందుకేకదా...! ఓసారి గెలిచిన నాయకుడు మరోసారి ఓడిపోతున్నాడు. గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉండి వారి కష్టాలు తీరిస్తేనే.. ఆ నాయకుడు ప్రజల మదిలో ఉంటాడు.

వెంకయ్య: ఆ.. దీన్ని బట్టి నాకేమర్థం అయిందంటే... ఎప్పుడూ ప్రజలతోనే ఉంటేనే మంచి నాయకుడు అవుతాడు. చంద్రబాబులా నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తేనే ప్రతి ఒక్కరికీ మంచి జరుగుతుంది. మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది.

- కొండాపురం